AKSHITHA TV
ప్రతిక్షణం... ప్రజాపక్షం

www.aakshitha.com
People's voice
# అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY




epaper.aakshitha.com
akshithanews akshithatelugudaily

సంపుటి : 14 సంచిక : 152 | బుధవారం 24, జనవరి 2024 | చీఫ్ ఎడిటర్ : యం.దాస్ | నల్లగొండ | హైదరాబాద్ | ఖమ్మం | వరంగల్ | మహబూబ్‌నగర్ | అమరావతి | పేజీలు : 8 , + ట్యాబ్ 8 వెల : రూ.5.00

# ఎన్నికల హామీలను అమలు చేస్తున్నాం

2లో..



## మేనిఫెస్టో కమిటీ భేటీలో మంత్రి శ్రీధర్ బాబు

ఎన్నికల ముందు ఒక మంచి మేనిఫెస్టో అందించగలిగామని ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని మంత్రి శ్రీధర్‌బాబు పేర్కొన్నారు. మంగళవారం మంత్రి అధ్యక్షతన టీపీసీసీ మేనిఫెస్టో కమిటీ సమావేశం జరిగింది.

# తెలంగాణ రాజకీయాల్లో ఇంట్రెస్టింగ్ సీన్..

## సీఎం రేవంత్‌ను కలిసిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు..



హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

లోక్‌సభ ఎన్నికలు సమీపిస్తున్న వేళ తెలంగాణ రాజకీయాల్లో ఆసక్తికర పరిణామం చోటు చేసుకుంది. మంగళవారం నాడు పలువురు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు సీఎం రేవంత్ రెడ్డిని కలిశారు. ఉమ్మడి మెదక్ జిల్లాకు చెందిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు సీఎం రేవంత్ రెడ్డి ఇంటికి వెళ్లి మరీ ఆయన్ను కలిశారు. దీంతో వీరి భేటి ఇప్పుడు తెలంగాణ పాలిటిక్స్‌లో హాట్ టాపిక్‌గా మారింది. ఇదే జిల్లా నుంచి మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సైతం ఎమ్మెల్యేగా ఉన్నారు. ఇప్పుడు వీరు సీఎంను కలవడం ఆసక్తి రేపుతోంది. కాగా, సీఎంను కలిసిన వారిలో నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి, దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి, పఠాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి, జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్ రావు ఉన్నారు.



# జగదీష్‌రెడ్డి జైలుకు పోవడం ఖాయం

వివరాలు 2లో..

- ఎన్నికల్లో ఇచ్చిన అన్ని హామీలను త్వరలోనే అమలు
- వచ్చే నెల నుంచి ప్రతి ఇంటికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్
- కేసీఆర్ సర్కార్ నిర్వాకం వల్ల రాష్ట్రం గుల్ల
- అక్రమాలపై విచారణ
- మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి



వివరాలు 2లో..

# నేను పార్టీ మారాల్సిన అవసరం లేదు...

- చాలా కంఫర్ట్‌గా ఉన్నాను
- శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి



# అధికారం కోల్పోయాక అమరులపై ప్రేమ

- త్యాగాలు చేసిన వారికి టిక్కెట్లు ఇస్తారా
- బిఆర్ఎస్‌కు బిజెపి నేత రఘునందన్ సవాల్


అధికారం కోల్పోయాక కార్యకర్తలు గుర్తొచ్చారా అంటూ బీఆర్ఎస్‌ను బీజేపీ నేత రఘునందనరావు ఎద్దేవా చేశారు. త్యాగం చేసిన కుటుంబాలకు సీట్ల అవకాశం ఇస్తామని చెప్పే దమ్ము, ధైర్యం బీఆర్ఎస్‌కు ఉందా అని నిలదీశారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. ఉద్యమకారులకు సీట్లు ఇస్తామంటోన్న కేటీఆర్.. మాటను నిలబెట్టుకోవాలన్నారు. శంకరమ్మ విషయంలో తమరు ఇచ్చిన మాట గుర్తు లేదా అని ప్రశ్నించారు.

వార్త 2లో



## మంత్రి పొంగులేటితో ధరణి కమిటీ భేటీ

వార్త 2లో



# నల్లగొండ బిఆర్ఎస్‌లో ముసలం ?

- గుత్తా తీరుపై జగదీశ్ ఆగ్రహం
- ఓటమికి కారణం ఆయనేనంటూ వ్యాఖ్యలు
- రంగంలోకి దిగి సర్ది చెప్పిన కెటిఆర్
- కొడుకు ఎంపి సీటు కోసం గుత్తా పట్టు

వార్త 2లో

## నేతాజీ ఆశయ సాధనకు యువత ఉద్యమించాలి... ఎమ్మెల్యే బిఎల్ఆర్

వార్త 8లో

# అయోధ్యకు ప్రత్యేక రైళ్లు

## భక్తుల కోసం స్పెషల్ ట్రైన్స్

హైదరాబాద్,అక్షిత ప్రతినిధి :



అయోధ్య అందుబాటులోకి రావడంతో ఇప్పుడంతా అక్కడికి వెళ్లేందుకు ప్లాన్ చేస్తున్నారు. ఇందుకోసం ట్రావెల్ ప్లాన్‌లో ఉన్నారు. ఈ క్రమంలో దేశవ్యాప్తంగా అయోధ్యకు వెయ్యి ప్రత్యేక రైళ్లను వేయడం జరిగింది. బీజేపీ ఆధ్వర్యంలో అయోధ్యకు తెలంగాణ నుంచి రైళ్లు వేశారు. ఈనెల 29 నుంచి ఫిబ్రవరి 15 వరకూ కేంద్రం అయోధ్యకు రైళ్ళు నడపనుంది.పార్లమెంట్ నియోజకవర్గాల వారీగా అయోధ్యకు తెలంగాణ భక్తులు వెళ్లనున్నారు. పార్లమెంట్ పరిధిలోని ఒక్కో అసెంబ్లీ నియోజకవర్గం నుంచి 200 మందికి అవకాశం కల్పించారు. అయోధ్యకు వెళ్ళి రావడానికి 5 రోజుల సమయం పడుతోంది. ప్రతి బోగికి ఒక ఇన్‌చార్జి... ప్రతి రైలుకు 20 బోగీలు ఉంటాయి. ఒక్కో ట్రైన్‌లో 14 వందల మందికి అవకాశం కల్పించనున్నారు. సికింద్రాబాద్, కాజీపేట రైల్వేస్టేషన్ల నుంచి ట్రైన్స్ ప్రారంభం కానున్నాయి.

వార్త 2లో



# అయోధ్యరాముడు.. ఇక బాలక్ రామ్

## ఆలయం ఇక.. బాలక్ రామ్ మందిర్

# మంత్రి పొంగులేటితో ధరణి కమిటీ భేటీ

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డితో ధరణి కమిటీ మంగళవారం సచివాలయంలో భేటీ అయ్యింది. ధరణి సమస్యలపై తక్షణ పరిష్కారాల కోసం ప్రభుత్వానికి మధ్యంతర నివేదిక ఇస్తామని నిన్న (సోమవారం) ధరణి కమిటీ చెప్పిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో మధ్యంతర నివేదికపై రెవెన్యూ శాఖ మంత్రితో కమిటీ సభ్యులు చర్చలు నిర్వహించారు. రేపు(బుధవారం) సిద్దిపేట, మెదక్ జిల్లాలతో పాటు మరో రెండు జిల్లాలు... మొత్తం నాలుగు జిల్లాల కలెక్టర్లతో సీసీఎల్ఏలో ధరణి కమిటీ సమావేశం కానుంది. క్షేత్రస్థాయి భూ సమస్యలపై కమిటీ ఆరా తీయనుంది. భేటీ అనంతరం రెవెన్యూ శాఖ మంత్రికి పూర్తి స్థాయి మధ్యంతర నివేదికను కమిటీ సభ్యులు ఇవ్వనున్నారు. త్వరలోనే కమిటీ మధ్యంతర నివేదికపై సీఎం రేవంత్ రెడ్డితో రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి చర్చించనున్నారు.

# నల్లగొండ బిఆర్ఎస్‌లో ముసలం ?

**గుత్తా తీరుపై జగదీశ్ ఆగ్రహం**

**ఓటమికి కారణం ఆయనేనంటూ వ్యాఖ్యలు**

**రంగంలోకి దిగి సర్దిచెప్పిన కెటిఆర్**

**కొడుకు ఎంపి సీటు కోసం గుత్తా పట్టు**

**నల్లగొండ, అక్షిత ప్రతినిధి :**




ఉమ్మడి నల్లగొండ బిఆర్ఎస్‌లో మెల్లగా ముసలం పుడుతోంది. మొన్నటి ఎన్నికల్లో సూర్యాపేట నుంచి మంత్రి జగదీవ్ రెడ్డి ఒక్కరే గెలుపొందారు. దీంతో ఆయన ఇతర నేతలపై పెత్తనం చెలయిస్తున్నారన్న విమర్శలు వస్తున్నాయి. మండలి ఛైర్మన్ గుత్తా సుకేందర్ రెడ్డి తీరుపైనా ఆయన వ్యాఖ్యలు చేయడంతో ఇప్పుడు సమస్య రాజుకుంది. ఆయన వల్లనే పార్టీ ఓడిందని వ్యాఖ్యలు చేశారు. అయితే దీనిపై గుత్తా కూడా గట్టిగానే సమాధానం ఇవ్వాలని అనుకున్నారు. అయితే కెటిఆర్ వెంటనే రంగంలోకి దిగి ఆయనను బుజ్జగించారని తెలుస్తోంది. అసెంబ్లీ ఎన్నికల్లో నల్లగొండ జిల్లాలో బీఆర్ఎస్ అభ్యర్థుల ఓటమికి తానే కారణమైతే ఖమ్మం, మహబూబ్ నగర్ , వరంగల్ జిల్లాలో ఓటమికి ఎవరు కారణమని శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ప్రశ్నించారు. ఎన్నికల్లో గాలి వచ్చింది.. పార్టీ ఓడిపోయిందన్నారు. అభివృద్ధి చేసిన మంత్రులు కూడా ఓడిపోయారని చెప్పారు. ఖమ్మం, మహబూబ్ నగర్ జిల్లాల్లో ఎంపీ సీట్లతో పాటు నల్గొండ సీటు విషయంలో కూడా టఫ్ ఫైట్ ఉందన్నారు గుత్తా. పార్టీ అవకాశం ఇస్తే తన కొడుకు అమిత్ భువనగిరి లేదా నల్లగొండ సీటు నుంచి లోక్ సభకు పోటీ చేస్తారని చెప్పారు. దీనిపై మరో మూడు నాలుగు రోజుల తర్వాత అధిష్టానం క్లారిటీ వస్తుందన్నారు. ఇదే విషయాన్ని కెటిఆర్‌కు సూచించానని అన్నారు. కాంగ్రెస్ కు తాను దగ్గరయ్యేది ఉంటే బీఆర్ఎస్ నుంచి తన కొడుక్కి టికెట్ ఎందుకు అడుగుతానని గుత్తా సుఖేందర్ రెడ్డి ప్రశ్నించారు. తనపై కొందరు కావాలని బురద వేసే ప్రయత్నంలో ఉన్నారని పరోక్షంగా జగదీశ్ రెడ్డిపై మండిపడ్డారు. తాను పార్టీ వీడుతానని ప్రచారం చేయడం దుర్మార్గమని అన్నారు. ఇకపోతే కృష్ణా ప్రాజెక్టులు కేంద్రం పరిధిలోకి వెళ్తే తెలంగాణకు గొడ్డలి పెట్టు లాంటిదని అభిప్రాయపడ్డారు. సాగు, తాగు నీళ్లకు ఇబ్బంది అవుతుందని చెప్పారు. కృష్ణా బేసిన్ ప్రాజెక్ట్ లు కెఆర్ఎంబి పరిధిలోకి పోకుండా చూడాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదేనని చెప్పారు. ఉప ఎన్నికలు కాబట్టి ఎమ్మెల్యే కోటాలో రెండు ఎమ్మెల్సీ ఎన్నికలు వేరువేరుగా జరిగాయన్నారు. బిఆర్ఎస్ బలంగానే ఉందని, వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో మంచి ఫలితాలు సాధిస్తామని గుత్తా చెప్పారు.

# నేను పార్టీ మారాల్సిన అవసరం లేదు...

**చాలా కంఫర్ట్‌గా ఉన్నాను**

**శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి**

**హైదరాబాద్,అక్షిత ప్రతినిధి :**

తాను బీఆర్ఎస్ పార్టీ మారాల్సిన అవసరం లేదని.. చాలా కంఫర్ట్‌గా ఉన్నానని శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి స్పష్టం చేశారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో అభ్యర్థులను చూసే ప్రజలు ఓట్లేస్తారని చెప్పారు. అధిష్టానం ఆదేశిస్తే తన కుమారుడు అమిత్ రెడ్డి పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేస్తారని అన్నారు. బీఆర్ఎస్ ఇప్పుడు అధికారంలో లేదని.. ఈ కష్టకాలంలో పార్టీ క్యాడర్‌ను కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. మూడు నాలుగు రోజుల్లో టికెట్‌పై ఓ క్లారిటీ వస్తుందన్నారు. మంగళవారం నాడు పార్టీ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ... కొంత మందికి పార్టీపై అసంతృప్తి ఉండవచ్చని చెప్పారు. మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో అభివృద్ధి చేసిన మంత్రులు కూడా భారీ తేడాతో ఓడిపోయారని తెలిపారు. ఓటమికి వ్యక్తులు కారణం కారన్నారు. భువనగిరి, నల్గొండ ఎక్కడ టికెట్ ఇచ్చినా అమిత్ రెడ్డి పోటీ చేస్తారని గుత్తా సుఖేందర్ రెడ్డి తెలిపారు.

**అయోధ్య వల్ల బీజేపీకి ఓట్లు పెరగవచ్చు**

హైకమాండ్ ఎవరికి టికెట్ ఇచ్చినా వారి గెలుపు కోసం కృషి చేస్తానని చెప్పారు. ఇందిరా గాంధీ మీద జైపాల్ రెడ్డి పోటీ చేసిన విషయాన్ని గుర్తు చేశారు. నల్గొండలో సోనియా గాంధీ పోటీ చేస్తే అమిత్ రెడ్డి తనపై పోటీ చేస్తారని తేల్చిచెప్పారు. అయోధ్య అంశం తర్వాత బీజేపీకి కొన్ని ప్రాంతాల్లో ఓట్లు 2 నుంచి 3 శాతం పెరిగే అవకాశం ఉందన్నారు. కేఆర్ఎంబీ పరిధిలోకి శ్రీశైలం, నాగార్జున సాగర్ ప్రాజెక్టులు పోవడంతో తెలంగాణ ప్రయోజనాలకు భారీ నష్టం కలిగే ప్రమాదం ఉందని హెచ్చరించారు. కేఆర్ఎంబీ పరిధి లోకి ప్రాజెక్టులు పోకుండా చూడాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉందని గుత్తా సుఖేందర్ రెడ్డి పేర్కొన్నారు.



# అధికారం కోల్పోయాక అమరులపై ప్రేమ

**త్యాగాలు చేసిన వారికి టిక్కెట్లు ఇస్తారా**

**బిఆర్ఎస్‌కు బిజెపి నేత రఘునందన్ సవాల్**

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

అధికారం కోల్పోయాక కార్యకర్తలు గుర్తొచ్చారా అంటూ బీఆర్ఎస్‌ను బీజేపీ నేత రఘునందనరావు ఎద్దేవా చేశారు. త్యాగం చేసిన కుటుంబాలకు సీట్ల అవకాశం ఇస్తామని చెప్పే దమ్ము, ధైర్యం బీఆర్ఎస్‌కు ఉందా అని నిలదీశారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. ఉద్యమకారులకు సీట్లు ఇస్తామంటోన్న కేటీఆర్.. మాటను నిలబెట్టుకోవాలన్నారు. శంకరమ్మ విషయంలో తమరు ఇచ్చిన మాట గుర్తు లేదా అని ప్రశ్నించారు. అమరవీరుల స్తూపం వద్ద ముక్కు నేలకు రాసి అసలైన ఉద్యమకారులకు అవకాశం ఇస్తామని ప్రమాణం చేయాలన్నారు. మల్లన్న సాగర్, పోచమ్మసాగర్‌తో బీఆర్ఎస్ వందల కోట్లు దోచుకున్నారని ఆయన ఆరోపించారు. పొత్తు కుదరదని మోదీ చెప్పిన రోజే.. బీజేపీ, బీఆర్ఎస్ మధ్య తెగదెంపులు అయ్యాయన్నారు. తెలంగాణా సమాజం అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీని బొంద పెట్టారన్నారు. ఎంఐఎంతో నిన్నటి వరకు పొత్తు పెట్టుకుంది బీఆర్ఎస్ అని.. అదే ఎంఐఎంతో ఇప్పుడు కాంగ్రెస్ దోస్తీ చేస్తుందన్నారు. అప్పనంగా ఏపీ బీఆర్ఎస్ అధ్యక్షుడికి భూములు అప్పగించి అధ్యక్షుడిని చేశారన్నారు. కవితకు సీటు ఇస్తారా?.. ఇవ్వరా? అసలు కవిత బీఆర్ఎస్‌లో ఉందా లేదా? అని ప్రశ్నించారు. మొదట శంకరమ్మ, ఎర్రోళ్ల శ్రీనివాస్ లాంటి వాళ్లకు సీట్లు ఇవ్వాలని రఘునందనరావు హితవుపలికారు. ఉద్యమకారులకు సీట్లు ఇస్తామంటోన్న కేటీఆర్..శంకరమ్మ విషయంలో మీరు ఇచ్చిన మాట గుర్తు లేదా అని నిలదీశారు. తెలంగాణా సమాజం అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీని బొంద పెట్టిర్రని అన్నారు. ఎంఐఎంతో నిన్నటివరకు పొత్తు పెట్టుకుంది బీఆర్ఎస్..అదే ఎంఐఎంతో ఇప్పుడు కాంగ్రెస్ దోస్తీ చేస్తుందని చెప్పారు. అప్పనంగా ఏపీ బీఆర్ఎస్ అధ్యక్షుడికి భూములు అప్పగించారని విమర్శించారు.

# ఎన్నికల హామీలను అమలు చేస్తున్నాం

## మేనిఫెస్టో కమిటీ భేటీలో మంత్రి శ్రీధర్ బాబు

**హైదరాబాద్,**

ఎన్నికల ముందు ఒక మంచి మేనిఫెస్టో అందించగలిగామని ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని మంత్రి శ్రీధర్‌బాబు పేర్కొన్నారు. మంగళవారం మంత్రి అధ్యక్షతన టీపీసీసీ మేనిఫెస్టో కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడుతూ... రాష్ట్రంలో అన్నింటికంటే మంచి మేనిఫెస్టో ఇవ్వగలిగామన్నారు. మేనిఫెస్టోలో ఆరు గ్యారంటీలు ఇచ్చామని.. అధికారంలోకి రాగానే ఆరు గ్యారంటీలు అమలు చేసే దిశగా అడుగులు వేశామని చెప్పుకొచ్చారు. ప్రభుత్వం ఏర్పాటు అయ్యాక రెండో రోజు మహిళలకు ఉచిత బస్ సౌకర్యం, ఆరోగ్యశ్రీలో పది లక్షల ఆరోగ్య పథకాన్ని అందించామ న్నారు. ఎన్నికల్లో ఇచ్చిన అన్ని హామీలను అమలు చేస్తామని స్పష్టం చేశారు. ప్రజలు కాంగ్రెస్ పార్టీపై ఎంతో విశ్వాసాన్ని చూపారన్నారు. ప్రతిపక్ష పార్టీ చేస్తున్న విమర్శలు చాలా తొందరపాటుగా ఉన్నాయని మండిపడ్డారు. ఎన్నికల్లో ఇచ్చిన అన్ని హమీలను నేరవేర్చుతామని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. హామీల అమలుపై సమీక్ష చేశామని.. వంద రోజుల్లో అమలు చేసి తీరుతామని స్పష్టం చేశారు. వచ్చే నెల నుంచి ఇంటికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్ హామీ నేరవేరబోతుందన్నారు. కేసీఆర్ సర్కార్ నిర్వాకం వల్ల రాష్ట్రం గుల్ల అయ్యిందని విమర్శించారు. అందుకే హామీల్లో కాస్త జాప్యం నడుస్తోందన్నారు. నిరుద్యోగ భృతి మొదలుకుని డబుల్ బెడ్ రూంల వరకు అన్ని హామీలను బీఆర్ఎస్ విస్మరించిందన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు ఒక్క సీటు రాదన్నారు. మాజీ మంత్రి జగదీష్ రెడ్డి జైలుకు పోవడం ఖాయమన్నారు. కాళేశ్వరంతో పాటు అన్ని అక్రమాలపై విచారణ కొనసాగుతోందని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి వెల్లడించారు. లోక్‌సభ ఎన్నికల తర్వాత 30 మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లో చేరబోతున్నారంటూ తెలంగాణ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. యాదాద్రి, భద్రాద్రి థర్మల్ విద్యుత్ కేంద్రాల్లో అక్రమాలతోపాటు చత్తీస్‌గఢ్‌లో కరెంటు కొనుగోళ్లలో అవినీతి బయటపడుతుందన్న అక్కసుతోనే ఆయన తనపై ఆరోపణలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారెంటీలను వంద రోజుల్లోపు అమలు చేసి తీరుతామని పునరుద్ఘాటించారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారంటీలను 100 రోజుల్లో అమలు చేసి తీరుతామని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పేర్కొన్నారు. ఇక, 200 యూనిట్ల కరెంట్..100 రోజుల్లో ఇచ్చి.. హామీ నిలబెట్టుకుంటాం అని తెలిపారు. తెలంగాణ ఉద్యమంలో దళితుణ్ణి సీఎం చేస్తా అని చెప్పిన కేసీఆర్ ఏం చేశాడు.. దళితుణ్ణి సీఎం చేయకపోతే మెడ మీద తల నరుక్కుంటా అన్నాడు.. 9 ఏండ్లు తల నరుక్కున్నాడా..? అని ఆయన ప్రశ్నించారు. కేసీఆర్ దోపిడీతో.. మేము ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయలేకపోయామన్నారు. నిరుద్యోగ భృతి ఇస్తా అని కేసీఆర్ ఇవ్వలేదు.. నిరుద్యోగులను బీఆర్ఎస్ మోసం చేసింది.. పదేళ్లు వారికి ఉద్యోగాలు ఇవ్వకూండా తీవ్ర ఇబ్బందులకు గురి చేసింది.. ఇప్పుడు నిరుద్యోగులను కేసీఆర్ ఇంటికి పంపాలా.. కేటీఆర్ ఇంటికి పంపాలాఅని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ప్రశ్నించారు. కేసీఆర్ సర్కార్ నిర్వాకం వల్ల రాష్ట్రం గుల్ల అయ్యిందన్నారు. కేసీఆర్ నిరుద్యోగ భృతి మొదలుకుని డబల్ బెడ్ రూంల వరకు అన్ని హామీలను మీరు విస్మరించారన్నారు. మేము ప్రజలను మీలాగా రెచ్చగొడితే ఫార్మ్ హౌస్ దాటకపోయే వారని హెచ్చరించారు. పార్లమెంటు ఎన్నికల్లో బీఆర్ఎస్ ఒక్క సీటు రాదని స్పష్టం చేశారు. కాలేశ్వరంతో పాటు అన్ని అక్రమాలపై విచారణ కొనసాగుతొందన్నారు.

# జగదీష్‌రెడ్డి జైలుకు పోవడం ఖాయం

**ఎన్నికల్లో ఇచ్చిన అన్ని హామీలను త్వరలోనే అమలు**

**వచ్చే నెల నుంచి ప్రతి ఇంటికి**

**200 యూనిట్ల ఉచిత విద్యుత్**

**కేసీఆర్ సర్కార్ నిర్వాకం వల్ల రాష్ట్రం గుల్ల**

**అక్రమాలపై విచారణ**

**మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి**

**హైదరాబాద్,అక్షిత ప్రతినిధి :**

మాజీ మంత్రి, ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి జైలుకు పోవడం ఖాయమని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి హెచ్చరించారు. కాళేశ్వరంతో పాటు గత బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన ప్రాజెక్టుల్లో చోటుచేసుకున్న అక్రమాలపై విచారణ కొనసాగుతుందని చెప్పారు. మంగళవారం నాడు గాంధీభవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ... తాము ఎన్నికల్లో ఇచ్చిన అన్ని హామీలను త్వరలోనే నెరవేరుస్తామని చెప్పారు. హామీల అమలుపై నేడు రివ్యూ చేశామన్నారు. వంద రోజుల్లో హామీలను అమలు చేసి తీరుతామని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు.. వచ్చే నెల నుంచి ప్రతి ఇంటికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్ హామీ అమలవుతుందని చెప్పారు. కేసీఆర్ సర్కార్ నిర్వాకం వల్ల రాష్ట్రం గుల్ల అయ్యిందని.. అందుకే హామీల్లో కాస్త జాప్యం జరుగుతోందన్నారు. నిరుద్యోగ భృతి మొదలుకుని డబుల్ బెడ్ రూం ఇళ్ల వరకు అన్ని హామీలను గత బీఆర్ఎస్ ప్రభుత్వం విస్మరించిందని మండిపడ్డారు. బీఆర్ఎస్ నేతల్లాగా ప్రజలను తాము రెచ్చగొడితే.. ఫార్మ్ హౌస్ దాటకపోయే వారని హెచ్చరించారు. పార్లమెంటు ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు ఒక్క సీటు కూడా రాదని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు.

# పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న ఫాస్ట్ ఫుడ్,బిర్యానీ సెంటర్లు

**నాణ్యత ప్రమాణాలు పాటించని హెూటల్స్**

**డాబాలు ఫాస్ట్ ఫుడ్ సెంటర్స్**

**తక్కువ ధర కలిగిన నూనెలతో**

**తయారవుతున్న రకరకాల పిండి వంటలు**

**ఆరోగ్యమే మహాభాగ్యం**

**అన్న పదానికి అర్థం లేదు**

**స్టాక్ చేసిన మాంసంతో వంటలు తనిఖీలు**

**పర్యవేక్షణ మరచిన జిల్లా అధికారులు**

**నకిరేకల్ అక్షిత ప్రతినిధి**




నకిరేకల్ నియోజకవర్గ పరిధిలోని హెూటల్స్ బిర్యానీ దాబాలు మొబైల్ ట్రక్కు టిఫిన్ సెంటర్లు పుట్టగొడుగుల్లా వుట్టుకొస్తున్నాయి. చాలావరకు షాప్ యజమానులు ఎటువంటి






వంటలు వేడివేడిగా వడ్డించి ఫ్రెష్ అంటూ భారీగా సొమ్ము చేసుకుంటున్నారని ప్రజల నుండి ఆరోపణలు వినిపిస్తున్నాయి.నిజానికి వీరిలో చాలామందికి ఎటువంటి అనుమతులు తీసుకోకుండానే వ్యాపారం చేస్తూ ప్రజల ఆరోగ్యాలతో చెలగాటమాడుతూ దర్జాగా మమ్మల్ని అడిగే వారు ఎవరని వ్యాపారం కొనసాగిస్తున్నారు. అట్టి సెంటర్ల పై అధికారులు పర్యవేక్షణ చేసి నాణ్యతా ప్రమాణాలు లేకుంటే ఎలా అని ఫుడ్ సెక్యూరిటీ అధికారులు పర్యవేక్షణ లేకపోవడం పలు విమర్శ లు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి నిబంధనలకు విరుద్ధంగా నడిచే ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు, టిఫిన్ సెంటర్లు దాబాలపై చర్యలు తీసుకొని ప్రజా ఆరోగ్యాన్ని కాపాడాలని ప్రజలు కోరుతున్నారు. జంక్ ఫుడ్ కు అలవాటు పడొద్దని వైద్యులు సూచిస్తున్న ప్రజలు మాత్రం తమ అవసరాలకు అనుగుణంగా ఆహారపు అలవాట్లు పట్ల నిర్లక్ష్యం వహిస్తున్నారు. ఇదే ఆసరాగా చేసుకుని నిర్వాహకులు వారికి ఇష్టమొచ్చినట్లు వ్యవహరిస్తున్నారని ప్రజా ఆరోగ్యం దిశగా ఫుడ్ సేఫ్టీ అధికారులు పనిచేయాలని ప్రజల ఆరోగ్యం కాపాడాలని మండల ప్రజలు కోరుతున్నారు.

నాణ్యత ప్రమాణాలు పాటించకుండా ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడుతున్నారు.భద్రత నియంత్రణ అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో వీరు ఆడింది ఆటగా పాడింది పాటగా నడుస్తుందని ప్రజలు బహిరంగంగా ఆరోపిస్తున్నారు. ప్రతి వ్యాపారానికి అనుమతి తప్పనిసరి అంటున్న అధికారులు ఫుడ్ సెంటర్లకు వర్తించవా...? ప్రజారోగ్యాన్ని పరిరక్షించడానికి చిరు వ్యాపారులను ప్రోత్సహించడానికి ఆరోగ్య కుటుంబ మంత్రిత్వ శాఖ కింద స్థాపించబడిన ఫుడ్ సేఫ్టీ సంస్థలో రిజిస్ట్రేషన్ తప్పనిసరి చేసింది. అయినప్పటికీ ఫుడ్ ఇన్స్పెక్టర్లు అవేమీ పట్టించుకోకుండా పర్యవేక్షణ మరిచి ప్రజల ఆరోగ్యాన్ని గాలికి వదిలేసారని ఇష్టం వచ్చినట్లు కారం మసాలా అక్కడ వండే విధానం అవి తినే చిన్నలు, పెద్దలు ఆరోగ్యం క్షీణించి హాస్పిటల్ చుట్టూ తిరుగుతున్నారని ప్రజల నుండి విమర్శలు వినబడుతున్నాయి. లాభాలు రావడంతో పెరుగుతున్న వ్యాపారంనియోజకవర్గం విజయవాడ హైదరాబాద్ హైవే కావడంతో వివిధ ప్రాంతాల నుండి నిత్యం రాకపోకలు జరుగుతూ ఉంటాయి.అదేవిధంగా మండల కేంద్రాల్లో విచ్చలవిడిగా టిఫిన్ సెంటర్లు దాబాలు న్యాడిల్స్ మేస్ లను ఓపెన్ చేసి కాసుల వేటలో నిమగ్నమై ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడుతున్నారు నిర్వాహకులు తక్కువ ధరకు కలిగిన ఆయిల్ తో అదే ఆయిల్ మార్చి మార్చి వివిధ రకాల పిండి



# అయోధ్య రాముడు..ఇక బాలక్ రామ్

## ఆలయం ఇక..బాలక్ రామ్ మందిర్

**అయోధ్య,**

రామభక్తుల శతాబ్దాల కల సాకారమై అయోధ్యలోని భవ్య మందిరంలో సోమవారంనాడు కొలువైన రామ్‌లల్లాను ఇక నుంచి 'బాలక్ రామ్'గా పిలువనున్నారు. ఆలయ ప్రతిష్ఠాపన కార్యక్రమంలో కీలకంగా వ్యవహరించిన ట్రస్టు పూజారి అరుణ్ దీక్షిత్ ఈ విషయాన్ని వెల్లడించారు. అయోధ్యలో కొలువుతీరిన రామయ్య ఐదేళ్ల పసిబాలుడుగా దర్శనమిస్తున్నందున ఆయన పేరును 'బాలక్ రామ్'గా నిర్ణయించినట్టు చెప్పారు. ఆయన కొలువైన మందిరాన్ని బాలక్ రామ్ మందిరంగా పిలుస్తామని తెలిపారు. తొలిసారి నేను విగ్రహం చూసినప్పుడు సంభ్రమాశ్చర్యాలకు లోనయ్యాను. కళ్ల నుంచి ఆనందభాష్పాలు రాలాయి. అప్పటి నా అనుభూతిని మాటల్లో చెప్పలేను అని ఇంతవరకూ తన జీవిత కాలంలో 50 నుంచి 60 ప్రాణప్రతిష్ఠ కార్యక్రమాలను నిర్వహించిన వారణాసి పూజారి అరుణ్ దీక్షిత్ తెలిపారు. ఇప్పటివరకూ తాను నిర్వహించిన విగ్రహ ప్రాణప్రతిష్టల్లో ఈ విగ్రహం అత్యంత అలౌకికమైన, అత్యున్నతమైనదిగా తనకు అనిపించిందని చెప్పారు. జనవరి 18న తాను తొలిసారి రామయ్య విగ్రహాన్ని చూసినట్టు చెప్పారు. భారతదేశంలోని ప్రతీ హిందువు గర్వపడేలా అయోధ్యలోని రామ మందిరంలో రాముడి ప్రాణ ప్రతిష్ఠ జరిగిన విషయం తెలిసిందే. ఎంతో అట్టహాసంగా జరిగిన బాల రాముడి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమం ప్రపంచనలుమూల అనేక మాధ్యమాల ద్వారా వీక్షించారు. దేశ ప్రధాని మోడీ చేతుల మీదుగా ఈ ఘట్ట జరిగింది. అయితే అక్కడ కొలువైన బాల రాముడిని ఇప్పటి వరకు రామ్ లల్లా అని పిలిచారు. ఇప్పుడు బాల రాముడి పేరును మార్చారు. మందిరంలో కొలువైన శ్రీరాముడు ఐదేళ్ల పసిబాలుడని.. అందుకే బాలక్ రామ్ పేరును నిర్ణయించినట్లు తెలిపారు.స్వామికి రోజుకు ఆరుసార్లు హారతిని ఇస్తారని ట్రస్ట్ కు నిర్వాహకులు ఆచార్య మిథిలేశ్ నందిని తెలిపారు. మంగళ, శ్రింగార, భోగ, ఉతపన్, సంధ్యా, శయన హారతి ఇస్తామని చెప్పారు. పూరి, కూరతో పాటు పాలు, పండ్లు, రబ్ డీ ఖీర్, పాలతో చేసిన స్వీట్లను నైవేద్యంగా సమర్పిస్తామని వివరించారు. మంగళవారం నుంచి సామాన్య ప్రజలను కూడా ఆలయానికి అనుమతించడంతో దేశ నలుమూలల నుంచి భక్తులు పోటెత్తారు.

# భారతదేశ చరిత్రలోనే అత్యంత క్రూరమైన సంఘటన ఇది

## నేడు క్రిస్టియన్ మిషనరీ గ్రాహం స్టేయెన్ 25 వర్ధంతి ఘన నివాళులు అర్పించిన పాస్టర్స్

### బిషప్ దుర్గం ప్రభాకర్ సూర్యాపేట జిల్లా పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు



**సూర్యాపేటఅక్షితప్రతినిధి:**

మంగళవారం సూర్యాపేట జిల్లా కేంద్రం నందు మన్నా చర్చ్ లో బిషప్ దుర్గం ప్రభాకర్ ఆధ్వర్యంలో గ్రాహం స్టేయిన్ 25 వ వర్ధంతి ఘనంగా నిర్వహించడం జరిగింది.సందర్భంగా ఘన నివాళులు అర్పించినారు. అనంతరం సూర్యాపేట జిల్లా అధ్యక్షులు బిషప్ దుర్గం ప్రభాకర్ మాట్లాడుతూ క్రీస్తు హత సాక్షి, క్రిస్టియన్ మిషనరీ గ్రాహం స్టేయిన్ (58) తన ఇద్దరు కుమారులు (పిలిఫ్ (10), తిమోతి(6) )లను 23 జనవరి 1999న, మతోన్మాదులు సజీవంగా జీపులో నిద్రిస్తున్నా గ్రాహం స్టేయిన్ తో పాటు తన ఇద్దరు కుమారులను అతి కిరాతంగా కాల్చి చంపారనీ, భారతదేశంలోని యావత్తు ప్రజానీకం ఈ సంఘటనపై కలతచెందరని అన్నారు.ఇతను గొప్ప మిషనరీ స్టెయిన్స్ 1965 నుండి ఒడిశాలో "మయూర్‌భంజ్ లెప్రసీ హొూమ్" అనే సువార్త మిషనరీ సంస్థలో భాగంగా కుష్టు వ్యాధితో బాధపడుతున్న వ్యక్తులను పరిచర్య చేయడం,మరియు దుర్భరమైన పేదరికంలో నివసించే గిరిజన ప్రజలకు విద్యా, వైద్యం, సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించేవాడని, గ్రాహం స్టెయిన్స్ తన భార్య గ్లాడిస్‌ను జూన్ 1981లో కలుసుకున్నారనీ, వారు మిషన్ ఫీల్డ్‌లో కుష్టు వ్యాధిగ్రస్తుల సంరక్షణలో కలిసి పనిచేసేవారని,వారు 1983లో వివాహం చేసుకున్నారనీ,వారికి ముగ్గురు పిల్లలు ఒక కుమార్తె, ఎస్తేర్ మరియు ఇద్దరు కుమారులు, ఫిలిప్, తిమోతి లు. గ్రాహం స్టేయిన్ ఒడియా భాషను అనర్గళంగా మాట్లాడగలడని,దీనికి అదనంగా అతను తాడు, సబాయి గడ్డి (యులలియోప్సిస్ బినాటా ) మరియు చెట్ల ఆకులతో చాపలు మరియు బుట్టలను ఎలా తయారు చేయాలో అక్కడి ప్రజలకు నేర్పించేవాడననీ,అతని సేవకు ముగ్ధులై చాలా మంది కీ దగ్గరైయ్యారని, ఇది చూసి ఓర్వలేని వారు అతనిపై కక్ష పెంచుకున్నారని,సమయం కొరకు చూస్తూ అదే సమయంలో స్టెయిన్స్ మనోహర్‌పూర్‌లోని జంగిల్ క్యాంప్‌కు హాజరై తిరిగి వస్తుండగా,అది (ఒడిశా జిల్లా ) పరిధిలో ఉన్న మయూర్‌భంజ్ మరియు కియోంఝర్ గిరిజన గ్రామాల మధ్య సరిహద్దులో ఉందని, దక్షిణ భారతదేశంలోని ఊటీ కొండల నగరంలో పాఠశాల విద్య నుండి విరామం పొందిన తన కుమారులతో కలిసి కెందుఝర్ గ్రామానికి అతను ప్రయాణిస్తుండగా,వారు జంగిల్ క్యాంప్ వైపు ప్రయాణం చేస్తూ మనోహర్‌పూర్‌లో రాత్రి, ఆ సమయంలో చలి తీవ్రంగా ఉండడంతో వాహనంలోనే అక్కడ నిద్రిస్తుండగా, కొంతమందికీ వారు చేసే కార్యక్రమలు ఓర్వలేక మతోన్మాదులు కక్ష పెంచుకొని మాటు వేసి జీపు లోనే సజీవ దహనం చేశారనీ అన్నారు.అతని భార్య మరియు కుమార్తె ప్రయాణంలో వారితో కలిసి రాకపోవడంతో వారు బ్రతికారని, ఇప్పుడు తన భార్య పేదలకు మరియు కుష్టు వ్యాధితో బాధపడుతున్న వారి సంరక్షణ కోసం భారతదేశంలోనే నివసించడంతోపాటు, తన భర్త స్థాపించిన సేవను కొనసాగిస్తున్నారని. ఒడిశాలో ఆమె చేసిన సేవా కృషికి గుర్తింపుగా భారత ప్రభుత్వం 2005 లో పద్మశ్రీ అవార్డు, 2015 లో ఆమె సామాజిక న్యాయం కోసం మదర్ థెరిసా మెమోరియల్ అంతర్జాతీయ అవార్డును కూడా అందుకుందనీ,ఎంతో గొప్ప సేవకుని భారతదేశం కోల్పోయిందనీ వారు అన్నారు. ఈ కార్యక్రమం లో గౌరవ అధ్యక్షులు బిషప్ సి. హెచ్. సాల్మన్ రాజు( మన్నా చర్చ్ )గౌరవ సలహాదారులు రెవ. డా పి. మార్క్, రెవ. డా. యం. హాజర్య,రెవ. డా.ఆర్ రూబెన్,నియోజకవర్గ అధ్యక్షులు రెవ. బొక్క ఏలీయా రాజు, టౌన్ పెలోషిఫ్ వర్కింగ్ ప్రెసిడెంట్ బొల్లు జాన్ పాల్, టౌన్ ట్రెజరర్ ఆర్. స్పర్జన్ రాజు, టౌన్ వర్కింగ్ ప్రెసిడెంట్ వి. ఫిలిఫ్, పాల్వాయి కోర్నెలి,రెవ.జలగం జేమ్స్ ,క్రిష్టాపాల్, యల్క ప్రభాకర్,రెవ. పి. మార్క్,పాస్టర్ టి. కిరణ్ బాబు,పి. వి. బోయాజ్, రెవ. డి. జాన్ ప్రకాష్, కుర్ర అపోలో,పాస్టర్ కొండేటి లాజర్, కొమ్ము హొసన్నా, బానోత్ సుధాకర్,శామ్యూల్ తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ పులిపాటి ప్రసాద్ ఆధ్వర్యంలో ఘనంగా నేతాజీ సుభాష్ చంద్రబోస్ 127వ జయంతి

**ఖమ్మం/అక్షిత బ్యూరో :**



ఖమ్మం పౌరసమితి అధ్యక్షుడు డాక్టర్ పులిపాటి ప్రసాద్ ఆధ్వర్యంలో ఘనంగా నేతాజీ సుభాష్ చంద్రబోస్ 127వ జయంతి ఉత్సవాలు ఆజాద్ హింద్ ఫౌజ్ అధ్యక్షులు భారత జాతీయ కాంగ్రెస్ అధ్యక్షులుగా పనిచేసిన దేశభక్తులు గొప్ప సైనిక నిపుణుడు భరతమాత ముద్దుబిడ్డ నేతాజీ సుభాష్ చంద్రబోస్ 128 వ జయంతి వేడుకలను ఖమ్మం పౌర సమితి అధ్యక్షులు పులిపాటి నగర్ వాసవి క్లబ్ అధ్యక్షులు డాక్టర్ పులిపాటి ప్రసాద్ ఆధ్వర్యంలో ఖమ్మం భో బోసు బొమ్మ సెంటర్లో కాంస్య విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళి ఘటించారు.జయంతి తప్ప వర్ధంతి లేని ఒక గొప్ప నాయకుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ ఆయన త్యాగనిరతి సేవాగుణము ధైర్య సాహసాలు మరియు ప్రవాస భారత ప్రభుత్వ ఏర్పాటు చేసి బ్రిటిష్ వారితో యుద్ధం చేసి స్వతంత్రము త్వరగా రావడానికి కృషి సల్పిన మహనీయుడు నేతాజీ అని ఆయన లక్షణాలు ఆదర్శాలను ప్రస్తుత యువత ఆదర్శంగా గ్రహించి క్రమశిక్షణతో దేశభక్తి భావంతో యువతరం మెలగాలని డాక్టర్ పులిపాటి సందేశం ఇచ్చారు.ముఖ్యంగా పౌరసమితి వారి కృషి వల్లనే బోసు బొమ్మ సెంటర్లో శిధిలమైన బోసు బొమ్మ స్థానంలో అతిపెద్ద కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేయటంలో పులిపాటి సహా అందరూ పాల్గొని విగ్రస్థాపన చేయించడంలో విజయం సాధించారు.అప్పటి నుంచి ప్రతి సంవత్సరము బోసు విగ్రహానికి ప్రతి సందర్భంలోనూ నివాళి ఘటించడం జరుగుతున్నది. పౌరసమితి ప్రతి సంవత్సరము రాజకీయాలకు అతీతంగా జాతీయ నాయకుల జయంతులు వర్ధంతిలు నిర్వహిస్తుందని పౌరసమితి ప్రజాస్వామ్య భావాలు కలిగిన ఒక చైతన్య శీలమైన సంస్థని ప్రతి ఒక్కరూ తమ వ్యక్తిగత రాజకీయాలతో సంబంధం లేకుండా ఖమ్మం నగర వృద్ధి కోసం కృషి చేయాలని పులిపాటి పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు డాక్టర్ పులిపాటి ప్రసాద్ పౌర సమితి ఉపాధ్యక్షులు కొదమూరు జగన్నాథం కార్యదర్శి కొంకిమళ్ళ మృత్యుంజయ రావు పులిపాటి నగర్ వాసవి క్లబ్ కార్యదర్శి సిద్దంశెట్టి శ్రీకాంత్ క్లబ్ కోశాధికారి శ్రీ కొదుమూరి భద్రయ్య సీనియర్ సిటిజన్ నాయకులు బూర్లె పుల్లారావు రిటైర్డ్ రెవెన్యూ ఉద్యోగుల సంఘం నాయకులు ఆకుల గణపతిరాజు కొల్లా రామారావు సోమేశ్ గుప్తా కుంచపర్తి రమేష్ రామారావు సత్యనారాయణ వల్లపు తదితరులు పాల్గొని నేతాజీకి నివాళులు అర్పించారు.

## ఖమ్మం టీడిపి పార్టీ ఆధ్వర్యంలో నారా లోకేష్ జన్మధిన వేడుకలు





**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి మాజీ మంత్రి ఎమ్మెల్సీ నారా లోకేష్ బాబు పుట్టినరోజు సందర్భంగా ఖమ్మం నగరం జల ఆంజనేయ స్వామి ఆలయంలో పూజలు నిర్వహించి స్వీట్లు పంచి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేసిన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జ్ కూరపాటి వెంకటేశ్వర్లు ఖమ్మం నగర కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమంలో కూరపాటి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ యువ గళం పాదయాత్ర ద్వారా తెలుగుజాతి ప్రజల గుండెలలో స్థానం పొందారని తెలుగుదేశం పార్టీకి లోకేష్ బాబు నిజమైన వారసుడని రాబోయే రోజుల్లో ఆయన ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీకి పూర్వ వైభవం వస్తుందన్నారు.ఈ వేడుకలలో ఖమ్మం నగర అధ్యక్షుడు వడ్డెం విజయ్ పార్లమెంటు ప్రధాన కార్యదర్శి గుత్తా సీతయ్య రాష్ట్ర కార్యదర్శి నాగండ్ల మురళి రూరల్ మండల పార్టీ అధ్యక్షులు సానబోయిన శ్రీనివాస్ గౌడ్ నగర ప్రధాన కార్యదర్శులు ప్యారిస్ వెంకన్న గుండ పిన్ని నాగేశ్వరావు రాష్ట్ర మహిళా నాయకురాలు మేకల సత్యవతి నల్లమల రంజిత్ మాధవ శెట్టి హరి కర్నాటి సీతారాములు రమణ మేడా శ్రీనివాస్ సౌలం లావణ్య కృష్ణమాచారి ఝూన్సీ జగదీష్ డివిఎస్ నారాయణ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ గా ఎన్నికైన బల్మూర్ వెంకట్ మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు యడ్లపల్లి సంతోష్

**ఖమ్మం/ అక్షిత బ్యూరో :**

ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు యడ్లపల్లి సంతోష్ నిన్న హైద్రాబాద్ లో బల్మూర్ స్వగృహంలో కలిసి భారత దేశంలోనే అతి చిన్న వయసులోనే పెద్దల సభ శాసనమండలి సభ్యుడిగా ఎన్నికైన వెంకట్ బల్మూర్ ని శాలువ కప్పి సన్మానించారు.ఈ సందర్భంగా గత దశాబ్ద కాలంగా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి తీసుకురావడానికి వారు చేపట్టిన పోరాటాలు తద్వారా అనాటి ప్రభుత్వం పెట్టిన కేసులు తదితర విషయాలు నెమరు వేసుకున్నారు. పార్టీ ఇచ్చిన ఈ అవకాశం తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా యువతకు మంచి మెసేజ్ వెల్లిందని జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు యడ్లపల్లి సంతోష్ అబిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో ఖమ్మం అసెంబ్లీ అద్యక్షులు కొండూరి హృదయ్ కిరణ్ మధిర అసెంబ్లీ అద్యక్షులు తూమాటి నవీన్ రెడ్డి, మాజీ ఎన్ యస్ యూఐ జిల్లా ఇంఛార్జి అర్జున్ మహంతి పాల్గొన్నారు.



## మార్నింగ్ వాకింగ్ చేస్తూ ఎన్నో సమస్యలకు పరిష్కారం చూపిన ఎల్బీనగర్ శాసనసభ్యులు దేవి రెడ్డి సుధీర్ రెడ్డి

**ఎల్బీనగర్, అక్షిత ప్రతినిధి**





సూర్యుడి కంటే ముందుగా మన సుధీరుడు.నేటితో మన గౌరవ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి మార్నింగ్ వాక్ ప్రారంభించి సరిగ్గా 36 సంవత్సరాలు పూర్తి చేసుకొని 37 వ సంవత్సరంలోకి అడుగుపెట్టడం జరిగింది.37 సంవత్సరాల నుండి నిర్విరామంగా పలు సార్లు మార్నింగ్ వాక్ చేస్తు ఎన్నో సమస్యలకు పరిష్కారం చూపారు.గౌరవ శాసనసభ్యులు సుధీర్ రెడ్డి 1987 సంవత్సరంలో అక్బర్ బాగ్ కార్పొరేటర్ గా ఉన్న సమయంలో పక్కనే ఉన్న ఆంధ్ర కాలనీ(ఏం.పీ)వాసులు గౌరవ సుధీర్ రెడ్డి నివాసానికి వచ్చి మాకు మంచినీరు సరిగ్గా రావడం లేదు అని గగ్గోలు పెట్టేవారు .అయితే అప్పట్లో మూడు రోజులకు ఒకసారి మాత్రమే మంచినీరు రావడం జరిగేది. లోప్రెజర్ సమస్య గురించి సుధీర్ రెడ్డి వాటర్ వర్క్స్ అధికారులతో గొడవ పడేవారు .అయితే వారు ఎలాంటి లోప్రెజర్ సమస్యలు లేవు అని సమాధానం చెప్పేవారు .ఇట్టి సమస్య అధికారులకు ఎలా స్వయంగా తెలియజేయాలని సుధీర్ రెడ్డి ఆలోచించగా వారికి మార్నింగ్ వాక్ ఆలోచన రావడంతో వెంటనే దానిని అమలుచేశారు.దానిలో భాగంగా మార్నింగ్ వాక్ చేస్తూ, ప్రజల సమస్యలను పరిష్కరించవచ్చు అని ఆలోచన వచ్చింది. ఆ నేపథ్యంలో 1987 జనవరి 23 రోజున ఉదయం 04.30 నిమిషాలకు తన డివిజన్ పరిధిలోని మార్నింగ్ వాక్ కు శ్రీకారం చుట్టారు. అప్పుడు స్వయంగా సంబంధించిన వాటర్ వర్క్స్ అధికారులను వెంటపెట్టుకొని ప్రజలు పడుతున్న కష్టాలను అధికారులకు చూపెట్టి వారి యొక్క సమస్యలను పరిష్కారం చూపెట్టడం జరిగింది. అప్పుడు మొదలుపెట్టిన మార్నింగ్ వాక్ ఇప్పటి వరకు అనగా దాదాపు 37 సంవత్సరాలుగా నిర్విరామంగా సాగుతోంది .ఇప్పటి వరకు మార్నింగ్ వాక్ లో భాగంగా కొన్ని వేల గంటలు నియోజకవర్గ పరిధిలోని అన్ని కాలనీలు తిరిగి ప్రజల యొక్క సమస్యలను తెలుసుకొని ,పరిష్కారం అయ్యే పనులు అప్పటికి అప్పుడే పరిష్కరించి , మరికొన్ని సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం చేయడం జరిగింది. గౌరవ సుధీర్ రెడ్డి మార్నింగ్ వాక్ ను మరికొంత మంది నాయకులు గుర్తించి వారు కూడా తమ నియోజకవర్గ పరిధిలోని మార్నింగ్ వాక్ ప్రారంభించారు. దానిలో భాగంగా మంగళవారం మన్సురాబాద్ డివిజన్ హకిమాబాద్,ఆగమయ్య కాలనీల నందు కాలనీ వాసులచే కలిసి మార్నింగ్ వాక్ నిర్వహించారు.కాలనీ వాసులు పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావడం జరిగినది. దానిలో బాగంగా అగమయ్య కాలనీ నందు ఉన్న రైన్ వాటర్ లైన్ మరియు డ్రైన్ లైన్స్ కలిసిపోయి ప్రతిరోజు కాలనీ నందు డ్రైన్స్ పొంగడం జరుగుతుంది అని తెలిపారు.కావున యూ.జీ.డి.కోసం ప్రత్యేక లైన్ ,వరదనీటి కోసం ప్రత్యేక లైన్ నిర్మించాలని కోరారు. అలాగే కాలనీ చివర ఓపెన్ నాల వృధాగా ఉందని దాని స్థానంలో అండర్ గ్రౌండ్ లైన్ వేయాలని కోరారు. అలాగే హాకీమాబాద్ కాలనీ నందు 30 సంవత్సరాల క్రితం వేసిన డ్రైన్స్ కావడంతో ప్రస్తుత జనాభాకు సరిపోవడం లేదని దాని స్థానంలో నూతన డ్రైన్స్ నిర్మించాలని కోరారు. అనంతరం సుధీర్ రెడ్డి వెంటనే అధికారులకు ఫోన్ చేసి నూతన లైన్స్ కోసం ప్రతిపాదనలు చేపట్టాలని ఆదేశించారు. అనంతరం సుధీర్ రెడ్డి మాట్లాడుతూ తప్పకుండా నూతన డ్రైన్స్ నిర్మాణ పనులు చేపట్టడం జరుగుతుంది అని హామీ ఇచ్చారు .రాబోయే రోజుల్లో ఎల్.బి.నగర్ నియోజకవర్గన్నీ అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తూ, అత్యుత్తమ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానని హామి ఇచ్చారు .దానిలో భాగంగా ప్రతి ఒక్కరు తమ వంతు విధిగా సహాయ, సహకారాలు అందించాలని కోరారు.ఇట్టి కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్ రెడ్డి,డివిజన్ అధ్యక్షుడు జక్కిడి మల్లారెడ్డి, కర్మన్ ఘాట్ హనుమాన్ దేవాలయం మాజీ చైర్మన్ ఈశ్వరమ్మ యాదవ్,నాయకులు నాగరాజు ,జగదీష్ యాదవ్,రఘువీర్ రెడ్డి, బాల్ రాజు గౌడ్, రుద్ర యాదగిరి, అఖిల్, ఆంజనేయులు,చారి,రవి, సతీశ్ రెడ్డి, కృష్ణరెడ్డి మరియు ఇతర నాయకులు, కాలనీవాసులు హాజరయ్యారు.

## ఫీజుల పేరుతో విద్యార్థులను ఇబ్బందులకు చెయ్యొద్దు యజమాన్యం

### - బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పల్లగొర్ల మోదీరాందేవ్ యాదవ్

**నకిరేకల్ అక్షిత ప్రతినిధి**



ఇంటర్ డిగ్రీ తదితర విద్యార్థులను పరీక్షల టైంలో ఫీజుల పేరుతో ఇబ్బందులకు గురిచేయద్దు అన్నారు బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పల్లగొర్ల మోదీరాందేవ్ యాదవ్ వారు మాట్లాడుతూ పరీక్షల టైంలో విద్యార్థులను ఫీజుల పేరుతో వేధించదు అలా చేసిన కళాశాల యజమాన్యంపై చర్యలు ఉంటాయి ఆఫీసర్లు అన్ని కాలేజీలను పర్యవేక్షించాలి ప్రభుత్వం వెంటనే విద్యార్థులకు రావలసిన ఫీజు రీయింబర్స్ స్కాలర్షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలన్నారు ఈ సమావేశంలో స్టూడెంట్ లీడర్ బద్దం శ్రీకాంత్ రెడ్డి, వాసుదేవ్, వెంకటేష్, సుమలత, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.



## వయోవృద్ధులను ఆదరించడం అభినందనీయం... ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి

**వరంగల్, అక్షిత బ్యూరో:**







హనుమకొండ జిల్లా సుబేదారిలో ని ఎఫ్,ఎం,ఎం సాంఘిక సేవా సంస్థ,వన%శీ% మహిళా సంఘం సంయుక్తంగా నిర్వహించిన సంఘీభావ దినోత్సవానికి ముఖ్య అతిదిగా విచ్చేసిన వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డిఈ కార్యక్రమానికి సిస్టర్ రెజీనా చిన్నప్ప అధ్యక్షత వహించగా ముఖ్య అతిదిగా వచ్చిన ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో వృద్ధులను, దివ్యాంగులను సంకుచిత భావంతో చూస్తున్నారని వారి సంక్షేమం, రక్షణ అనేది అందరి బాధ్యత అని తెలిపారు. ఈ సంఘీభావన దినోత్సవం నిర్వహించి వారికి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి వారి ఆరోగ్య సంరక్షణకు వారి సంక్షేమానికి కృషి చేస్తున్న ఎఫ్ఎంఎం సాంఘిక సేవా సంస్థ, వనం మహిళా సంఘాన్ని వారు అభినందించారు .ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన వైద్య శిబిరాన్ని ప్రారంభిం చారు. వారి చేతుల 300 మందికి దుప్పట్ల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో హనుమ కొండ వయోవృద్ధుల ట్రిబ్యునల్ సభ్యులు డాక్టర్ అనిత రెడ్డి, మెడికేర్ హాస్పిటల్ డైరెక్టర్ డా,చిన్నపరెడ్డి ఆధ్వర్యంలో వైద్య శిబిరాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో వనం మహిళా సంఘం కార్యనిర్వహకురాలు సిస్టర్ నిర్మల, అధ్యక్షులు లూర్దు మేరీ ,కోఆర్డినేటర్లు ఏం అజయ్ కుమార్, కే రవికుమార్ సుందరమ్మ, రాజేశ్వరి ,శ్రీకళ , ఎర్ర శ్రీకాంత్, కరుణ తో పాటు మూడు వందల మంది సభ్యులు పాల్గొన్నారు.

## నేతాజీ జయంతి

**సూర్యాపేట /అక్షిత ప్రతినిధి:**

స్వాతంత్ర్య సమరయోధులు, ఆజాద్ హింద్ ఫౌజ్ వ్యవస్థాపకులు నేతాజీ శుభాష్ చంద్రబోస్ 127వ జయంతి సందర్భంగా ఆ మహనీయుని సేవలను స్మరించుకుంటూ సూర్యాపేట మండలం బాలెంల సమీపం లోని సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థినులు, అధ్యాపక సిబ్బంది ఘన నివాళు లు ఆర్పించారు. సూర్యాపేట డిఎస్పీ నాగభూషణం ముఖ్య అతిథిగా హాజరయ్యారు.కళాశాల శాల ఎన్. ఎస్. ఎస్ యూనిట్ల ఆధ్వర్యం లో కార్యక్రమం జరిగినది. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ, పోరాటం అనేది లేకపోతే సగం జీవితాన్ని కోల్పోయి నట్లే నంటూ నేతాజీ చెప్పిన మాటలను ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఆయన స్ఫూర్తితో అరాచక శక్తులపై పోరాడుదామని విద్యార్థినులకు పిలుపునిచ్చారు. చదువు యొక్క ప్రాముఖ్యతను గుర్తించి, సరైన లక్ష్యంతో ఐపీఎస్, ఐఏఎస్ లుగా ఎదగాలని పిలుపునిచ్చారు. సమాజంలో విద్యార్దినులు ఎదుర్కొంటున్న ఈవ్ టీజింగ్, వేధింపుల పై సోషల్ మీడియా ద్వారా తనకు సమాచారం అందిస్తే వెంటనే కటిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కళాశాల ప్రిన్సిపల్ శైలజ మాట్లాడుతూనేతాజీ దేశ సేవను, ధైర్య సాహసాలను ప్రశంసించారు.స్వతంత్ర భారతావనే లక్ష్యంగా పోరాడి, దేశం కోసం ప్రాణత్యాగం చేసిన గొప్ప వ్యక్తి సుభాష్ చంద్రబోస్ అని కొనియాడారు. యువతలో స్ఫూర్తిని నింపి వారిని స్వతంత్ర పోరాటంలో భాగస్వాములను చేశారని అన్నారు. .నేడు ఆ మహనీయుడి జయంతి సందర్భంగా ఘనంగా నివాళులర్పిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో కళాశాల కోఆర్డినేటర్లు డి. మాధవి, ప్రియాంకతో పాటు అధ్యాపక సిబ్బంది విద్యార్థినిలు పాల్గొన్నారు.



www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

**సంపాదకీయం...**

# వైసిపికి ఇంటా బయటా అసమ్మతి, ఆందోళనల సెగ




తమ ఆందోళనలు, డిమాండ్ల పట్ల ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరుతో ఆందోళన చేస్తున్న సంఘాలు తీవ్ర ఆగ్రహంతో వున్నాయి. సమ్మెల పట్ల ప్రభుత్వం తీసుకున్న కఠిన వైఖరితో సమస్య ఇంకా ముదిరిందని అత్యధికులు అభిప్రాయపడుతున్నారు. వేతనాలు పెంచినట్లైతే వాటిని ప్రస్తుత బడ్జెట్లలోనే చెల్లించాల్సిన అవసరం వుంది. అందుకే పరిష్కారాలను కనుగొనడంలో జాప్యం జరుగుతోందనేది వాస్తవం. దేశ సార్వత్రిక ఎన్నికలు, రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల ముందు ఆంధ్రప్రదేశ్‌లో రాజకీయ వాతావరణం వేడెక్కు తోంది. ప్రస్తుత వైసిపి ప్రభుత్వం అనేక సమస్యలు, సవాళ్ళను ఎదుర్కొంటోంది. ఎన్నికల్లో పోటీ చేసేందుకు టిక్కెట్లు దొరకని నేతల నుండి పెరుగుతున్న అసమ్మతితో పాటు ప్రభుత్వ ఉద్యోగులతో సహా వివిధ వర్గాల వారి నుండి నిరసనలు, ఆందోళనలను ఎదుర్కొంటోంది. మరింత మెరుగైన వేతనాలు, ప్రయోజనాలు కావాలని వివిధ విభాగాలకు చెందిన వేలాదిమంది కార్మికులు డిమాండ్ చేస్తున్నారు. అనేక సంఘాలు ఇప్పటికే నిరసనలకు దిగడమో లేదా ఎన్నికల్లోగా ఆందోళనలు చేపట్టడానికి ప్రణాళికలు రూపొందించడమో చేస్తున్నాయి. వారి డిమాండ్లను పరిశీలిస్తామని ప్రభుత్వం హామీ ఇవ్వడంతో వారిలో కొంతమంది మాత్రమే తాత్కాలికంగా తమ ఆందోళనలను ఆపారు. అంగన్‌వాడీ వర్కర్లు, హెల్పర్లు సైతం ప్రభుత్వంతో కొంత కాలంగా పోరాడుతున్నారు. ఇతర ప్రభుత్వ సిబ్బందితో సమానంగా తమకు కూడా వేతనాలు పెంచాలని, ఇతర ప్రయోజనాలు కలిగించాలని డిమాండ్ చేస్తూ డిసెంబరు 12 నుండి వారు సమ్మె చేస్తున్నారు. ఆందోళనకారులతో పలు దఫాలుగా జరిగిన చర్చలు విఫలమవడంతో, నిత్యావసరాల నిర్వహణా చట్టం–1992 (ఎస్మా)ను ప్రయోగించడం ద్వారా ఆందోళనలను అణగదొక్కేందుకు ప్రభుత్వం ప్రయత్నించింది. కానీ అంగన్‌వాడీలు తమ పట్టును ఏమాత్రమూ సడలించలేదు. ఆందోళన విరమించలేదు. తమ డిమాండ్లన్నింటికీ ప్రభుత్వం ఆమోదించేవరకు సమ్మె కొనసాగి తీరుతుందని స్పష్టం చేశారు. న్యాయమైన తమ డిమాండ్ల పట్ల ప్రభుత్వం దీర్ఘకాలంగా ఉదాసీనంగా వ్యవహరించడంపై ఉపాధ్యాయ సంఘాల నేతలు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. దశలవారీగా నిరసనలు చేపట్టేందుకు ఏ.పి యునైటెడ్ టీచర్స్ ఫెడరేషన్ సమాయత్తమవుతోంది. విజయవాడలో ఫిబ్రవరి మొదటి వారంలో మహా ధర్నాతో ముగించాలని భావిస్తోంది. రూ.18 వేల కోట్ల మేరకు వివిధ పద్దుల కింద పెండింగ్ వున్న తమ బకాయిలు, ఎరియర్లను తక్షణమే చెల్లించాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

పారా మెడికల్ సిబ్బంది, 104, 108 అంబులెన్స్ సర్వీసుల్లో పని చేస్తున్న ఇతర ఉద్యోగులు జనవరి 23 నుండి ప్రతిపాదిత సమ్మెకు ఆరోగ్య శాఖకు నోటీసు ఇచ్చారు. ఉద్యోగ భద్రత కల్పించడంతో పాటు వేతనాలు, ఇతర ప్రోత్సాహకాలను పెంచాలని వారు కోరుతున్నారు. ఆంధ్రప్రదేశ్ ఔట్‌సోర్స్‌డ్ సర్వీసెస్ కార్పొరేషన్‌లో తమని భాగం చేసినట్లైతే ఇవన్నీ తమకు వస్తాయని వారు పేర్కొంటున్నారు. మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, పట్టణాభివృద్ధి స్పెషల్ చీఫ్ సెక్రటరీ వై.శ్రీలక్ష్మితో చర్చలకు తమ నేతలను ఆహ్వానించడంతో రాష్ట్ర వ్యాప్తంగా నిరవధిక సమ్మె చేస్తున్న ఔట్‌సోర్సింగ్ మున్సిపల్ వర్కర్లు తాత్కాలికంగా సమ్మె విరమించారు. దాదాపు 55,400 మంది అక్రిడేటెడ్ సామాజిక ఆరోగ్య కార్యకర్తలు కూడా విధులకు దూరంగా వున్నారు. తమకు నెలకు రూ.26 వేలు కనీస వేతనంగా ఇవ్వాలని వారు పట్టుబడుతున్నారు. మున్సిపల్ పాఠశాలలను విద్యా శాఖ పర్యవేక్షణ కిందకు తీసుకువస్తూ జారీ చేసిన ప్రభుత్వ ఉత్తర్వులపై మున్సిపల్ టీచర్లు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తమ డిమాండ్లలో కొన్నింటిని అమలు చేయడానికి ప్రభుత్వం అంగీకరించడంతో సమగ్ర శిక్షా పథకానికి చెందిన కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు 22 రోజుల నుండి చేస్తున్న సమ్మెను ఇటీవలే విరమించారు. మధ్యాహ్న భోజన కార్మికులు, విద్యుత్ శాఖ ఉద్యోగులు, నిర్మాణ కార్మికులు, గ్రామ రెవిన్యూ అసిస్టెంట్లు, గ్రామీణాభివృద్ధి విభాగానికి చెందిన ఫీల్డ్ అసిస్టెంట్లు%౼% వీరందరిదీ ఒకటే ఫిర్యాదు. ద్రవ్యోల్బణం నెలకొన్నప్పటికీ తమ ఆదాయాలు అస్సలు పెరగడం లేదని వాపోతున్నారు. 2019 ఎన్నికల సమయంలో పాదయాత్ర సందర్భంగా వేతనాలు పెంచుతానని, మరింత మెరుగైన పని పరిస్థితులు కల్పిస్తానని ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి ఆనాడు హామీ ఇచ్చారని, కానీ నేడు వాటన్నింటినీ గాలికి వదిలేశారని, మాట నిలబెట్టుకోలేదని వారు విమర్శిస్తున్నారు. తమ ఆందోళనలు, డిమాండ్ల పట్ల ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరుతో ఆందోళన చేస్తున్న సంఘాలు తీవ్ర ఆగ్రహంతో వున్నాయి. సమ్మెల పట్ల ప్రభుత్వం తీసుకున్న కఠిన వైఖరితో సమస్య ఇంకా ముదిరిందని అత్యధికులు అభిప్రాయపడుతున్నారు. వేతనాలు పెంచినట్లైతే వాటిని ప్రస్తుత బడ్జెట్లలోనే చెల్లించాల్సిన అవసరం వుంది. అందుకే పరిష్కారాలను కనుగొనడంలో జాప్యం జరుగుతోందనేది వాస్తవం. ఇదిలావుండగా, ఈ వైఫల్యాలన్నింటికీ ప్రభుత్వాన్ని లక్ష్యంగా చేసుకోవడానికి ఈ నిరసనలు, సమ్మెలు, ఆందోళనలన్నీ కూడా ప్రతిపక్షాలకు ఒక అవకాశాన్ని ఇచ్చాయి. తెలుగుదేశం–జనసేన కూటమి, బిజెపి, కాంగ్రెస్‌లు అన్నీ కూడా జగన్మోహన్ రెడ్డిపై దాడి చేస్తున్నాయి. ఈసారి ప్రజలు ఆయనకు ఓటు వేసేది లేదంటూ గట్టిగా చెబుతున్నాయి. రాష్ట్రానికి సేవ చేసేందుకు ఇచ్చిన 'ఒక్క అవకాశాన్ని' కాలదన్నుకున్నారని అంటున్నాయి. 2019 అసెంబ్లీ ఎన్నికల్లో, మొత్తం 175 అసెంబ్లీ స్థానాలకు గాను జగన్ పార్టీ 151 గెలుచుకుంది. రాష్ట్రంలోని 25 లోక్‌సభ స్థానాల్లోనూ 22 సీట్లను కైవసం చేసుకుంది. ఇటువంటి సవాళ్ళతో కూడిన సంక్లిష్ట సమయంలో, ఈసారి మొత్తంగా 175 అసెంబ్లీ స్థానాలను గెలుచుకునేలా పార్టీ కార్యకర్తల్లో స్ఫూర్తిని, ఉత్సాహాన్ని నింపేందుకు జగన్మోహన్ రెడ్డి 'వై నాట్ 175' అంటూ ఒక నినాదాన్ని తెర మీదకు తెస్తున్నారు. స్వంత పార్టీలోనూ, బయట పెరుగుతున్న అసమ్మతి ప్రభావం ఎన్నికల ఫలితాలపై ఎలా వుంటుందో అంచనా వేయడం అంత సులభం కాకపోవచ్చు కానీ అందుకుగల అవకాశాలను తోసిపుచ్చలేం.

## ఎఫ్‌పీఐలు యూటర్న్

**జనవరిలో రూ.13 వేల కోట్ల నిధులు వెనక్కి**

**అమెరికా బాండ్ ఈల్డ్స్ రేటు 3.9 శాతం నుంచి 4.15 శాతానికి పెంచడం వల్లనే ఎఫ్ఐఐలు తమ నిధులను తరలించుకుపోయారు. హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ నిరాశాజనక ఆర్థిక ఫలితాలు ఎఫ్ఐఐలను అమ్మకాలవైపు నడిపించాయి.**

**వీకే విజయ కుమార్, జియోజిత్ ఫైనాన్షియల్ చీఫ్ ఇన్వెస్ట్‌మెంట్ అధికారి**

**న్యూఢిల్లీ,**

దేశీయ ఈక్విటీ మార్కెట్లపై ఉత్సుకతను ప్రదర్శించిన విదేశీ సంస్థాగత పెట్టుబడిదారులు యూటర్న్ తీసుకున్నారు. గత కొన్ని నెలలుగా భారీగా నిధులు కుమ్మరించిన ఎఫ్ఐఐలు..ప్రస్తుత నెలల ఏకంగా వేలాది కోట్ల నిధులను తరలించుకుపోయారు. అమెరికా బాండ్ ఈల్డ్స్ పెంచడంతో ఈ నెలలో ఇప్పటి వరకు ఎఫ్ఐఐలు రూ.13,047 కోట్ల పెట్టుబడులను వెనక్కి తీసుకున్నారు. ఈక్విటీ మార్కెట్ల నుంచి వేలాది కోట్ల రూపాయలను తరలించుకుపోయిన ఎఫ్ఐఐలు..డెబిట్ మార్కెట్లో మాత్రం పెట్టుబడులు పెట్టడం విశేషం. ఈ నెల 1 నుంచి 19 వరకు ఎఫ్ఐఐలు డెబిట్ మార్కెట్లో రూ.15,647 కోట్ల నిధులు కుమ్మరించారు. డిసెంబర్ నెలలో రూ.66,134 కోట్ల నిధులు కుమ్మరించిన ఎఫ్ఐఐలు..అంతకుముందు నెల నవంబర్‌లోనూ రూ.9 వేల కోట్లు చొప్పించారు. మరోవైపు డిసెంబర్‌లో డెబిట్ మార్కెట్లోకి రూ.18,302 కోట్లు, నవంబర్‌లో రూ. 14,860 కోట్లు, అక్టోబర్‌లో రూ.6,381 కోట్ల చొప్పున పెట్టుబడులు పెట్టారు. మొత్తం మీద 2023లో ఎఫ్ఐలు ఈక్విటీ మార్కెట్లోకి రూ.1.71 లక్షల కోట్ల పెట్టుబడులు పెట్టగా..డెబిట్ మార్కెట్లోకి రూ.68,663 కోట్ల నిధులను చొప్పించారు.

2022లోనూ 1.21 లక్షల కోట్లు వెనక్కి

2022లో ఎఫ్ఐఐలు చుక్కలు చూపించారు. అంతర్జాతీయంగా పలు సెంట్రల్ బ్యాంక్‌లు కీలక వడ్డీరేట్లను పెంచడంతో 2022లో ఎఫ్ఐఐలు ఏకంగా రూ.1.21 లక్షల కోట్ల పెట్టుబడులను తరలించుకుపోయారు. మరోవైపు, గరిష్ఠ స్థాయికి చేరుకున్న సూచీల్లో ప్రాఫిట్ బుకింగ్ జరగడం సర్వసాధారణమని, వడ్డీరేట్లలో అనిశ్చిత పరిస్థితులు నెలకొనడంతో ఎఫ్ఐఐలు వేచి చూసే దోరణిలో ఉన్నారని మార్కెట్ వర్గాలు వెల్లడిస్తున్నాయి. ఇతర మార్కెట్ల కంటే భారత్ సూచీలు అంచనాలకుమించి రాణిస్తున్నప్పటికీ ప్రస్తుతం దిద్దుబాటు దోరణిలో ఉన్నాయని పేర్కొన్నారు. భారత్‌తో పాటు తైవాన్, దక్షిణ కొరియా, హాంకాంగ్ మార్కెట్ల నుంచి ఎఫ్ఐఐలు భారీగా నిధులను ఉపసంహరించుకుంటున్నారు.

# క్రమశిక్షణతో భాధ్యతగా విధులు నిర్వర్తించే ప్రతి ఒక్కరికీ పోలీసు శాఖలో ప్రత్యేక గుర్తింపు లభిస్తుంది



## జిల్లా ఏఆర్ సిబ్బంది మొబలైజేషన్ ప్రారంభ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్

కొత్తగూడెం భద్రాద్రి, అక్షిత ప్రతినిధి

ఈ రోజు హేమచంద్రాపురం నందు గల జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ లోని పోలీస్ పరేడ్ గ్రౌండ్లో జిల్లా ఏఆర్ సిబ్బందికి మొబైలైజేషన్ పరేడ్ కార్యక్రమం ప్రారంభమయ్యింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ ముందుగా జిల్లా సాయుధ బలగాల చేత గౌరవ వందనం స్వీకరించారు. 05 ప్లాటూన్లతో ఏర్పాటు చేసిన ఈ పెరేడ్ నకు ప్లాటూన్ కమాండర్గా ఆర్ఐ రవి వ్యవహారించారు. ఈ సందర్బంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీసు శాఖలో పనిచేసే ప్రతి ఒక్కరూ మానసికంగా, శారీరకంగా దృఢత్వం కలిగి ఉన్నప్పుడే బాధ్యతాయతమైన విధులను క్రమశిక్షణతో నిర్వర్తించగలుగుతామని అన్నారు. 15 రోజుల పాటు జరిగే ఈ మొబలైజేషన్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకుంటూ పోలీసు శాఖలో కాలానుగుణంగా అనుసరిస్తున్న శిక్షణను పొందాలని సూచించారు. పోలీస్ శాఖలో క్రమశిక్షణ అనేది చాలా కీలకమని అందుకు అనుగుణంగా అందరూ భాద్యతగా పనిచేయాలని కోరారు. రిఫ్రెష్ కోర్స్ లాంటి మొబలైజేషన్ ఆర్మడ్ రిజర్వ్ సిబ్బందికి చాలా కీలకమని అన్నారు. శిక్షణా కాలంలో నేర్చుకున్న అంశాలను మర్చిపోకుండా ఉండటంతో పాటు శారీరకంగా దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసం కూడా లభిస్తుందని తెలిపారు. పదిహేను రోజుల పాటు ఉత్సాహంగా పాల్గొని గతంలో శిక్షణ పొందిన మెళుకువలను నివృత్తి చేసుకుంటూ ఇండోర్, ఔట్డోర్, ఫైరింగ్ ప్రాక్టీస్ లో ఉత్తమ ప్రతిభ చూపాలన్నారు. నిరంతరం విధులలో ఉండే పోలీసు అధికారులు, సిబ్బందికి వ్యక్తిగత, కుటుంబ పరమైన, శాఖాపరమైన సమస్యలను పరిష్కరించేందుకు ఎల్లపుడూ ముందుంటామని వివరించారు. ఈ శిక్షణాకాలంలో ఎటువంటి అంతరాయం లేకుండా విజయవంతంగా పూర్తి చేయాలని అందులో భాగంగానే సెర్మోనియల్ పరేడ్ లో అద్భుతంగా ప్రదర్శించారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ అడిషనల్ ఎస్పీ విజయ్ బాబు, అడ్మిన్ ఆర్ఐ రవి, ఎంటిఓ సుధాకర్, హెూంగార్డ్స్ ఆర్ఐ నరసింహారావు, వెల్ఫేర్ ఆర్ఐ కృష్ణారావు మరియు ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.






## జీ-సోనీ విలీనం రద్దు

### నిలిచిపోయిన రూ.83 వేల కోట్ల ఒప్పందం

**న్యూఢిల్లీ,**

అంతర్జాతీయ ఎంటర్‌టైన్‌మెంట్ దిగ్గజం సోనీ గ్రూప్ కార్పొరేషన్.. జీ ఎంటర్‌టైన్‌మెంట్‌తో విలీన ఒప్పందాన్ని రద్దు చేసుకుంది. సోనీ గ్రూప్ తన ఇండియా యూనిట్‌ను జీ ఎంటర్‌టైన్‌మెంట్‌తో విలీనం చేసి, 10 బిలియన్ డాలర్ల (రూ.83,000 కోట్లు) విలువైన మెగా వినోద సంస్థను ఆవిర్భవింపచేసేందుకు రెండేండ్ల క్రితం సోనీ గ్రూప్ డీల్ కుదుర్చుకుంది. ఈ డీల్‌ను రద్దుపర్చుకుంటూ జీకి తాజాగా సోనీ కార్పొరేషన్‌కు చెందిన సబ్సిడరీ సోనీ ఫిక్చర్స్ నెట్‌వర్క్స్ ఇండియా (ప్రస్తుత పేరు కల్వర్ మాక్స్ ఎంటర్‌టైన్‌మెంట్) టర్మినేషన్ నోటీసు జారీచేసింది విలీన ఒప్పందంలోని నిబంధనల్ని ఉల్లంఘించినందుకు 90 మిలియన్ డాలర్ల (రూ.747 కోట్లు) బ్రేక్‌అప్ ఫీజు చెల్లించాలంటూ ఆ నోటీసులో జీ గ్రూప్‌ను డిమాం డ్ చేసింది. ఈ డీల్ పూర్తయితే 70కిపైగా టీవీ చానళ్లు, రెండు బాలీవుడ్ స్టూడియోలు, నెట్‌ఫ్లిక్స్, అమెజాన్‌తో పోటీపడే అపారమైన ఫిల్మ్ లైబ్రరీతో కూడిన పెద్ద వినోద దిగ్గజం ఏర్పడేది. విలీనానికి ఎన్సీఎల్టీ, సీసీఐ, స్టాక్ ఎక్స్చేంజీలు, రుణదాతలు, షేర్‌హోల్డర్ల నుంచి వివిధ నియంత్రణా పరమైన అనుమతులు కూడా ఇప్పటికే వచ్చాయి. 2021 డిసెంబర్ 22న ప్రకటించిన ఒప్పందం ప్రకారం విలీనం రెండేండ్లలోపు పూర్తికావాల్సి ఉంది. ఆ గడువు ముగిసిన తర్వాత మరో నెల పొడిగించారు. ఈ జనవరి 21తో గడువు ముగిసినప్పటికీ ఒప్పందంలోని షరతులు అమలుకాకపోవడం నిరుత్సాహకరమని సోనీ తెలిపింది. ఇండియాలో తమ ఉనికిని పెంచుకోవడానికి కట్టుబడి ఉన్నట్టు జపాన్‌కు చెందిన సోనీ గ్రూప్ కార్పొరేషన్ ప్రకటించింది.

లీగల్ చర్యలు చేపడతాం:జీ

విలీన ఒప్పందాన్ని రద్దుచేసుకున్నందున ఏర్పడిన పరిణామాల నుంచి తమ భాగస్వాముల దీర్ఘకాలిక ప్రయోజనాల్ని సంరక్షించడానికి తగిన లీగల్ చర్యల్ని చేపడతామని జీ ఎంటర్‌టైన్‌మెంట్ స్టాక్ ఎక్స్చేంజీలకు తెలిపింది. విలీన ఒప్పందం అమలుకోసం అవసరమైనవన్నీ చేశామని, సోనీ చేసిన ఆరోపణల్ని తిరస్కరిస్తున్నామని వివరించింది. డీల్ రద్దుతో ఇండస్ట్రీస్‌కు చెందిన ఎంటర్‌టైన్‌మెంట్ మీడియా లేదా వాల్ట్ డిస్నీతో విలీన అవకాశాల్ని జీ అన్వేషించాల్సి ఉంటుందన్న అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. అలాగే జీకి ప్రాంతీయ భాషల్లో ఉన్న అపారమైన కంటెంట్, డజన్లకొద్దీ టీవీ చానళ్ల నుంచి సోనీకి ఇక ప్రయోజనం లేనందున, ఈ జపాన్ సంస్థ సైతం భారత్ కార్యకలాపాలపై కొత్త వ్యూహాన్ని రూపొందించుకోవాల్సి ఉంటుంది.

రిస్క్‌లో క్రికెట్ ప్రసార హక్కులు

కొన్ని క్రికెట్ కప్ ఈవెంట్లను టీవీలో ప్రసారం చేసేందుకు డిస్నీ స్టార్‌తో జీ నాలుగేండ్ల ఒప్పందాన్ని కుదుర్చుకుంది. ఈ ఒప్పంద సమయంలో 1.32–1.44 బిలియన్ డాలర్ల మేర (రూ.12,000 కోట్ల వరకూ) డిస్నీకి జీ చెల్లించాల్సి ఉంటుంది. తాజాగా విలీన ఒప్పందం రద్దుకావడంతో ఈ క్రికెట్ ప్రసార హక్కుల్ని జీ వదులుకునే రిస్క్ ఏర్పడిందని విశ్లేషకులు అంటున్నారు. జీ వద్ద ప్రస్తుతం నగదు నిల్వలు రూ. 600 కోట్ల మేరకే ఉన్నందున, ఈ చెల్లింపుల్ని చేయలేదని చెపుతున్నారు. వాస్తవానికి విలీన సంస్థలో రూ.15,000 కోట్లకుపైగా పెట్టుబడి చేసేందుకు సోనీ ప్రతిపాదించింది.

పునీత్ గోయెంకా వివాదమే కారణం

సోనీ ఒప్పందాన్ని రద్దు చేసుకోవడానికి విలీన సంస్థకు నాయకత్వం వహించేవారిపై ఏర్పడిన వివాదమే కారణమయ్యింది. ప్రస్తుత జీ చీఫ్ ఎగ్జిక్యూటివ్ పునీత్ గోయెంకా విలీన కంపెనీ నుంచి వైదొలగాలంటూ సోనీ చేస్తున్న డిమాండ్‌ను జీ ఎంటర్‌టైన్‌మెంట్ తోసిపుచ్చుతున్నది. పునీత్ మార్కెట్లో ఫ్రాడ్స్‌కు పాల్పడ్డాయంటూ వచ్చిన ఆరోపణలపై మార్కెట్ రెగ్యులేటర్ సెబీ దర్యాప్తు జరుపుతున్న నేపథ్యంలో విలీన కంపెనీ నుంచి దూరంపెట్టాలంటూ సోనీ డిమాండ్ చేస్తున్నది. ఒప్పందం ప్రకారం విలీన సంస్థలో సోనీకి 50.86 శాతం, గోయెంకా కుటుంబానికి 3.99 శాతం వాటా ఉంటుంది. కంపెనీ నుంచి నిధులు మళ్లించారన్న ఆరోపణలతో గోయెంకా ఏ లిస్టెడ్ కంపెనీలోనూ డైరెక్టర్‌గా కొనసాగరాదంటూ గతంలో సెబీ నిషేధం విధించగా, ఈ ఉత్తర్వులపై అప్పిలేట్ ట్రిబ్యునల్ స్టే ఇచ్చింది.

# కాలయాపనకే కమిటీలు

**అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోనే ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పిస్తామని చెప్పిన బీజేపీ.. ప్రభుత్వం ఏర్పడి పదేండ్లు పూర్తవుతున్నా ఎన్నికల హామీని అమలు చేయకుండా చోద్యం చూస్తున్నది. దళిత వ్యతిరేక పార్టీగా పేరొందిన బీజేపీ తన వైఖరికి కొనసాగింపుగానే ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత అంశాన్ని విస్మరించింది. ఎస్సీ వర్గీకరణ అంశాన్ని ఎన్నికల హామీగానే మిగిల్చి.. ఎస్సీ వర్గీకరణ ఉద్యమాన్ని నీరుగారుస్తున్నది.తెలంగాణ తొలి సీఎం కేసీఆర్ ఎస్సీ వర్గీకరణకు మద్దతుగా గతంలో అసెంబ్లీ వేదికగా ఏకగ్రీవ తీర్మానం చేశారు. దాన్ని కేంద్రానికి పంపించి 10 ఏండ్లు పూర్తికావస్తున్నాయి. అయినప్పటికీ కేంద్రంలోని బీజేపీ సర్కార్ ఆ అంశాన్ని పరిశీలించకపోవడం శోచనీయం. ఎన్నికల సమయంలో మాదిగల ఓట్ల కోసం బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు వర్గీకరణ అంశాన్ని తాత్కాలికంగా తెరమీదకు తీసుకొచ్చి లబ్ధిపొందుతున్నాయే కానీ, అమలుపై మాత్రం శ్రద్ధ చూపడం లేదు. పార్లమెంట్‌లో ఎస్సీ వర్గీకరణ బిల్లుకు చట్టబద్ధత కల్పించకుండా గతంలో కాంగ్రెస్..ఇప్పుడు బీజేపీ మాదిగలను మోసం చేస్తూ ఎస్సీ కులాల మధ్య మరింత దూరం పెంచేందుకు ఆజ్యం పోస్తున్నాయి. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో లబ్ధి కోసమే ఎస్సీ వర్గీకరణపై కేంద్ర క్యాబినెట్ కార్యదర్శి రాజీవ్ గౌబా నేతృత్వంలో ఉన్నత స్థాయి కమిటీని కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసింది. గతంలో కాంగ్రెస్ చేసినట్టుగానే.. ఇప్పుడు బీజేపీ కూడా కమిటీలతో కాలయాపన చేస్తున్నది. గతంలోనూ జస్టిస్ రామచంద్రరాజు కమిషన్, ఉషా మెహ్రా కమిషన్ ఏర్పాటైన విషయం తెలిసిందే. వర్గీకరణపై బీజేపీకి చిత్తశుద్ధి ఉంటే ఈ రెండు కమిటీల నివేదికల ఆధారంగా వర్గీకరణ చేపట్టవచ్చు కానీ, మోదీ ప్రభుత్వం అలా చేయడం లేదు.**

జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు అమలు చేయాలని భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ అనేక సందర్భాల్లో చెప్పారు. కానీ, కేంద్రంలో ఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినా దాన్ని విస్మరిస్తూ రాజ్యాంగ స్ఫూర్తికి విఘాతం కలిగిస్తున్నాయి. ఎస్సీల్లో విద్య, ఉద్యోగ, రాజకీయ, ఆర్థిక పరంగా వెనుకబడి ఉన్న మాదిగ కులం ఇతరులతో పోలిస్తే సమాన అవకాశాలు పొందలేకపోతున్నది. అందుకోసమే మాదిగల అభ్యున్నతే లక్ష్యంగా మాదిగ ఉద్యమం ప్రారంభమైంది.ఎన్నో ఏండ్ల ఉద్యమ ఫలితంగా ఎస్సీ వర్గీకరణ ఫలాలు జనాభా దామాషా ప్రకారం పొందుతున్న సమయంలో సుప్రీంకోర్టు కొన్ని సాంకేతిక సమస్యలను ప్రస్తావిస్తూ ఉమ్మడి రాష్ట్రంలో తెచ్చిన ఎస్సీ వర్గీకరణను కొట్టివేసింది. దీంతో వర్గీకరణ అంశం మళ్లీ మొదటికి వచ్చింది. 26 ఏండ్లుగా నలిగిపోతున్న ఈ అంశం తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత మళ్లీ తెరమీదకు వచ్చింది. తెలంగాణలో మొత్తం జనాభాలో ఎస్సీలు దాదాపు 16 శాతం ఉంటారు. వీరిలో 65-70 శాతం మంది మాదిగలే. ఇప్పటి జనాభా ప్రకారం శాస్త్రీయ పద్ధతిలో ఎస్సీ వర్గీకరణ జరగకపోతే తెలంగాణలోని మాదిగలకు తీవ్ర నష్టం జరుగుతుంది. తెలంగాణలో మాదిగలు 12 శాతం ఉంటారు. కాబట్టి వారి జనాభా తగినట్టుగా రిజర్వేషన్లు ఉండాలి. అప్పుడే సామాజిక న్యాయం జరుగుతుంది.కేంద్ర ప్రభుత్వం నియమించిన కమిటీ లోపభూయిష్టంగా ఉన్నది. ఎందుకంటే ఈ కమిటీ.. ఏ అంశాలను పరిగణనలోకి తీసుకోవాలో, ఎప్పటిలోపు నివేదిక ఇవ్వాలో స్పష్టత లేదు. తెలంగాణలో మాదిగల న్యాయమైన డిమాండ్‌ను గుర్తించిన ప్రథమ ముఖ్యమంత్రి కేసీఆర్ 2014 నవంబర్‌లో నాటి శాసనసభలో ఎస్సీ వర్గీకరణను సమర్థిస్తూ పార్లమెంట్‌లో చట్ట సవరణ చేయాలని కోరుతూ ఏకగ్రీవంగా తీర్మానం చేసి కేంద్రానికి పంపించారు. అప్పటి నుంచి వర్గీకరణ పట్ల తమ సానుకూలతను ప్రదర్శిస్తూనే ఉన్నారు.ఎస్సీ వర్గీకరణ పట్ల కేసీఆర్‌కు సంపూర్ణ అవగాహన ఉన్నది. ఉమ్మడి రాష్ట్రంలో ఆనాటి ప్రభుత్వం వర్గీకరణపై ఏర్పాటు చేసిన క్యాబినెట్ సబ్ కమిటీలో ఆయన సభ్యులుగా ఉన్నారు. జనాభా ప్రతిపాదికన రిజర్వేషన్లు అమలు చేయాలని ఆ కమిటీ అభిప్రాయపడింది. అసెంబ్లీలో వర్గీకరణపై తీర్మానం చేసిన తర్వాత కేసీఆర్, ఆనాటి ఉపముఖ్యమంత్రి కడియం శ్రీహరి 2016లో ప్రధాని నరేంద్ర మోదీని కలిసి ఎస్సీ వర్గీకరణపై పార్లమెంట్‌లో చట్టం చేయాలని కోరారు. ఉషా మెహ్రా కమిషన్ సిఫారసులను అమలు చేయాలని విన్నవించారు. వర్గీకరణ సమస్యను త్వరగా పరిష్కరించాలని కేంద్రానికి అనేకమార్లు తెలంగాణ ప్రభుత్వం తరఫున లేఖలు కూడా రాశారు. గత రాష్ట్ర ప్రభుత్వ విన్నపాలను కేంద్రం బుట్టదాఖలు చేసింది.కేసీఆర్ మరొక అడుగు ముందుకేసి ఎస్సీ వర్గీకరణకు సంబంధించి రాష్ట్రంలోని అన్ని రాజకీయ పార్టీల( అఖిలపక్షం)కు అపాయింట్‌మెంట్ కావాలని ప్రధాని మోదీని కోరగా.. 2017 ఫిబ్రవరి 6న అపాయింట్‌మెంట్ ఇచ్చినట్టే ఇచ్చి రద్దు చేశారు. హైదరాబాద్‌లో జరిగిన గ్లోబల్ ఎంటర్‌ప్రెన్యూర్ సమ్మిట్‌కు, మెట్రోరైల్ ప్రారంభోత్సవానికి ప్రధాని నరేంద్ర మోదీ వచ్చినప్పుడు కూడా అఖిలపక్షానికి సమయం ఇవ్వాలని కేసీఆర్ కోరారు. కానీ, ప్రధాని మోదీ తక్కువ సమయం ఉన్నదని చెప్తూ, కుదరదని తెగేసి చెప్పారు. ఈ విధంగా కేంద్రం వర్గీకరణతో దోబూచులాడుతున్నది. వర్గీకరణ పట్ల చిత్తశుద్ధితో ఉన్న కేసీఆర్ సర్కార్‌కు ఎక్కడ మంచి పేరు వస్తుందోనని భావించి మాదిగ సమాజానికి బీజేపీ సర్కారు ద్రోహం చేసింది. 'వర్గీకరణను చేస్తాం' అని గల్లీ బీజేపీ నాయకులు, 'చేయడం కుదరదు' అని ఢిల్లీ నాయకులు మాట్లాడుతూ గందరగోళం సృష్టించారు. దీన్నిబట్టి వర్గీకరణ



పట్ల బీజేపీ చిత్తశుద్ధి ఏపాటిదో యావత్ సమాజానికి అవగతం అవుతున్నది.ఎస్సీ వర్గీకరణ అంశాన్ని నాటి కాంగ్రెస్, నేటి బీజేపీ ఓటు బ్యాంకు రాజకీయం కోసం వాడుకోగా.. బీఆర్ఎస్ ప్రభుత్వం మాత్రం వర్గీకరణకు అనుకూలంగా అసెంబ్లీలో తీర్మానం చేసి తన చిత్తశుద్ధిని చాటుకోవటమే కాక నేటికీ సానుకూలంగా ఉన్నది. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ కూడా అవకాశం వచ్చినప్పుడల్లా వర్గీకరణ అంశాన్ని బలపరుస్తూ మాదిగలకు భరోసానిస్తున్నారు. అయినా కేంద్రంలోని బీజేపీ సర్కారులో చలనం రావడం లేదు. బీజేపీ ప్రభుత్వం మాదిగల పట్ల తమ వైఖరిని మార్చుకొని వచ్చే పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలి. లేకపోతే మాదిగల ముందు దోషిగా నిలబడకతప్పదు.

# సాగుకు చేదోడు అందించాలి



**ఓ పంట చేతికందింది, మరో పంటకు ఉరకలేసే రోజుల్లో సంక్రాంతి పండుగ వస్తుంది. కానీ, ఈసారి పండుగ రోజులు రైతన్నకు అదురుపాటుతోనే గడిచాయి. ఓ వైపు వర్షాభావ పరిస్థితులు ఆందోళన కలిగిస్తున్నాయి. మరోవైపు కొత్తపంటకు నీళ్లివ్వలేమని కాంగ్రెస్ సర్కారు చేతులెత్తేస్తున్నది. దాంతో క్రాప్ హాలిడే అనే మాట తరచుగా చెవులపడుతున్నది. కాళేశ్వరం ఎత్తిపోతల ప్రాజెక్టు రాకతో ఆయకట్టు పెరిగిన మన రాష్ట్రంలో ఈ పరిస్థితి తలెత్తడం ఆందోళనకరం. రాష్ట్ర ప్రయోజనాల దృష్ట్యా అంత మంచి విషయం కాదు.కాళేశ్వరం ప్రాజెక్టుతో ఒక్క ఎకరాకు నీళ్లు రావని అడ్డగోలుగా మాట్లాడిన కాంగ్రెస్ ఇప్పుడు అదే ప్రాజెక్టు బరాజ్‌లలో నీళ్లు లేవనే కారణంతో సాగునీరు విడుదల చేయలేమని అంటున్నది. రైతులు అర్థం చేసుకోవాలని నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి నిస్సహాయత వ్యక్తం చేయడం గమనార్హం. ఇప్పటికే ప్రతిపాదించిన ఆయకట్టుకూ నీరివ్వలేమని అంటున్నారు. ఇది గోదావరి నీటి సంగతి. ఇక కృష్ణా బేసిన్‌లోనూ ప్రమాదఘంటికలు మోగుతున్నాయి. ఈ ఏడాది కృష్ణాకు ఆశించిన స్థాయిలో వరద రాలేదు. ఎగువన జూరాల మినహాయిస్తే దిగువన శ్రీశైలం, నాగార్జున సాగర్‌లలో నీరు లేదు. కర్ణాటకను అడిగి నీటిని తెప్పిస్తామని అంటున్నారు. కానీ, అక్కడా ప్రాజెక్టుల్లో నీరు అంతంతమాత్రంగానే ఉన్నట్టు వార్తలు వస్తున్నాయి. ప్రభుత్వం సకాలంలో మేలుకొని స్పందించాలి.**

ఇది సాకులు వెతికే సమయం కాదు. నెపం ఎవరి మీదనో, దేనిమీదనో తోసి పబ్బం గడుపుకొనే సమయం అసలేకాదు. సత్వరమే నీటి సరఫరాకు పటిష్టమైన చర్యలు చేపట్టి రైతన్నకు, ప్రజలకు భరోసా కల్పించాల్సిన తరుణమిది. స్వరాష్ట్ర సాధన తర్వాత పంట విస్తీర్ణం పెరిగింది. దిగుబడి ఇబ్బడి ముబ్బడి అయ్యింది. ఉచిత కరెంటు, దండిగా సాగునీరు, రైతుబంధు, రైతుబీమా వంటి మన వ్యవసాయ విధానాలు దేశానికే ఆదర్శంగా నిలిచిన సంగతి తెలిసిందే. వరి దిగుబడిలో పంజాబ్‌ను మన తెలంగాణ అధిగమించింది. అలాంటిది ఇప్పుడు కాంగ్రెస్ హయాంలో వ్యవసాయం ప్రతిష్టంభన ఎదుర్కొంటున్నది.తెలంగాణ ప్రథమ ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో బాగుపడిన సాగు మళ్లీ ఆగమాగమైపోతున్నట్టు కనిపిస్తున్నది. సాగునీరు ఇవ్వలేమంటున్నారు. కరెంటుకూ కోతలు తప్పడం లేదు. ఈ పరిస్థితి ఎక్కువ కాలం కొనసాగడం మంచిదికాదు. ప్రభుత్వం బరాజ్‌ల మరమ్మత్తులపై ప్రత్యేక దృష్టి సారించి సాగునీటి పారుదల మెరుగుపర్చేందుకు నడుం బిగించాలి. కరెంటు ఉత్పత్తిని, కొనుగోలును తగిన రీతిలో సమన్వయపర్చుకుని సరఫరాను సరిదిద్దాలి. మేలురకం విత్తనాలు, నాణ్యమైన ఎరువులు తగినంతగా రైతులకు అందుబాటులో ఉంచాలి. అంతకంటే ముందుగా పంట పెట్టుబడి సాయం రైతుబంధు, రుణమాఫీ గురించి కూడా ఆలోచించాలి. అన్నదాతకు అన్నివిధాలా అండగా నిలవడం ప్రభుత్వ తక్షణ కర్తవ్యం.

# అధికార మదపు మాటలు


**'కేటీఆర్ డ్యూప్లికేట్ నేను ఒరిజినల్' దావోస్ పర్యటనలో విలేకరి అడిగిన ఓ ప్రశ్నకు సీఎం రేవంత్‌రెడ్డి సమాధానం.'రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ నిశాన లేకుండా 100 మీటర్ల గోతి తీసి పాతిపెడుతా' లండన్ పర్యటనలో భాగంగా టీడీపీ సానుభూతి పరులు ఏర్పాటుచేసిన ఓ సమావేశంలో సీఎం చేసిన వ్యాఖ్యలు ఇవి.తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నేటికి 48 రోజులు అవుతున్నది. నూతనంగా ఏర్పడిన ప్రభుత్వం 'వరల్డ్ ఎకనామిక్ ఫోరం' లాంటి ఓ అంతర్జాతీయ వేదికపై రాష్ట్రంలో ఉన్న వనరులను చూపించి అంతర్జాతీయ పెట్టుబడులను ఆహ్వానించాలి. కానీ సీఎం హెూదాలో పాల్గొన్న ఒక వ్యక్తి 'కేటీఆర్ డ్యూప్లికేట్.. నేనే ఒరిజినల్' అని తనకు తానే ప్రకటించుకోవడం నిజంగా అనైతికం. కేసీఆర్ స్థాపించిన బీఆర్ఎస్ గుర్తును 100 మీటర్ల లోతులో బొంద పెడుతానని ఆ వేదికపై విర్రవీగితే తెలంగాణ రాష్ట్రానికి పెట్టుబడులు వస్తాయా? అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. అంతర్జాతీయ వేదికలపై గతంలో ఏ ముఖ్యమంత్రి కూడా ఇంత నీచంగా మాట్లాడిన సందర్భాలు లేవు.ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనే లక్ష్యంగా.. 'కేసీఆర్ సచ్చుడో.. తెలంగాణ వచ్చుడో' అనే నినాదంతో స్థాపించిన తెలంగాణ రాష్ట్ర సమితిని భూ స్థాపితం చేస్తానని శపథం చేసిన రేవంత్‌రెడ్డి గురువు చంద్రబాబు పార్టీ తెలంగాణలో భూ స్థాపితమైంది. ఆ తర్వాత వచ్చిన వైఎస్ రాజశేఖర్ రెడ్డి టీఆర్ఎస్‌ను శాశ్వతంగా తుడిచేస్తానని శపథం చేశారు. చివరికి ఏమైందో ప్రజలకు తెలుసు. ఆ తర్వాత రోశయ్య, కిరణ్ కుమార్‌రెడ్డి కూడా రేవంత్ కంటే ఎక్కువే మాట్లాడారు. కానీ వాళ్లు ఈ రోజు ఎక్కడున్నారో నా కంటే రేవంత్‌కే ఎక్కువ తెలుసు. రేపు రేవంత్ పరిస్థితి ఏమిటనేది కాలమే నిర్ణయిస్తుంది. కానీ, అధికారం వచ్చిన నెలన్నర రోజులకే కండ్లు అందలమెక్కితే ఎలా?**

రేవంత్‌రెడ్డీమీరొక విషయం గుర్తుంచుకోవాలి. కేసీఆర్‌ను, కేసీఆర్ పార్టీని 100 మీటర్ల లోతులో పాతి పెట్టాలని చూడటమంటే.. కేసీఆర్ పదేండ్లలో నిర్మించిన తెలంగాణ భవిష్యత్తును మీరు వందేండ్లు వెనక్కి తీసుకువెళ్లడమే అవుతుంది. ఎందుకంటే.. పరాయి పాలకుల చేతిలో అచేతనంగా మారిన తెలంగాణకు ఊపిరిపోసి సీమాంధ్రుల వద్ద బానిసలుగా ఉన్న మీకు స్వపరిపాలన రుచి చూపించింది కేసీఆరే అనే విషయం మరిచిపోకండి. మీరు రాదన్న తెలంగాణను తెచ్చినందుకా బీఆర్ఎస్‌ను 100 మీటర్ల లోతులో పాతిపెట్టేది?తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ చీకట్లను పారదోలి 24 గంటలు దేదీప్యమానంగా మార్చారు. మీరు, మీ గురువు దండుగన్న వ్యవసాయాన్ని కేసీఆర్ పండుగ చేశారు. పశువులకు గడ్డి లేని తెలంగాణను దేశానికి అన్నం పెట్టే అన్నపూర్ణగా మార్చారు. తాగునీరు లేని తెలంగాణలో గడపకు గడపకు గోదావరి నీటిని మళ్లించారు. తెలంగాణను ఫ్లోరోసిస్ ఫ్రీగా మార్చారు. రాష్ట్ర రైతులకు కాళేశ్వరం జలాలను హక్కుగా మార్చారు. హరితహారంతో ఆకుపచ్చని తెలంగాణను ఆవిష్కరించారు. మత కలహాలకు నిలయమైన హైదరాబాద్‌లో అంతర్జాతీయ ప్రమాణాలతో కమాండ్ కంట్రోల్ సెంటర్‌ను నిర్మించి తెలంగాణను శాంతిభద్రతలకు నిలయంగా, విశ్వనగరంగా మార్చారు. హైదరాబాద్ మెడలో హారం వలే ఔటర్ రింగు రోడ్డును పూర్తి చేశారు. పల్లె పల్లెకు పక్కా సడాక్‌లు నిర్మించారు. మెట్రోను పూర్తిచేసి ప్రజా రవాణాను మెరుగుపర్చారు. ఉస్మానియా, కాకతీయ యూనివర్సిటీలకు తోడుగా హార్టికల్చర్ యూనివర్సిటీ, ఫారెస్ట్ యూనివర్సిటీలతో పాటు జిల్లాకో యూనివర్సిటీని ఏర్పాటుచేశారు.గత పదేండ్లలో ప్రజలకు ఇంటిగ్రేటెడ్ మార్కెట్లు అందుబాటులోకి వచ్చాయి. ప్రతి పల్లెలో మత్స్య విప్లవం వచ్చింది. ప్రతి నియోజకవర్గానికి ఓ గురుకులం వచ్చింది. రాష్ట్ర ఆదాయ పరిమితి పెరిగింది. రూపాయికే నల్లా వచ్చింది. ప్రభుత్వమే ధాన్యం కొన్నది. సకాలంలో ఎరువులు అందినయి. విత్తన కల్తీపై పీడీ చట్టం, రామగుండం ఫర్టిలైజర్స్ పునరుద్ధరణతో పాటు రాష్ట్రంలోని సబ్బండ జాతుల సంక్షేమం, పదేండ్ల తెలంగాణ దేశంలోనే ప్రథమ స్థానంలో పరిఢవిల్లుతున్నది. వీటన్నింటికి కారణం తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ కాదా? ఆయన ప్రత్యేక తెలంగాణ కోసం స్థాపించిన టీఆర్ఎస్ పార్టీ కాదా? ఇవన్నీ మర్చిపోయి మీరు బీఆర్ఎస్‌ను 100 మీటర్ల లోతులో బొంద పెడుతామంటే ప్రజలు చూస్తూ ఊరుకోరనే విషయాన్ని తెలుసుకోవాలి.పెట్టుబడులను రాబట్టేందుకు దావోస్, లండన్ వెళ్లిన మీరు సాధించిన ప్రతి పైసా పెట్టుబడి కూడా కేసీఆర్ అమల్లోకి తీసుకువచ్చిన టీఎస్-ఐపాస్ కరప్షన్ ఫ్రీ అనుమతుల పేరు చెప్పి సాధించినవే అనే విషయాన్ని మరువద్దు. దావోస్‌లో సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడిన ఇంగ్లీష్ భాషపై సోషల్ మీడియాలో కొందరు అవహేళన చేస్తున్నారు. ముఖ్యమంత్రికి భాషలతో పనేముందని రేవంత్‌కు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు వత్తాసు పలుకుతున్నారు. అయితే అలాంటివాళ్లు బానిసత్వం నుంచి విముక్తి పొందితే వాస్తవాలు బోధపడుతాయి. చిన్న ప్రభుత్వ ఉద్యోగానికి దరఖాస్తు చేయాలంటే అనేక రకాల అర్హతలు, స్కిల్స్ ఉండాలని నిర్ణయించే సీఎంకు భాషపై పట్టు తప్పకుండా ఉండాల్సిందే.సుపరిపాలన అందించేందుకు భాష అవసరం లేదేమో కానీ, సుసంపన్న దేశాలను ఒప్పించి, మెప్పించి తెలంగాణకు పెట్టుబడులను తీసుకురావాలంటే కచ్చితంగా భాషపై పట్టు ఉండాల్సిందే. చివరగా%ౄ% కేసీఆర్ పేరులోనే ఒక తెలియని రణం ఉన్నది. ఒక సమర నినాదం ఉన్నది. తెలంగాణ అనే పదానికి సంపూర్ణ సార్థకతను సమకూర్చిన యోధుడు కేసీఆర్. ఆయనపై, ఆయన స్థాపించిన పార్టీపై అవాకులు, చెవాకులు పేలితే తెలంగాణ సమాజం చూస్తూ కూర్చోదు. సమరశంఖం పూరిస్తుందనే విషయాన్ని సీఎం రేవంత్ రెడ్డి తెలుసుకోవాలి. అది ఆయనకే మంచిది.

# అయోధ్య తవ్వకాల్లో అరుదైన చరిత్ర

అది 2003 మే నెల. నేను ఔట్‌లుక్‌లో జర్నలిస్ట్‌గా పనిచేస్తున్న రోజులవి. ఫైజాబాద్ (ప్రస్తుత అయోధ్య)కు చెందిన ఓ బంధువు నుంచి ఫోన్ వచ్చింది. 'వివాదాస్పద బాబ్రీ మసీదు ప్రాంగణంలో ఏఎస్ఐ నేతృత్వంలో తవ్వకాలు జరుగుతున్నాయి. ఆ తవ్వకాల్లో ఏం బయటపడుతున్నదో మీకు తెలుసుకోవాలని ఉందా?' అని ఆయన అడిగారు. వెంటనే యాజమా న్యంతో మాట్లాడి లక్నోకు బయల్దేరాను. అక్కడినుంచి అయోధ్యకు చేరుకున్నా.బాబ్రీ మసీదు నిర్మించకముందు వివాదాస్పద ప్రాంగణంలో రామమందిరానికి సంబంధించిన ఆనవాళ్లున్నా యో? లేదో తేల్చాలని అలహాబాద్ హైకోర్టు అదే ఏడాది మార్చిలో ఏఎస్ఐను ఆదేశించింది. అప్పటినుంచి అక్కడ తవ్వకాలు జరుగుతున్నాయి. అక్కడ ఫొటోలు తీయడం నిషిద్ధం. అందుకే కెమెరా ఉండే ఫోన్‌తో చిత్రీకరించాలనుకున్నా. అప్పట్లో అది చాలా ఖరీదు. భద్రతా సిబ్బంది క్షుణ్ణంగా తనిఖీ చేస్తున్నారు. ఫోన్ లోపలికి తీసుకెళ్లేందుకు వీలుకాలేదు. తవ్వకాలు జరుగుతున్న ప్రాంతాన్ని ఏఎస్ఐ 4 %ఇ% 4 మీటర్ల ఉండే కందకాలుగా విభజించింది. రెండు కందకాల మధ్య ఒక మీటరు దూరం ఉన్నది.

అక్కడేం జరుగుతున్నదో ప్రజలకు తెలియనివ్వడం లేదు. పర్యవేక్షకులు ప్రత్యేకమైన ద్వారం నుంచి లోపలికి వెళ్తున్నారు. రామ్ లల్లాను చూసేందుకు వెళ్తున్న భక్తుల కోసం తవ్వకాలు జరుగుతున్న ప్రాంతం మధ్యలో నుంచి ప్రత్యేక కారిడార్‌ను ఏర్పాటుచేశారు. చుట్టుపక్కల ఏం జరుగుతున్నదో భక్తులకు తెలియకుండా పై నుంచి కింది వరకు ఇనుప గ్రిల్స్‌తో పాటు పరదాలు కట్టారు. భక్తులతో పాటు నేనూ లోపలికి వెళ్లాను. ఆ కారిడార్‌లో నిలబడి పరదాల వెనుక ఏం జరుగుతున్నదోనని గమనిస్తున్నాను. '245, 175, 160'.. అంటూ కూలీలు అరుస్తున్నారు. ఏం జరుగుతున్నదో తెలుసుకోవాలన్న కుతూహలం మరింత ఎక్కువైంది. రెండు పరదాలను కలుపుతున్న కుట్లను విప్పదీశాను. ఆ సమయంలో నన్ను పోలీసులు చూస్తే కచ్చితంగా అరెస్టు చేస్తారని నాకు తెలుసు. నా గుండె వేగంగా కొట్టుకుంటున్నది. అయినప్పటికీ నేను చేస్తున్న పని ఆపలేదు. కోట్ల మంది భారతీయుల ఆశలు, శతాబ్దాలుగా దాగి ఉన్న రహస్యాన్ని ఛేదించేందుకు అక్కడివారంతా ప్రయత్నిస్తున్నారు. పోలీసులు ఎప్పుడు వచ్చేస్తారో తెలియడం లేదు. ఒకటి, రెండు నిమిషాలకు మించి సమయం లేదని మాత్రం తెలుస్తున్నది. అయినా ఆ టన్నెల్‌లో సుమారు గంట పాటు ఉన్నాను. ఎవరూ చూడనప్పుడు పరదాల వెనుక నుంచి చూస్తున్నా. కొద్దిసేపటికి పురాతన కాలం నాటి మెట్లను వాళ్లు వెలికితీశారు. నల్లటి రంగులతో ఉన్న చాలాపెద్ద గోళాకారం లాంటి ఆకృతి కనబడ్డది. దాన్ని గమనిస్తే గతంలో అక్కడ యజ్ఞయాగాదులు చేసినట్టనిపించింది. బాబ్రీ మసీదు కింద మసీదును మించిన ఓ నిర్మాణం ఉందనడం లో సందేహం లేదని నాకర్థమైంది. కానీ, అది గుడినా? ప్యాలెసా? అనేది కచ్చితంగా చెప్పలేను. అక్కడ మాత్రం ఏదో నిర్మాణం ఉందని గట్టిగా చెప్పగలను.తర్వాతి రోజు ఉదయాన్నే కొంతమంది స్థానికులను కలిశా. రామమందిరం స్కేల్ మోడల్‌నూ చూశాను. జనవరి 22న



ఆవిష్కరించనున్న ఆలయానికి భిన్నంగా ఉందది. చెక్కిన రాతిస్తంభాలు, రాతి పలకలు తదితర నిర్మాణ సామగ్రి ఉన్న యార్డును సందర్శించాను. 'అనుమతి వస్తే రేయింబవళ్లు కష్టపడి ఆలయం నిర్మిస్తామని' కొంతమంది యువకులు నాతో చెప్పారు. 'అయోధ్యను కొంతమంది పవిత్రస్థలంగానే చూస్తారు. కానీ, ఇది యోధుల నగరం. లక్ష్మణ్ ఖిల్లా, హనుమాన్ గఢీ, చోటీ చావ్నీ తదితర ప్రదేశాలు ఇక్కడే ఉన్నాయి. క్షత్రియ ధర్మం ఇక్కడే ఉన్నది' అని ఒకతను నాతో చెప్పారు.ఆ తర్వాత 1949లో రామ్ లల్లాను బాబ్రీ మసీదు సెంట్రల్ డోమ్ కింద ప్రతిష్ఠించిన వారిలో ఒకరిగా చెప్పుకుంటున్న వ్యక్తిని కలిశా. ఈ ఘటన తర్వాత వివాదాస్పద ప్రాంగణాన్ని మూసివేశారు. అనంతరం షా బానో ఉదంతం జరిగాక.. హిందువుల మనోభావాలను శాంతింపజేసేందుకు రాజీవ్‌గాంధీ హయాంలో గేట్లు తెరిచారు.చరిత్రకారులు, న్యాయవాదులు, పర్యవేక్షకులను కలిశా. వారి సాయంతో అక్కడ ఉండే నిర్మాణానికి సంబంధించిన రఫ్ మ్యాప్‌ను తయారుచేశాను. దాన్ని ప్రచురించగా అది సంచలనంగా మారింది. ఆ తర్వాత జాతీయ మీడియాతో పాటు యూపీ మీడియా కూడా ఏఎస్ఐ కార్యకలాపాలను ప్రచురించాయి. నేను రాసినదంతా స్థానిక జర్నలిస్టులకు తెలిసిందే. కానీ, ఆ విషయాలను వారు పట్టించుకోలేదు. స్థానికంగా తెలిసిన విషయాన్నే జాతీయస్థాయిలో నేను వెలుగులోకి తీసుకువచ్చా. బాబ్రీ మసీదు కింద ఉన్నది గుడేనని నేను ఎన్నడూ చెప్పలేదు. కానీ, నేను రాసిన ప్రతి అక్షరం నిజమేనని.. ఆరు నెలల తర్వాత ఏఎస్ఐ విడుదల చేసిన నివేదికలో తేలింది.పెద్ద పెద్ద కందకాలు, పదుల సంఖ్యలో పర్యవేక్షకులు, పోలీసుల పహారాలో వందలాది కూలీలుచేతిలో పలుగు, పార పట్టుకొని తవ్వుతున్నారు. ఏ చిన్న వస్తువు దొరికినా దాన్ని భద్రపరుస్తున్నారు. ఫొటోలు, వీడియోలు తీస్తున్నారు. 'ఆర్కియలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా (ఏఎస్ఐ)' బృందం, పర్యవేక్షకులు, న్యాయవాదులను మాత్రమే అనుమతిస్తున్నారు. అది కూడా అలహాబాద్ హైకోర్టు జారీచేసిన పాసులుంటేనే. ఇదంతా ఏమిటనుకుంటున్నారా? నేడు అయోధ్య రామమందిరం నిర్మితమైన ప్రాంగణంలో.. ఒకప్పుడు ఏఎస్ఐ తవ్వకాలు జరిపిన నాటి జ్ఞాపకం.

# సమీక్షకు ఐదు లక్ష్యాలు

అసెంబ్లీ ఎన్నికల ఫలితాలపై బీఆర్ఎస్ పార్టీ జరుపుతున్న వరుస సమీక్షలకు అయిదు లక్ష్యాలున్నట్టు కనిపిస్తున్నది. అవి, ఓటమికి గల కారణాల అన్వేషణ, అందులో భాగంగా పార్టీ లోపాలను, పరిపాలనా లోపాలను కనుగొనటం. వాటిని సరిదిద్దుకోగలమని పదే పదే ప్రకటించటం ద్వారా పార్టీ శ్రేణులకు, శ్రేయోభిలాషులకు, జన సామాన్యానికి భవిష్యత్తుపై నమ్మకాన్ని కలిగిస్తూ, తమకు తాము కూడా ఆత్మవిశ్వాసాన్ని పెంచుకోవటం. గత పదేండ్లలో చేసిన ఓడకుండా ఉండటానికి అవసరమైన చర్యలు తీసుకోవచ్చు. అది సరైన ప్రజాస్వామిక పద్ధతి అవుతుంది. కానీ, మన దేశంలో, గెలిచిన పార్టీలు సమీక్షించుకోవటమనే పద్ధతి లేనే లేదు. కనుకనే ఒకసారి గెలిచినాక తప్పులు చేసి మరోసారి ఓడుతుంటారు.

ఓడిపోయిన పార్టీలలో అన్నీ కాకున్నా అనేకం సమీక్షలు జరుపుకొనే సంప్రదాయం మన దేశంలో ఉన్నది. కానీ, అందులో తేడాలున్నాయి. బీజేపీ, కాంగ్రెస్ వంటివి ఆ సమీక్షల వివరాలు బయటకు రానివ్వవు. కాంగ్రెస్‌కు అయితే అదొక మొక్కుబడి తంతు మాత్రమే. సమీక్ష కోసం ఒక కమిటీని వేస్తారు. అది నివేదిక అయితే ఇస్తుంది. కానీ ఆ నివేదిక ఎప్పుడూ బయటికి రాదు. వార్తలకు ఎక్కదు. దాని ప్రకారం ఏవైనా చర్యలు తీసుకున్నదీ లేనిదీ వారు చెప్పరు, బయటకు కనిపించదు. మనకు తెలియదు. నాలుగు రోజులకు అందరూ

పార్టీ చెప్పగల రాజకీయ, ఆర్థిక, సామాజిక సిద్ధాంతాలు తోడవుతాయి.ఇక, మొదట చెప్పుకొన్న అయిదు అంశాల విషయానికి వద్దాము. అయితే, అవి ఈ సమీక్షలలో ఏ విధంగా కనిపిస్తున్నాయనేది ఒక్కొక్కటిగా వివరాల్లోకి వెళ్లలేం. వార్తలు వరుసగా చదువుతున్నవారికి అవి దృష్టికి వస్తూనే ఉన్నాయి. ఎన్నికల్లో ఓటమికి ముఖ్య కారణాల్లో పార్టీ వ్యవస్థాగత నిర్మాణం లేకపోవటం, కార్యకర్తలతో నిత్య సంబంధాలు లోపించటం, పరిపాలనపై దృష్టిని ఎక్కువగా కేంద్రీకరించి పార్టీని ఉపేక్షించటం వంటివి ఉన్నట్టు ప్రస్తావనకు వచ్చింది. వాస్తవానికి పార్టీని ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య 'వారధి'గా నిర్మించగలమనే మాట నాయకత్వం స్వయంగా కొన్నిసార్లు అన్నదే. ఆ పని ఎందుకైతేనేమి జరగలేదు. ఇక నుంచి జరుగగలదని భావించాలి.పార్టీకి తగిన నిర్మాణంతో పాటు యుద్ధకాలపు విధులు, శాంతికాలపు విధులు అనేవి ఉంటాయి. ఎన్నికలు, లేదా ఏవైనా అత్యవసర పరిస్థితులు ఉన్నప్పుడు అవి యుద్ధకాలపు విధులవుతాయి. తక్కినదంతా శాంతికాలం. అప్పుడు ప్రభుత్వ లేదా పార్టీ విధానాలను, పథకాల గురించి పార్టీ వారు స్వయంగా అర్థం చేసుకుంటూ వాటిని ప్రజల్లోకి తీసుకువెళ్లాలి. వాటి అమలులోని లోటుపాట్లను అధికారులు, లేదా ప్రభుత్వ దృష్టికి, పార్టీ నాయకత్వం దృష్టికి తీసుకుపోయి సరిదిద్దేట్టు చూడాలి. ఆయా అంశాలపై ప్రజల ఫిర్యాదులను, సూచనలను కూడా పై వారికి చెప్తుండాలి.పరిపాలనా



మంచిని ప్రజలకు గుర్తు చేయటంతో పాటు, వారి తీర్పు తమను పూర్తిగా తిరస్కరించటమేమీ కాదని గ్రహించబూనటం. కాంగ్రెస్ ప్రభుత్వం తన హామీలను అమలుపరుస్తున్న తీరును ప్రజల దృష్టికి తేవటం. అంతిమంగా, రానున్న లోక్‌సభ ఎన్నికలకు, ఆ తర్వాత పంచాయతీ ఎన్నికలకు పార్టీని సిద్ధపరచటం.సమీక్ష లక్ష్యాలు ఇవీ అని బీఆర్ఎస్ నాయకత్వం బహిరంగంగా ఏమీ ప్రకటించలేదు. కానీ, ఆ సమావేశాలపై పత్రికలలో వెలువడుతున్న వార్తల సరళిని బట్టి ఇటువంటి అభిప్రాయం కలుగుతున్నది. పైన పేర్కొన్న అయిదు అంశాల్లోకి వెళ్లే ముందు ఒక మాట చెప్పాలి. ఎన్నికల్లో పార్టీలు గెలుస్తుంటాయి, ఓడుతుంటాయి. నిజానికి గెలిచినవారు తాము ఎందుకు గెలిచామో, ఓడినవారు తామెందుకు ఓడామో సమీక్షించుకోవాలి. ఆ పని చేసినట్టయితే, గెలిచినవారు తాము భవిష్యత్తులో కూడా గెలుస్తూనే ఉండటానికి, ఓడినవారు మునుముందు

అసలు కమిటీ మాటే మరిచిపోతారు. అందుకే దానిని ఒక తంతు అంటున్నది. బీజేపీ వలెనే కమ్యూనిస్టులు కూడా తమ సమీక్షలను పార్టీ ఉన్నతస్థాయి వేదికలలో సీరియస్‌గా చర్చిస్తారు. కాకపోతే వివరాలు బయటకు రావు.ఈ పరిస్థితినంతా దృష్టిలోకి తీసుకొని చూసినప్పుడు, ప్రస్తుతం సాగుతున్న బీఆర్ఎస్ సమీక్షలు వీటన్నింటికి భిన్నమైనవని ఎవరైనా చెప్పగలరు. పార్టీ మౌనంగా ఊరుకొని విషయాన్నంతా సంస్థ అధినేత కేసీఆర్‌కేమీ వదిలివేయలేదు. లేదా, ఒక కమిటీని వేసి, దానిని, దాని నివేదికనూ దైవాధీనమనుకొని ఊరుకోలేదు. లేదా, నాయకత్వం తాను ఎంపిక చేసిన ఎవరో కొద్దిమందిని రప్పించుకొని గదిలో కూర్చొని చర్చించే పద్ధతిని అనుసరించలేదు. ప్రతి రోజూ ఒక లోక్‌సభ నియోజకవర్గానికి చెందిన కొన్ని వందల మంది పార్టీ ముఖ్యులను సమావేశపరిచి, వారు నిర్మొహమాటంగా చెప్తున్న అభిప్రాయాలను వింటున్నది. వాటికి స్పందిస్తున్నది. వారి అభిప్రాయాలు చేదుగా తోచినప్పుడు ఎదురు వాదనలతో వారి నోరు మూయించే పద్ధతిలో వెళ్లటం గాక, వాటిని స్వీకరిస్తున్నది. సమీక్షా సమావేశాల్లో ఈ విధమైన వివరాలన్నీ కాకున్నా అనేకం పత్రికల్లో వెలువడుతున్నాయి కూడా. వాటిలో కొన్ని పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, లేదా ఇతర నాయకులు తామే స్వయంగా మీడియాకు వివరిస్తున్నారు.మన రాజకీయపార్టీల ఎన్నికల సమీక్షలు, ముఖ్యంగా ఓటమికి సంబంధించి, ఈ విధంగా జరగటం మనం ఎప్పుడూ చూడలేదు, వినలేదు. ఇక్కడనే కాదు, మొత్తం దేశంలోనే. ఇటువంటి సంప్రదాయాన్ని ఆరంభించినందుకు బీఆర్ఎస్‌ను అభినందించినా, అభినందించకపోయినా, కనీసం ఇదొక భిన్నమైన కొత్త పద్ధతి అని మాత్రం గుర్తించవలసి ఉంటుంది. పోతే, లోక్‌సభ నియోజకవర్గాల వారీగా సమీక్షల తర్వాత అసెంబ్లీల వారీ సమీక్షలు నిర్వహించగలమని పార్టీ ప్రకటించింది. ప్రస్తుత సమీక్షలలో చర్చలు స్వేచ్ఛగా జరుగుతున్నట్టు బయటగల పార్టీ శ్రేణులు కిందిస్థాయి వరకు గమనిస్తున్నాయి గనుక, అసెంబ్లీ సమీక్షలలో పాల్గొనేవారు మరింత ధైర్యంగా తమ అభిప్రాయాలు వెల్లడించగలరని భావించవచ్చు.అవి విని స్వీకరించదగినవి స్వీకరించేందుకు కూడా నాయకత్వం సిద్ధపడగలదని భావించాలి. దీనంతటి ప్రభావం సానుకూలమైన రీతిలో, ప్రజాస్వామికమైన విధంగా పార్టీ సాధారణ కార్యకర్తలపైన, జన సామాన్యంపైన కూడా పడగలదు. నాయకత్వం హామీ ఇస్తున్నట్టు పార్టీ సంస్థాగత నిర్మాణం కింది నుంచి పైవరకు జరిగి, శిక్షణలు సైతం ఇచ్చే క్రమంలో దీనంతటి ఫలితాలు కనిపిస్తాయి. యథాతథంగా ఇదంతా ఇతర పార్టీల కన్న భిన్నంగా, ఆశావహంగా ఉన్నమాట నిజం. అందుకు పార్టీని అభినందిస్తూనే , రాగలకాలంలో చూడవలసింది వాస్తవాచరణను. ఆ పని జరిగినట్టయితే పార్టీ ఒక పెద్ద గాలి గుమ్మటంగా మిగిలిపోవటం గాక, బలమైన పునాదులతో పటిష్ఠమైన నిర్మాణంగా మారుతుంది. అందుకు

లోపాలకు సంబంధించిన, ఉదాహరణకు, దళితబంధు, దళితులకు మూడెకరాల భూమి, డబుల్ బెడ్‌రూం ఇండ్లు, ఉద్యోగ-ఉపాధి కల్పన, పోడు భూముల పంపిణీ వంటి అంశాలు సాంకేతికంగా చూసినప్పుడు పరిపాలనా వైఫల్యాలు కావు. వాస్తవిక పరిస్థితుల కారణంగా వాటి అమలుకు కొన్ని పరిమితులు ఏర్పడ్డాయి. ఆ పరిమితులకు లోబడుతూ అవి ముందుకు సాగాయి. ఉదాహరణకు, పంచుదామన్నా భూమి అందుబాటులో లేదు. ఉద్యోగ- ఉపాధి కల్పన నిజంగానే గణనీయంగా జరిగింది. దళితబంధు, ఇండ్ల వంటివి భారీ పథకాలు అయినందున ఒకేసారి సాధ్యం కాదని, దశలవారీగా అమలుచేయగలమని మొదటినుంచి చెప్తూనే ఉన్నారు. అయితే, ఇటువంటి పరిపాలనా సంబంధమైన విషయాలు, లేదా వాటి ఆచరణలోని పరిమితులు, సాధక బాధకాల గురించి ప్రజల విశ్వాసంలోకి తీసుకొని పారదర్శకంగా చెప్పటం కూడా పరిపాలనాపరమైన బాధ్యతే అవుతుంది. ఆ పని సరిగా చేయలేకపోవటం పరిపాలనా వైఫల్యమవుతుంది. బీఆర్ఎస్ పార్టీ తన శాంతికాలపు విధులను గుర్తెరిగి పనిచేస్తూ, ఇటువంటి విషయాలను అర్హులకు సవ్యంగా వివరించగలిగి ఉంటే ప్రజలలో వ్యతిరేకత చాలా తగ్గి ఉండేది.ప్రభుత్వ వైఫల్యాలు, వాటిని ఎత్తి చూపటం మాట ఎట్లున్నా, అన్నింటికన్న ముఖ్యంగా బీఆర్ఎస్ నాయకత్వం ఈ సమీక్షల సమయంలోనే ఒక సందర్భంలో అన్నట్టు ఆత్మ పరిశీలన చేసుకొని, దిద్దుబాటు చర్యలు చేపట్టడమన్నది ప్రధానం. అందువల్ల తమ పార్టీ శ్రేణులకు, ప్రజలకు నమ్మకం కలగటం మొదలవుతుంది. ఒకవైపు ఈ పని స్పష్టమైన రీతిలో చేస్తూ, రెండవ వైపు ప్రస్తుత ప్రభుత్వం తన హామీలను అమలు చేయగలుగుతున్నదా లేదా అనే విషయం ఎప్పటికప్పుడు ఎత్తిచూపాలి. తామట్లా చేయగలమని నాయకత్వం చెప్పటం ఈ సమీక్షలలో ముందుకువచ్చిన విషయం. దానిపై ఇప్పటికిప్పుడు ఒకేసారి పూర్తిస్థాయి విమర్శలు కాకుండా, ప్రభుత్వం స్వయంగా తానే తేదీలతో సహా ప్రకటించిన పథకాల గురించే మాట్లాడదలచుకున్నామని, తక్కినవాటిపై వందరోజుల గడువు తీరేవరకు వేచి చూడగలమని, అట్లాగే నిరుద్యోగ భృతిపై అసెంబ్లీలోనే మాట మార్చడం, రైతుబంధు ఆలస్యాలు, రుణమాఫీ గురించి ఏమీ చెప్పకపోవటం వంటి అంశాలను ప్రస్తావించగలమని సమీక్షా సమావేశాలలో పేర్కొంటున్నారు. అది సమంజసమే కూడా.ఆ విధంగా చూసినప్పుడు, సమీక్షలు ఒకవైపు బీఆర్ఎస్ తనను తాను ఆత్మ పరిశీలనతో సరిదిద్దుకోవటం విషయం లో గానీ, మరొక వైపు ప్రతిపక్షంగా తన బాధ్యతల నిర్వహణకు తనను తాను సమాయత్తం చేసుకోవటంలో గానీ, అం తిమంగా పార్టీని తమ శ్రేణులకు, ప్రజలకు కూడా తిరిగి విశ్వాసం కలిగించి బలోపేతం చేయబూనటంలో గానీ సూత్రరీత్యా, థియరెటికల్‌గా సరైన మార్గంలోనే అడుగులు వేస్తున్నట్టు సూచిస్తున్నాయి. ఇదంతా ఎంతగా ఆచరణలోకి పరిణమిస్తే అంత మంచి జరుగుతుంది.

www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
www.aakshitha.com
సినిమా
CINEMA



# అలాంటి సినిమాలు చేయను!

'డంకీ' చిత్రంతో ఇటీవల చక్కటి విజయాన్ని సొంతం చేసుకొంది

పంజాబీ సుందరి తాప్సీ. ప్రస్తుతం సక్సెస్ జోష్‌లో ఉన్న ఈ భామ తన తదుపరి సినిమాల కోసం సిద్ధమవుతున్నది. ఈ నేపథ్యంలో ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో 'యానిమల్' సినిమా గురించి ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేసింది. అలాంటి కథలో తాను నటించలేనని పేర్కొంది. ఆమె మాట్లాడుతూ 'ఇతర నటీనటుల వ్యక్తిగత జీవితాల గురించి నేను మాట్లాడను.



# ఇంటర్వెల్ ట్విస్ట్ హైలైట్

ఎన్టీఆర్ కథానాయకుడిగా కొరటాల శివ దర్శకత్వంలో తెరకెక్కిస్తున్న 'దేవర' చిత్రంపై అభిమానులు భారీ అంచనాలు పెట్టుకు న్నారు. ఇటీవల విడుదల చేసిన గ్లింప్స్‌కు మంచి స్పందన లభించింది. ఎర్ర సముద్రం నేపథ్యంలో యాక్షన్ ఘట్టాలు, ఎన్టీఆర్ చెప్పిన సంభాషణలు హైలైట్‌గా నిలిచాయి. ప్రస్తుతం ఈ చిత్రం హైదరాబాద్‌లో చిత్రీకరణ జరుపుకుంటున్నది. తాజా సమాచారం ప్రకారం ఈ సినిమాలో ఇంటర్వెల్ ఎపిసోడ్ హైలైట్‌గా ఉంటుందట. ఇందులో ఎన్టీఆర్ పాత్ర తాలూకు ఒక రహస్యం రివీల్ అవుతుందని, సినిమా మొత్తానికే ఆ ట్విస్ట్ హైలైట్‌గా ఉంటుందని చెబుతున్నారు. ఈ సీక్వెన్స్‌లో ఎన్టీఆర్ రగ్గ్‌డ్ లుక్‌లో డిఫరెంట్ గెటప్‌లో కనిపిస్తారని అంటున్నారు. విస్మరణకు గురైన ఓ తీర ప్రాంతపు నేపథ్య కథాంశంతో హై ఓల్టేజ్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు. ఎన్టీఆర్ ఆర్ట్స్, యువ సుధ ఆర్ట్స్ పతాకాలపై సుధాకర్ మిక్కిలినేని, కొసరాజు హరికృష్ణ నిర్మిస్తున్న ఈ చిత్ర తొలిభాగం ఏప్రిల్ 5న ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకురానుంది.

# మాట విలువ తెలిపే బూట్‌కట్ బాలరాజు

గ్లోబల్ ఫిలిమ్స్, కథ వేరుంటాది బ్యానర్స్‌పై ఎండీ పాషా నిర్మిస్తున్న చిత్రం 'బూట్‌కట్ బాలరాజు'. బిగ్‌బాస్ ఫేమ్ సోహెల్ టైటిల్ రోల్ పోషిస్తున్నారు. మేఘ లేఖ, సునీల్, సిరి హన్మంత్, ఇంద్రజ ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ చిత్రం పాటలు, టీజర్ ఇప్పటికే విడుదలయ్యాయి. ఫిబ్రవరి 2న రిలీజ్‌కు సిద్ధంగా ఉన్న ఈ సినిమా ట్రైలర్‌ను మేకర్స్ సోమవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా హీరో సోహెల్ మాట్లాడుతూ.. 'నేను షార్ట్ ఫిల్మ్ నుంచి ఒక్కో మెట్టు ఎక్కుతూ ఈ స్థాయికి వచ్చాను. అందరూ ఆదరిస్తారని ఆశిస్తున్నా' అన్నారు. 'కంటెంట్ ఉన్న ప్రతి సినిమా హిట్ అవుతుంది. 'బూట్‌కట్ బాలరాజు' మంచి వినోదాత్మక చిత్రం. మాటకు ఉన్న విలువ, గౌరవం గురించి ఈ చిత్రంలో చెబుతున్నాం' అని నిర్మాత వేణుగోపాల్ తెలిపారు. ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌లో బిగ్‌బాస్ ఏడు సీజన్ల కంటెస్టెంట్లతోపాటు చిత్ర యూనిట్ సభ్యులంతా పాల్గొన్నారు. ఈ సినిమాకు సంగీతం: భీమ్స్ సిసిరోలియో, నిర్మాత: బెక్కం వేణుగోపాల్, దర్శకత్వం: శ్రీనివాస్ కోనేటి.




# అదృష్టం కలిసొచ్చేనా?!

దక్షిణాది సినిమాల్లో అదృష్టాన్ని పరీక్షించుకుంటున్న మరో ముంబయి ముద్దుగుమ్మ కావ్యా థాపర్. మోడలింగ్ రంగం నుంచి సినీ ఇండస్ట్రీలో అడుగుపెట్టిన ఈ భామ రాహుల్ విజయ్ కథానాయకుడిగా నటించిన 'ఈ మాయ పేరేమిటో' అనే చిన్న సినిమాతో తెలుగులో హీరోయిన్‌గా పరిచయమైంది. తర్వాత 'ఏక్ మినీ కథ'లో సంతోష్ శోభన్ సరసన నటించినప్పటికీ అమ్మడికి కొద్దిపాటి గుర్తింపే వచ్చిందని టాక్. ఎందుకంటే ఆ సినిమా థియేటర్ రిలీజ్ కాకుండా నేరుగా ఓటీటీ వేదికగా స్ట్రీమింగ్ అయింది.ఆ మధ్య తమిళనాట రెండు మూడు చిత్రాల్లో నటించినప్పటికీ అక్కడా చెప్పుకోదగ్గ విజయం దక్కలేదనేది సినీ విశ్లేషకుల మాట.





గ్లామర్ అందాలతో సోషల్ మీడియాను షేక్ చేస్తున్న శ్రద్ధాదాస్..

# పట్ట భద్రులు ఓటు నమోదు చేసుకోవాలి ...ఆర్డీఓ చెన్నయ్య



**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

నల్లగొండ, ఖమ్మం, వరంగల్ శాసనమండలి పట్టభద్రుల నియోజకవర్గంలో ఓటు నమోదు వేగవంతం చేసేందుకు మండలం, పట్టణ ప్రాంతాల్లో చైతన్య, అవగాహన సదస్సులు నిర్వహించనున్నట్టు మిర్యాలగూడ ఆర్డీఓ బి. చెన్నయ్య తెలిపారు. మంగళవారం విలేఖరులతో మాట్లాడుతూమిర్యాలగూడ డివిజన్ లో గత ఎన్నికల్లో సుమారు 29,279 పట్టభద్రులు నమోదు చేసుకొనగా ఈ సారి నమోదు గడువు 14రోజులుండగా ఈ 23వరకు 5,109 మంది మాత్రమే నమోదు చేసుకుంన్నారని తెలిపారు. పట్టభద్రులను చైతన్యం చేసేందుకు కళాశాల్లు, పాతషాలాలు, ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలతో సదస్సులు నిర్వహించి నమోదును ప్రోత్సహిస్తామని ఆయన అన్నారు. ఫిబ్రవరి 6 లోగా గ్రాడ్యుయేట్లందరుఫారం 18లో తహసీల్దార్ వద్ద ఆఫ్ లైన్, ఆన్లైన్లో నమోదుకై దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

# మిర్యాల పట్టణ అధ్యక్షులుగా నూకల



**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

మిర్యాలగూడ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడిగా నూకల వేణుగోపాల్ రెడ్డిని కొనసాగించాలని మునిసిపల్ కౌన్సిలర్లు, వార్డు పార్టీ ఇన్చార్జిలు మంగళవారం ఏకగ్రీవంగా తీర్మానించారు. పట్టణ సమస్యలపై పూర్తి పట్టు ఉన్న నూకల వేణుగోపాల్ రెడ్డి అధ్యక్షుడిగా ఉండటం రాబోయే పార్లమెంట్ మునిసిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగవేయడానికి మార్గం సుగుమమవుతుందన్నారు, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడిగా నూకల వేణుగోపాల్ రెడ్డిని పరిగణించాలని పార్టీ పెద్దలకు తెలిపెందుకు తీర్మానించారు. పార్టీలకతీతంగా పట్టణంలో ఉన్న సమస్యలను సమిష్టిగా చర్చించుకుని మున్సిపల్ కౌన్సిల్లో పరిష్కారమయ్యే దిశగా చర్చించి రాబోయే ఎన్నికల్లో 48 వార్డుల మున్సిపల్ స్థానాలను గెలుచుకోవాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు శంకర్ నాయక్, మాజీ మంత్రి కె.జానారెడ్డి , జిల్లా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డిలకు విన్నవించుకుంటూ ఏకగ్రీవ తీర్మాన పత్రాలను పంపించారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో నల్గొండ పార్లమెంట్ నియోజకవర్గంలో కాంగ్రెస్ జెండా ఎగురవేయాలని మిర్యాలగూడ నియోజకవర్గం నుంచి అత్యధిక మెజార్టీని అందివ్వాలని ప్రతి ఒక్కరం సమిష్టిగా కృషి చేయాలని నిర్ణయం తీసుకున్నారు. సమావేశములో కౌన్సిలర్లు ఇన్చార్జిలందరూ పాల్గొన్నారు.

# నేతాజీ జయంతి వేడుకలు కొవ్వొత్తులతో నివాళులు



**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

భారత స్వాతంత్ర సమరయోధుడు. ఆజాద్ హింద్ ఫౌజ్ రూపశిల్పినేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా డాక్టర్ మునీర్ నేతాజీ చిత్రపటానికి పూలమాలవేసి, కొవ్వొత్తులతో నివాళులర్పించారు. భారత స్వాతంత్ర ఉద్యమంలో రామకృష్ణ పరమహంస స్వామి వివేకానంద స్ఫూర్తితో,నేతాజీ ముందుకు వెళ్ళాడన్నారు. శాంతియుతంగా భారత స్వాతంత్రం సాధించలేమని, పోరాటం ద్వారానే భారతదేశం స్వాతంత్రం లభిస్తుందని ఆజాద్ హింద్ ఆర్మీ ని స్థాపించి,పోరాటం చేసి ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీని స్థాపించాడు. భారత ప్రజలను, స్వాతంత్రం, ఉత్తేజపరచడం కోసం, ఆజాదు హిందూ రేడియో స్థాపించాడు. సుభాష్ చంద్రబోస్ అనేక రచనలు చేశారన్నారు.మీరు రక్తాన్ని ఇవ్వండి. నేను మీకు స్వాతంత్రం ఇస్తా, పిరికి మాటలు, మాట్లాడకండి వినకండి . అవి మీ జీవిత గమనానికి, ఆటంకాలు అవుతాయన్నారుకార్యక్రమం వచ్చిన పేషెంట్లకు పండ్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో. దేవులపల్లి రమేష్ చారి. ప్రవీణ్, సందీప్, ,యాదగిరి, శ్రీనివాస్ రెడ్డి, పాపయ్య, షాహిర్, సాయివిక్రమ్, ఫెరోజా, అంజుమ్, చరణ్, నందిని, మదీహా , అఖిల పాల్గొన్నారు.

# బీహార్ మాజీ సీఎం కర్పూరీ ఠాకూర్‌కు భారతరత్న

## శతజయంతి వేళ కేంద్రం ప్రకటన

న్యూఢిల్లీ, బీహార్ దివంగత మాజీ సీఎం కర్పూరీ ఠాకూర్‌కు కేంద్రం భారతరత్న ప్రకటించింది. వెనుకబడిన కులాల కోసం చేసిన కృషిని గుర్తిస్తూ.. ఆయన శతజయంతి సందర్భంగా భారతరత్న ప్రకటించారు. జననాయక్‌కు ప్రజలకు కర్పూరీ ఠాకూర్ సుపరిచితుడు. రెండుసార్లు బీహార్ సీఎంగా పనిచేశారు ఠాకూర్. జనతా పార్టీ తరపున 1970 డిసెంబర్ నుంచి 6 నెలలు, 177డిసెంబర్ నుంచి 1979 ఏప్రిల్ వరకు బీహార్ సీఎంగా ఉన్నారు. బడుగు ,బలహీన వర్గాల కోసం కృషి చేశారు. విద్యార్థిగా క్విట్ ఇండియా,స్వాతంత్ర్య ఉద్యమంలో జైలుకు కూడా వెళ్లారు. కర్పూరీ ఠాకూర్ 1924 జనవరి 24న జన్మించాడు. 1988 ఫిబ్రవరి 17న కన్నుమూశారు.మరణానంతరం భారతరత్న వరించింది.

# వక్ఫ్ ఆస్తులను పరిరక్షించాలి




**యాదాద్రి భువనగిరి, అక్షిత ప్రతినిధి :**

యాదాద్రి భువనగిరి జిల్లాలోని వక్ఫ్ ఆస్తుల పై ప్రభుత్వం శ్వేత పత్రం విడుదల చేయాలిమంగళవారం రోజున ఆవాజ్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వక్ఫ్ భూముల పరిరక్షణ కోసం భువనగిరి పట్టణంలోని దుంపల మల్లారెడ్డి ట్రస్ట్ భవనంలో చర్చా గోష్టి కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సీనియర్ న్యాయవాది సామాజికవేత్త ఎంఏ రహీం హాజరై మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో యాదాద్రి భువనగిరి జిల్లాలో కోట్లాది రూపాయల విలువగల వక్ఫ్ భూమి ఉందని కానీ అధికారుల నిర్లక్ష్యం వల్ల భూమి అన్యాకాంతమైపోతుందని వెంటనే జిల్లా యంత్రాంగం స్పందించి జిల్లాలోని వక్ఫ్ భూములపై సర్వే నిర్వహించి వాటికి హద్దురాళ్ళు ఏర్పాటు చేయాలని అదేవిధంగా జిల్లాలో వక్ఫ్ భూమి ఎంత ఉందో శ్వేత



పత్ర విడుదల చేయాలని ఆయన ఈ సందర్భంగా డిమాండ్ చేశారు సమాజంలో ఆర్థికంగా అట్టడుగు స్థాయిలో ఉన్న మైనార్టీల సామాజిక అవసరాలు తీర్చడం కోసం ఈ భూములను ఉపయోగించాలని ఆయన సందర్భంగా డిమాండ్ చేశారు రాష్ట్ర ప్రభుత్వం వక్ఫ్ బోర్డు జ్యుడీషియల్ హోదా కల్పించాలని జిల్లాలో మైనార్టీల సమస్యల పరిష్కారం కోసం ఒకరోజు ప్రత్యేకంగా గ్రీవెన్స్ డే నిర్వహించాలని సందర్భంగా ఆయన జిల్లా పరిపాలన యంత్రాంగాన్ని డిమాండ్ చూశారుకార్యక్రమానికి హాజరైన ఆవాస్ జిల్లా ఉపాధ్యక్షులు ఎండి జహంగీర్ మాట్లాడుతూ జిల్లా ఏర్పడిదాదాపు ఏడు సంవత్సరాలు అయినప్పటికీ జిల్లాలో ఇప్పటివరకు వక్ఫోబ్ డ్ కు సంబంధించిన జిల్లా కార్యాలయం ఏర్పాటు చేయలేదని సంబంధిత అధికారులు అందుబాటులో లేకపోవడం వలన కోట్లాది రూపాయల విలువ గల భూమి అన్యాక్రాంతం అవుతున్నప్పటికీ దీని పరిష్కారం కోసం ఏ అధికారులను కలవాలని తెలియని దిక్కుతోచని స్థితిలో ప్రజలు ఉన్నారని అన్నారు వెంటనే వక్ఫ్ బోర్డు కు సంబంధించిన ఒక జిల్లా అధికారిని నియమించాలని ఆయన డిమాండ్ చేశారు. అదేవిధంగా ఈ భూములను కాపాడడం కోసం మేనేజ్మెంట్ కమిటీలు ఏర్పాటు కోసం ప్రభుత్వం చొరవ తీసుకోవాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో బీఎస్పీ రాష్ట్ర నాయకులు రామచంద్రయ్య పట్టణ మైనార్టీ నాయకుడు ఇగ్బాల్ చౌదరి సిపిఐ జిల్లా వర్గ సభ్యులు ఏషాల అశోక్ ఆవాజ్ జిల్లా అధ్యక్షులు ఎంఏ ఇక్బాల్ ఆవాజ్ జిల్లా గౌరవ అధ్యక్షులు నవ తెలంగాణ సిపిఎం పట్టణ నాయకులు కొలుపుల వివేక్ ఎస్కే లతీఫ్ జర్నలిస్టు ఎస్.కె హమీద్ ఎండి పాషా ఎండి ముక్తార్ హుస్సేన్ ఎస్ డి ఉమర్ ఎస్.కె ఇమామ్ ఎండి అజ్మత్ ఎండి ఖలీల్ ఎండి కాజం అహ్మద్ ఎండి గౌస్ ఎండి ఇబ్రహీం ఎండి మదర్ ఎం డి అఫాన్ అబ్దుల్ రహమాన్ ఎండి జలాల్ ఎండి మహబూబ్ ఎండి షబ్బీర్ యాదగిరిగుట్ట కోఆప్షన్ సభ్యులు ఎండి యాకూబ్ తదితరులు పాల్గొన్నారు.

# నేతాజీ ఆశయ సాధనకు యువత ఉద్యమించాలి...ఎమ్మెల్యే బిఎల్ఆర్





**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

మిర్యాలగూడ నియోజకవర్గ కేంద్రంలోని ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ జిల్లా కమిటీ కార్యాలయంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ 128వ జయంతి వేడుకలను మంగళవారం నిర్వహించారు. ముఖ్య అతిథి మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ నేతాజీ చిత్రపటానికి, గాంధీనగర్ లోని విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కేక్ కట్ చేసి తినిపించారు.ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే బిఎల్ఆర్, ఆలిండియా ఫార్వర్డ్ బ్లాక్ జిల్లా ప్రధాన కార్యదర్శి పరంగి రాము మాట్లాడుతూనేతాజీ సుభాష్ చంద్రబోస్ దేశ స్వాతంత్రం కోసం ఎన్నో పోరాటాలు చేశారని అఖండ భారత దేశంలో మొట్టమొదటిసారి నేషనల్ ఆర్మీని స్థాపించిన మహానీయుడని ప్రతి ఒక్క కుటుంబం నుండి మీ రక్తాన్ని నాకు అందించండి నేను దేశానికి స్వాతంత్రం తీసుకొని వస్తాను అని చెప్పి నాటి యువకులలో పోరాటపటిమను కలిగించి దేశ స్వాతంత్రం కోసం ఆజాద్ హింద్ ఫౌజ్ ఏర్పాటు చేసిన మహానీయుడు నేతాజీ అని కొనియాడారు. బ్రిటిష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాటం చేస్తూ అప్పటి రోజులలోనే ఐపీఎస్ పదవికి రాజీనామా చేసి స్వాతంత్ర ఉద్యమానికి పురుడు పోసిన మహానీయుడని అటువంటి నేతాజీ సుభాష్ చంద్రబోస్ ఆశయాలను ఆదర్శంగా తీసుకొని నేటి



యువత ప్రజా సమస్యల పైన అభివృద్ధి కార్యక్రమాల పైన ముందుకి కొనసాగాలని వారు యువతరానికి పిలుపునిచ్చారు. ఆయన స్మరణలో స్వేచ్ఛ, సమానత్వపు సమాజానికి కృషి చేద్దామని అందరికి జయంతి సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు.కార్యక్రమంలో ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్– ఎఐఎఫ్బి నలగొండ జిల్లా మహిళా విభాగం అధ్యక్షులు. చెన్నబోయిన నరసమ్మ, జిల్లా కార్యవర్గ సభ్యులు. టియుసిసి జిల్లా కన్వీనర్. ఎండి.జలీల్, ఆల్ ఇండియా స్టూడెంట్స్ బ్లాక్ రాష్ట్ర కార్యదర్శి. ఎద్దు ప్రవీణ్, ఎఐవైఎల్ జిల్లా నాయకులు. మేకల గిరి, మహిళా విభాగం దుర్గమ్మ, ఫాతిమా, రూపశ్రీ, రోజాశ్రీ, ఎఐఎస్బి నాయకులు నసీర్, సమీర్, వినయ్, సుధాకర్, ప్రసాద్ పాల్గొన్నారు.

# నూతన గ్రామపంచాయతీ కార్యాలయాలను ప్రారంభించిన మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

**నాంపల్లి, అక్షిత న్యూస్:**

మండలంలోని వివిధ గ్రామాలలో కేతేపల్లి, మేళ్లవాయి, ఫకీర్ పురం,(పులికుంట్ల) సుంకిశాల, గ్రామాలలో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతి కార్యాలయాలను ప్రారంభించిన మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి అనంతరం నూతనంగా నిర్మించిన భవనాలను పరిశీలించి పలు మార్పులు చేర్పులు చేయాలనీ అధికారులకు సూచించారు.ప్రతి గ్రామ పంచాయతీ భవనంలో సర్పంచి రూమ్ కి గ్రామ సెక్రెటరీ రూమ్ కి అటాచ్ బాత్రూం లతో పాటు బయట కామన్ బాత్ రూమ్, ఒక వెయిటింగ్ హాల్, ప్రతి గ్రామ పంచాయతీ కి కాంపౌండ్ హాల్ ఉండేలా రీ డిజయిన్ చేసి ఎస్టిమేషన్ వేసి పంపివ్వండి అని అధికారులకు ఆదేశించారు. అనంతరంకేతపల్లి గ్రామపంచాయతీ పాలకవర్గాన్ని సన్మానించి ఫకీర్ పురం పేరు మార్చి వేసి పులికుంట్ల పేరు పరిమినెంట్ గా ఉండేలా చేయాలనీ సూచనసుంకి శాల గ్రామపంచాయతీ భవనానికి స్థలాన్ని ఇచ్చిన యుగంధర్ రెడ్డిని సన్మానించారు. అనంతరం బండ తిమ్మాపురం వద్ద రెండు కోట్ల 93 లక్షల వ్యయంతో పని తండ నుండి వయా పగిడిపల్లి మీదుగా పాటిమీదిగూడెం వరకు వెళ్లే దారిలో హై లెవెల్ వంతెన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అనంతరం పసునూరు గ్రామంలో కీర్తిశేషులు పోగుల గోవర్ధన్ రెడ్డి జ్ఞాపకార్థం వారి భార్య పసునూరు సర్పంచ్ పోగుల దివ్య రెడ్డి నిర్మించిన బస్ షెల్టర్ ను ప్రారంభించారు. అదేవిధంగా పి హెచ్ సి సబ్ సెంటర్ నూతన భవనాన్ని ప్రారంభించారు. అనంతరం నరసింహుల గూడెం గ్రామంలో పిహెచ్సి సబ్ సెంటర్ నూతన భవనాన్ని ప్రారంభించారు. అదేవిధంగా గ్రామాలలో బెల్ట్ షాపులు మూసివేస్తేనే అభివృద్ధి కి నిధులు తీసుకొస్తానని మరోసారి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీటిసి ఎలుగోడు వెంకటేశ్వరరెడ్డి ఎంపీపీ శ్వేత రవీందర్ రెడ్డి, వైస్ ఎంపీపీ పానుగంటి రజిత వెంకన్న గౌడ్, మండల అధ్యక్షులు కొమ్ము బిక్షం, కాంగ్రెస్ సీనియర్ నాయకులు శీలం జగన్మోహన్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్





అధ్యక్షులు గఫ్ఫార్, మండల నాయకులు పూల వెంకటయ్య, పెద్దిరెడ్డి రాజు, మండల నాయకులు చాంద్ పాషా,ముమ్మడి కృష్ణారెడ్డి, ఎంపీడీవో శేషు కుమార్, మండల సీనియర్ నాయకులు వివిధ గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు ప్రజా ప్రతినిధులు అధికారులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# మైనారిటీ గురుకులం కళాశాల, పాఠశాలలో ప్రవేశాలు పొందండి...ప్రిన్సిపాల్ అరుణకుమారి

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**



మిర్యాలగూడ పట్టణంలో ఉన్న ప్రభుత్వ మైనారిటీ గురుకులం కళాశాల, పాఠశాలలో మైనారిటీ విద్యార్థులు ప్రవేశం పొందాలని ప్రిన్సిపాల్ అరుణకుమారి ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటర్మీడియట్ ఎంపీసీలో 40సీట్లు అందులో 10 మైనార్టీయేతరులకు, ఇంటర్ బిపిసిలో 40 సీట్లు అందులో 10 మైనార్టీయేతరులకు ఉన్నాయన్నారు. అదేవిధంగా ఐదో తరగతిలో 60 సీట్లు, 20 మైనార్టీయేతరులకు, 6, 7, 8 తరగతులలో బ్యాక్ లాగ్ ఖాళీలున్నాయని ఆన్ లైన్ గాని ఆఫ్ లైన్లో గాని దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ద్వారా ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. నాన్యమైన సకల సౌకర్యాలతో విద్యనందిస్తున్నామన్నారు.

# గ్రామంలోని కుక్కల బెడదను తొలగించండి

**చేర్యాల,జనవరి 23 అక్షిత ప్రతినిధి:**



చేర్యాల మండలం పెద్దరాజుపేట గ్రామంలో కుక్కల బెడద ఎక్కువ ఉన్నందున, మంగళవారం పాడి గేదెను కుక్కలు కరచినందున,గ్రామ రైతులు ఇబ్బంది పడుతున్నారు. గ్రామంలో కుక్కలు ఎక్కువ ఉన్నందున సైరవిహారంతో పిల్లలను, పాడి గేదెలను,దున్నలను కలవడంతో గ్రామ రైతులు భయాందోళనలకు గురవుతున్నారు. కావున పెద్దరాజుపేట గ్రామం తో పాటు తదితర గ్రామాలలో కుక్కల సైర వ్యారంతో మనుషులకు గానీ, పశువుల గాని హాని జరగకుండా, కాపాడే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను గ్రామ రైతులు కోరుచున్నారు.



Edited, Printed, Published & Owned by Mathangi Guruvaiah, Printed at Spoorthi Publication, H.No.7-1059/1, Bangarugadda, Miryalaguda, Nalgonda District - (T.S.), Published at H.No.7-1059/1, Bangarugadda, Miryalaguda, Nalgonda District - (T.S.), Editor : Mathangi Guruvaiah, email: akshithatelugudaily@gmail.com, Cell: 9000556444 * RNI NO.APTEL/2011/37073

www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY



తెలంగాణ దిక్సూచి
బుధవారం, 24 జనవరి 2024
పేజీలు : 8

## సూర్యాపేట జిల్లా కేంద్రంలో తీవ్ర ఉద్రిక్తత



వార్త 7లో

# ఆదాయం పెంచే మార్గాలను అన్వేషించాలి

## డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు



**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

ప్రీ బడ్జెట్ సమావేశాల్లో భాగంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మంగళవారం డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో రవాణా, బీసీ సంక్షేమ శాఖల పద్దులపై రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, అధికారులతో కలసి సమావేశం నిర్వహించారు. అదనపు ఆదాయం వచ్చేలా వినూత్న మార్గాలను అన్వేషించాలని రవాణా శాఖ అధికారులను ఉప ముఖ్యమంత్రి ఆదేశించారు. కాంగ్రెస్ ...మిగతా 2లో



## ఖమ్మం నగరాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దాలి

**-వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**

వార్త 2లో



## రైతన్నలకు ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకుంటాం...

వార్త 8లో



## వార్షిక బ్రహ్మోత్సవాల కరపత్రం ఆవిష్కరణ

వార్త 8లో

# సాగర్ ఎడమ కాలువకు నీటిని విడుదల చేయాలి



వార్త 2లో

## జిల్లా జైలును సందర్శించిన ఎంపీజే బృందం

**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

ఖమ్మం జిల్లా జైలులో జైల్ సూపరిండెంట్ శ్రీధర్ ని మర్యాద పూర్వకంగా కలిసిన మూమెంట్ ఫర్ పీస్ అండ్ జస్టిస్ జిల్లా అధ్యక్షులు షేక్ ఖాసిం




నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలియ జేశారు. ఈ సందర్భంగా ఎంపీజే క్యాలెండర్ ను అధికారులకు అంద జేశారు. ఈ కార్యక్రమం లో జైలర్ లక్ష్మీ నారాయణ ఎంపీజే ఉపాధ్యక్షులు ఎం ఏ గఫార్ ఎంపీజే కార్యదర్శి బొగ్గవరపు సతీష్ కోశాధికారి హకీమ్ సభ్యులు అహ్మద పాల్గొన్నారు.




వార్త 2లో

## అక్రమ నిర్మాణాలపై బల్దియా కొరడా



## ఫర్టిలైజర్ దుకాణాలను తనిఖీలు నిర్వహించిన ఏడిఏ పోరెడ్డి నాగమణి

వార్త 8లో

# ఖమ్మం నగరాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దాలి

## -వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

ఖమ్మం నగరాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దాలని రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్ సహకార చేనేత శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు.మంగళవారం నగర పాలక సంస్థ కార్యాలయ కాన్ఫరెన్స్ హాల్లో నగర పాలక సంస్థ కమీషనర్ ఆదర్శ్ సురభి తో కలిసి అధికారులతో నగర అభివృద్ధి పై మంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖమ్మం నగరాన్ని సానిటేషన్ ప్లానింగ్ టౌన్ ప్లానింగ్ తదితర అన్ని విభాగాల్లో మోడల్ గా వుండేలా అధికారులు కృషి చేయాలన్నారు. ప్రస్తుతం నగర జనాభా 4 లక్షల 23 వేలకు చేరుకున్నట్లు, 69.50 ఎంఎల్డి త్రాగునీటి సరఫరా చేస్తున్నట్లు వేసవిలో నగరంలోని ఏ ప్రాంతంలో నీటి సమస్య తలెత్తకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లతో ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. పరిశుభ్ర నగరంగా ఖమ్మం కు పేరు రావాలని ఈ దిశగా కార్పొరేషన్ ప్రతి విభాగ సిబ్బంది బాధ్యతాయుతంగా పనిచేయాలన్నారు. పారిశుద్ధ్య సమస్యలను వెంట వెంటనే పరిష్కరించాలన్నారు. ఈ సంవత్సరం వివిధ గ్రాంట్ల క్రింద రూ. 113 కోట్ల 24 లక్షలతో 574 పనులు చేపట్టినట్లు, ఇందులో 488 పనులు పూర్తి కాగా 19 పనులు పురోగతిలో 67 పనులు ఇంకనూ ప్రారంభించలేదని ఆయన తెలిపారు. పూర్తి అయిన పనులకు ఇప్పటి వరకు రూ. 24 కోట్ల 72 లక్షలు చెల్లించినట్లు ఆయన అన్నారు. పురోగతిలో ఉన్న పనుల పూర్తికి చర్యలు వేగం చేయాలన్నారు. సుడా ద్వారా రూ. 45 కోట్ల 7 లక్షలతో 48 పనులు మంజూరుకాగా, 38 పనులు పూర్తి అయినట్లు, రూ. 28 కోట్ల 89 లక్షలు ఖర్చు చేయగా ఇంకనూ రూ 5 కోట్ల 61 లక్షలు చెల్లించాల్సి ఉందన్నారు. పబ్లిక్ హెల్త్ విభాగం ద్వారా ఈ సంవత్సరం డిఎంఎఫ్టి క్రింద రూ. 10 కోట్లు, 15వ ఆర్థిక సంఘం ద్వారా రూ. 2 కోట్లు, 15వ ఆర్థిక సంఘం టైడ్ ద్వారా రూ. 3.70 కోట్లు 13 పనులకు మంజూరు కాగా, 3 పనులు పూర్తి అయినట్లు, 2 పనులు పురోగతిలో ఉండగా, 8 పనులు ఇంకనూ ప్రారంభించలేదని ఆయన అన్నారు. గత 5 సంవత్సరాల్లో ట్యాక్సుల ద్వారా రూ. 110.53 కోట్లు అద్దెల ద్వారా రూ. 3.78 కోట్లు ఇంజనీరింగ్ విభాగం ద్వారా రూ. 5.10 కోట్లు, టౌన్ ప్లానింగ్, బిల్డింగ్ అనుమతుల ద్వారా రూ. 92.56 కోట్లు, ట్రేడ్ లైసెన్స్ ల ద్వారా రూ. 3 కోట్లు, పట్టణ ప్రగతి గ్రాంట్లు రూ. 55 కోట్లు, ఇతర గ్రాంట్ల ద్వారా రూ. 122.84 కోట్లు, నీటి పన్ను ద్వారా రూ. 13.01 కోట్లు, మొత్తంగా రూ. 405.82 కోట్ల రెవిన్యూ వచ్చినట్లు ఆయన అన్నారు.2023-24 సంవత్సరానికి రూ. 3984.07 లక్షల పన్ను వసూలు డిమాండ్ ఉండగా, ఇప్పటి వరకు రూ. 1751 లక్షలు వసూలు అయినట్లు, పక్కా ప్రణాళికతో 100 శాతం వసూళ్లు చేయాలన్నారు. 2020 నుండి 2023 వరకు సుడా ద్వారా 1155 అనుమతులు ఇవ్వగా రూ 3301.84 లక్షలు వసూలు అయినట్లు ఆయన అన్నారు. నగర పాలక సంస్థ లో 385 రెగ్యులర్ పోస్టులకు గాను 229 మంది పనిచేస్తున్నట్లు, 156 పోస్టులు ఖాళీగా ఉన్నట్లు ఆయన తెలిపారు. 1013 మంది వివిధ విభాగాల్లో అవుట్



సోర్సింగ్ పద్ధతిలో పనుచేస్తున్నట్లు ఆయన తెలిపారు. అవుట్ సోర్సింగ్ సిబ్బందికి నెలకు రూ. 196.35 లక్షలు చెల్లిస్తున్నట్లు మంత్రి అన్నారు. విలువైన ప్రభుత్వ భూముల రక్షణకు చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రభుత్వ స్థలాలు ఆక్రమణకు గురైన స్థలాలు ఎన్ఎస్పి స్థలాలు ఎక్కడ ఎంత మేర ఉన్నాయి నివేదిక సమర్పించాలని ఆక్రమణలపై వెంటనే చర్యలు చేపట్టాలని ఆయన అన్నారు. ప్రభుత్వ భూములకు పట్టాలు ఇచ్చిన చోట, పట్టాలు పొందిన వారే వుంటున్నారా లేక అమ్మడం ఇతరత్రా జరిగిందా విచారణ చేసి, చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎన్ఎస్పీ భూమి ఏ ఏ అవసరాలకు ఎవరెవరికి ఎంత కేటాయించింది నివేదిక సమర్పించాలన్నారు. లకారం ఖానాపురం మున్నేరు ధాంసలాపురంల వద్ద బఫర్ జోన్ డిమార్కు చేసి నిర్మాణాలు జరగకుండా పటిష్ట చర్యలు చేపట్టాలన్నారు.రోడ్ల విస్తరణతో నగర సుందరీకరణ అవుతుందని నగరంలో వచ్చే 25 సంవత్సరాల అవసరాలను దృష్టిలో పెట్టుకొని ఏ ఏ ప్రదేశాల్లో రోడ్ల విస్తరణ ఆవశ్యకత వుందో పరిశీలన చేసి నివేదిక సమర్పించాలన్నారు.సమీక్షలో సుడా డ్రాఫ్ట్ మాస్టర్ ప్లాన్ కు మార్పులపై చర్చించారు. ఇల్లందు క్రాస్ రోడ్, ముస్తఫానగర్ ప్రాంతాల్లో కమర్షియల్ కేటగిరీలుగా ఉండగా రెసిడెన్షియల్ కేటగిరీలుగా ప్రకాష్ నగర్ నుండి ధాంసలాపురం రోడ్ గోళ్లపాడు ఛానల్ అభివృద్ధి, బొక్కలగడ్డ వెంకటేశ్వర నగర్ ప్రాంతాల్లో మున్నేరు నది నుండి 50 మీటర్ల బఫర్ జోన్ లకు ఆలోచన చేయాలన్నారు. ప్రాజెక్టులకు ప్రణాళికలు చేసి నివేదిక సమర్పించాలని రాష్ట్ర కేంద్రం నుండి నిధులు తెస్తానని ప్రాజెక్టుల ద్వారా కల్పించే వినోదానికి ట్యాక్స్ వసూలు చేయాలని ట్యాక్స్ ద్వారా అట్టి ప్రాజెక్టు అభివృద్ధి చెందేలా చర్యలు చేపట్టాలని ఆయన అన్నారు.తల్లిదండ్రుల దయవల్ల మంచి పొజిషన్ వచ్చిందని, ఈ పొజిషన్ లో మనం చేసే కష్టం వల్ల మంచి పేరు రావాలని, మనకు సంతృప్తి కలగాలని ప్రజలకు సౌకర్యాలు మెరుగుడాలని మంత్రి అన్నారు. అధికారులు స్వేచ్ఛ గా స్వతంత్రంగా ఒత్తిడి లేకుండా పనిచేయాలని నిబద్ధతతో నగర అభివృద్ధి ప్రజలకు సౌకర్యాల కల్పనపై దృష్టి పెట్టి ఖమ్మం నగరానికి మంచిపేరు తేవాలని మంత్రి తెలిపారు.ఈ సమీక్ష లో ఖమ్మం ఆర్డీవో జి. గణేష్ ట్రాన్స్కో ఎస్ఇ సురేందర్ ఖమ్మం నగర పాలక సంస్థ సహాయ కమీషనర్ సత్యనారాయణ రెడ్డి పబ్లిక్ హెల్త్ ఇఇ రంజిత్ మునిసిపల్ ఇఇ కృష్ణ లాల్ వివిధ విభాగాల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ నిర్మాణాలపై బల్దియా కొరడా

## ఆక్రమణలను ఉపేక్షించేది లేదన్న కమీషనర్ షేక్ రిజ్వాన్ భాషా

**వరంగల్, అక్షిత బ్యూరో:**

అక్రమ నిర్మాణాలపై బల్దియా కొరడా ఝులిపించింది. వరంగల్ చౌరస్తా ప్రాంతం లో నిబంధనలకు విరుద్ధం గా అక్రమ నిర్మాణాలు చేసిన వర్ణం షాపింగ్ మాల్ నిర్మాణాలను బల్దియాకు చెందిన టౌన్ ప్లానింగ్,డి ఆర్ ఎఫ్ సిబ్బంది పోలీస్ వారి సహకారం తో సిటీ ప్లానర్ వెంకన్న నేతృత్వం లో తొలగించడం జరిగిందని బల్దియా కమీషనర్ షేక్ రిజ్వాన్ భాషా తెలిపారు. ఈ సందర్భం గా కమీషనర్ మాట్లాడుతూ బల్దియా వ్యాప్తంగా ఉన్న వ్యాపారవేత్తలు బిల్డర్లు అపార్ట్మెంట్ నిర్మాణదారులు నిబంధనల మేరకు అనుమతులు తీసుకోవాలని ధ్రువీకరించిన నక్ష (ప్లాన్) ప్రకారం నిర్మాణాలు చేసుకోవాలని నగరంలో చాలావరకు అపార్ట్మెంట్ సిల్ట్ ఫ్లోర్ ప్లస్ అనుమతులు పొంది అక్రమ నిర్మాణాలు చేస్తున్నట్లు తమ దృష్టి కి వచ్చిందని, సిల్ట్, సెల్లార్ అనుమతులు అనేవి కేవలం పార్కింగ్ కోసం మాత్రమే అనే విషయాన్ని గుర్తుపెట్టుకోవాలని, అక్రమంగా నిబంధనలు పాటించని వరంగల్ చౌరస్తాలో గల వర్ణం షాపింగ్ మాల్ యాజమాన్యం బిల్డింగ్ నిర్మాణానికి సిల్ట్ ఫ్లోర్ ప్లస్ అనుమతులు పొంది దానిని కమర్షియల్ అవసరాలకు వినియోగించడమే కాకుండా రోడ్డు వైపు ఉన్న ప్రాంతాన్ని కబ్జా చేసి వాడుకోవడం జరిగిందని, వారు నిర్మించిన సెల్లార్ నిర్మాణానికి అనుమతి లేదని, ఆక్యుపెన్సి సర్టిఫికెట్ పొందకుండా ఆక్రమణలు చేపట్టారని, పూర్తిస్థాయిలో అనుమతి తీసుకోలేని కారణంగా తొలగించడం జరిగిందని అన్నారు. విద్యుత్ కనెక్షన్ ను తొలగించాల్సింది గా ఎన్ పి డి సి ఎల్ వారికి లేఖ రాయడం జరిగిందని, ఆక్రమణ నిర్మాణాల గురించి ఇప్పటివరకు సదరు యాజమాన్యానికి పలుమార్లు నోటీసులు అందజేసినప్పటికీ రాతపూర్వకంగా ఏలాంటి స్పందన లేకపోవడం వల్ల సిల్ట్ పోర్షన్ పార్కింగ్ గోడలు,రోడ్డు ను ఆక్రమించిన ఏరియా లో గల నిర్మాణాలను తొలగించడం జరిగిందని,3 రోజుల్లో నిబంధనల మేరకు పునః నిర్మాణం జరిగేలా చూడాలని ఆదేశించడం జరిగిందని, గ్రేటర్ పరిధిలో ప్రధానం గా మడికొండ,హన్మకొండ,




కాశిబుగ్గ,నక్కల గుట్ట,కే యు సి జంక్షన్,కరీంనగర్ రోడ్ తదితర ప్రాంతాల్లో ఆక్రమణలు ఎక్కువగా ఉన్నట్లు గుర్తించడం జరిగిందని, వారం లోగా అట్టి నిర్మాణాలకు సంబందించిన సవరణలు చేపట్టాలని లేకుంటే బల్దియా తరపున కటిన చర్యలు చేపడతామని కమీషనర్ తెలిపారు. మంగళ వారం ఉదయం వరంగల్ చౌరస్తా నుండి పోచమ్మ మైదాన్ వరకు చేపట్టిన ఆక్రమణ ల తొలగింపు ప్రత్యేక డ్రైవ్ లో ర్యాంప్ ల ఆక్రమణలు తొలగించినట్లు అధికారులు తెలిపారు. అదేవిధంగా హన్మకొండ జాలేశ్వరాలయం ప్రక్కన ప్రభుత్వ స్థలంలో నిర్మిస్తున్న అక్రమ నిర్మాణాన్ని తొలగించారు.

ఈ కార్యక్రమంలో బల్దియా కు చెందిన టౌన్ ప్లానింగ్,డి ఆర్ ఎఫ్, పోలీసు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆదాయం పెంచే మార్గాలను అన్వేషించాలి

(మొదటి పేజీ తరువాయి)

ప్రభుత్వంపై ప్రజల్లో అంచనాలు ఎక్కువగా ఉన్నాయని, మేనిఫెస్టోలో ప్రకటించిన హామీలన్నింటినీ నెరవేర్చేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. మహాలక్ష్మి కార్యక్రమం అమలులో ఆర్టీసీని ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకుంటుందని అన్నారు. రవాణా శాఖ పనితీరును మెరుగుపరిచేందుకు ఇంకా ఆస్కారం ఉందని, అంతర్గత ఆదాయం వనరులు పెంపొ ందించుకునె మార్గాలను కూడా అన్వేషించాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఈ ఆర్థిక సంవత్సరంలో ఆదాయ వృద్ధి ఆశించిన మేరకు రాబడులు లేనందున, వాస్తవ పరిస్థితిలకు అనుగుణంగా బడ్జెట్ ప్రతిపాదనలు రూపొందించాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. కార్పొరేషన్ నష్టాలను తగ్గించేందుకు ఆర్టీసీ చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. ఆర్టీసీ ఖర్చులను తగ్గించేందుకు చర్యలు తీసుకోవాలని, అలాగే మెట్రోరైలు తరహాలో ఆదాయం వచ్చే మార్గాలను అన్వేషించాలని కోరారు. పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలపై ఆందోళన వ్యక్తం చేశారు. రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు వివిధ నమూనాలను అధ్యయనం చేయాలని రవాణా శాఖ అధికారులను కోరారు. బీసీ రెసిడెన్షియల్ పాఠశాలల పనితీరును మెరుగుపరి చేందుకు అధికారులు ప్రాధాన్యమివ్వాలని కోరారు. చేతివృత్తుల వారి నైపుణ్యాలను పెంపొందించేందుకు వివిధ పథకాలపై సమగ్ర అధ్యయనం చేయాలని ఆయన కోరారు.మహాలక్ష్మి పథకాన్ని విజయవంతంగా అమలు చేయడం వల్ల కొత్త బస్సులను కొనుగోలు చేయల్సిన అవసరం ఏర్పడిందని అదేవిధంగా ఆర్టీసీలో రిక్రూట్‌మెంట్లు కూడా చేపట్టాలని డిమాండ్ ఉందని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. బీసీ సంక్షేమ శాఖ ద్వారా రెసిడెన్షియల్ పాఠశాలలు, కల్యాణలక్ష్మి, స్కాలర్‌షిప్‌లు, వివిధ వెనుకబడిన తరగతుల కార్పొరేషన్‌లకు ఆర్థిక సహాయం శాఖ వంటి పథకాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు. వెనుకబడిన తరగతుల వారి కోసం ప్రతి జిల్లాలో స్టడీ సర్కిల్‌ను ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.బీసీ గురుకులాలకు సొంత భవనాలు ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం నిధులు మంజూరు చేయాలని, ప్రస్తుతం సంవత్సరానికి 300 మందికి ఓవర్సీస్ స్కాలర్ షిప్ మంజూరు చేస్తుండగా వాటిని మరింత మందికి పెంచాలని కోరారు. కుల వృత్తుల్లో ఉన్నవారికి స్కిల్ డెవలప్మెంట్ లో శిక్షణ ఇచ్చేందుకు అధ్యయనం చేయాలని సూచించారు. ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, రోడ్లు, భవనాల శాఖ ముఖ్య కార్యదర్శి శ్రీనివాస్‌రాజు, సమావేశంలో పాల్గొన్నారు.

# సాగర్ ఎడమ కాలువకు నీటిని విడుదల చేయాలి

పంట పొలాలను కాపాడాలి

భూగర్భ జలాలను పెంపొందించాలి

రైతు సంఘం ఆధ్వర్యంలో ర్యాలీ, ధర్నా





**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

నాగార్జునసాగర్ ఎడమ కాలువకు నీటిని విడుదల చేయాలని రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి డిమాండ్ చేశారు. తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో మంగళవారం సిపిఎం కార్యాలయం నుండి రాజీవ్ చౌక్ మీదుగా బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆర్డీఓ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాగార్జునసాగర్ ఎడమ కాలువ ఆయకట్టు పరిధిలో రైతులు వరి నాట్లు వేసుకున్నారని చెప్పారు. సాగునీటి విడుదల అవుతుందని కొందరు, బోర్లు బావుల కింద మరికొందరు రైతులు వరి నాట్లు వేసుకున్నారని ఇప్పుడు భూగర్భ జలాలు తగ్గిపోయి బోర్లు బావులు ఎండిపోతున్నాయని వాపోయారు వర్షాలు లేక వాగులు చెరువులు కూడా ఎండిపోయాయని దీంతో సాగు తాగునీటి కరువు ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు జిల్లాలో 30% మేరకు రైతులు వరి నాట్లు వేసుకున్నారని పంట పొలాలు పొట్ట దశలకు చేరుకున్నాయని ఇప్పుడు నీరు అందక పంట పొలాలు ఎండిపోతున్నాయని తెలిపారు నాగార్జునసాగర్ ప్రాజెక్టులో 520 అడుగుల నీటిమట్టం ఉందని అందులో నుంచి 15 టీఎంసీ నీటిని వాడుకోవడానికి అవకాశం ఉందని పది రోజులపాటు ఎడమ కాలువ నీటిని విడుదల చేసి చెరువులు కుంటలు నింపి భూగర్భ జలాలను పెంపొందించాలన్నారు. దాని ఫలితంగా ఎండిపోయే పంట పొలాలు కూడా చేతికి వస్తాయని తెలిపారు. అవసరమైతే కర్ణాటక ప్రభుత్వంతో మాట్లాడి ఆల్మట్టి ప్రాజెక్టు నుండి నీటిని తెప్పించుకొని పంట పొలాలను కాపాడాలని కోరారు. అనంతరం కార్యాలయంలో వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, నాయకులు నూకల జగదీష్ చంద్ర, రాగిరెడ్డి మంగారెడ్డి రవినాయక్ డాక్టర్ మల్లు గౌతమ్ రెడ్డి రేమిడాల పరశురాములు, వినోద్ నాయక్, శశిధర్ రెడ్డి, తిరుపతి రామ్మూర్తి, ఎండి అంజాద్, పగిడోజు రామ్మూర్తి, కంచర్ల ఊర్మిల, గోలి వెంకట్ రెడ్డి, పోలేపల్లి గోవింద్ రెడ్డి, సిహెచ్ సైదమ్మ, గాయం వీరారెడ్డి, కోడిరెక్క మల్లయ్య, పాపానాయక్, పిల్లుట్ల సైదులు, సత్యనారాయణరావు నాగేంద్ర, ఖాజా మైనుద్దీన్, చౌగాని వెంకన్న, వదూద్, సైదా నాయక్, జగన్ పాల్గొన్నారు.

# కబ్జాదారుల కబంధ హస్తంలో కుంటలు....

జాడ లేని ఇరిగేషన్..రెవెన్యూ అధికారులు..

నేటికీ కుంటల.పై వార్తలు రాసిన పట్టించుకోని అధికారులు. చర్యలు.శూన్యం..

నాడు మొండికుంటలో కూల్చివేత్తలు నేడు.

అక్రమ నిర్మాణం సక్రమం...

కబ్జాదారుల అక్రమాలకు చెక్ పెట్టేది ఎవరు..?

**మేడ్చల్, అక్షిత బ్యూరో :**

తెలంగాణ రాష్ట్ర లో ప్రభుత్వం చేపడుతున్న పర్యావరణ.పరిరక్షణకు పకడ్బందీగా.భూ సవరణలో రాష్ట్ర.ప్రభుత్వం నీటి వనరులకు పరిరక్షించుకోవాలని పలు సభలు సందర్భాలలో విన్నాం కానీ. దుండిగల్ గండి మైసమ్మ మండల పరిధిలో.బౌరంపేట్ మొండి కుంట ఎఫ్టి ఎల్ల్ లో సర్వేనెంబర్ 244 ఈ కుంట విస్తరణ నాలుగు ఎకరాల.20 గుంటల సుమారుగా భారీ కాంపౌండ్ వాల్ నిర్మాణం జరిగిందని స్థానికుల సమాచారం. మేరకు నాడు..కూల్చివేత్తలు చేపట్టారు.నేడు..అదే కుంటల్లో అక్రమ నిర్మాణం సక్రమం ఎలా జరిగింది. రెవెన్యూ ఇరిగేషన్ అధికారులు కబ్జాదారులతో ములకతైనట్టేనా.? అని పలు అనుమానాలకు తావిస్తుందని. వినికిడి.. చింతలకుంట. పై . వార్తలు.రాసిన చర్యలు మాత్రం చేపట్టని అధికారులు..బఫర్ జూన్ లో ఏకంగా టిప్పర్లతో మట్టి పోసి ప్లాటుగా ఏర్పాటు చేస్తున్నారు. అటువైపు కన్నెత్తి చూడని ఇరిగేషన్ రెవెన్యూ అధికారులు. చింతలకుంట సర్వేనెంబర్.74 విస్తీర్ణ 12 ఎకరాల 17 గుంటలు ఇప్పుడు ఈ కుంట కబ్జాదారుల దాహానికి రోజురోజుకు. కానరాకుండా కనుమరుగై. పోతున్నది..సారగూడెం లో గంగన్న కుంటలో. బఫర్ జూన్లో నిర్మాణాలు.ఎక్కడ చూసినా చెరువులు. కుంటలు అక్రమదారుల కబ్జాదారుల దాహానికి. బలైపోతున్నాయి ప్రతి చెరువు కుంటలు అక్రమాలే. చెరువు నాలాల సైతం వదలని. కబ్జాదారులు రోజురోజుకు కానరాకుండా కనుమరుగై పోతున్నాయి.అడ్డుకొని వాటిని. కాపాడవలసిన. ఇరిగేషన్ రెవెన్యూ.అధికారులు చూసి చూడనట్లు వదిలేస్తున్నారు. ఇప్పటికి. అయినా ఉన్నత అధికారులు స్పందించి. చింతలకుంట గంగన్న కుంట. పడిగే సముద్రం. కుంటలలో కబ్జాలను అడ్డుకొని కుంటలను రక్షించవలసిందిగా. ప్రజలు కోరుతున్నారు...








# చివరి గ్రామానికి నీరు అందాలి.

మరమ్మతులకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలి

జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావ్.



**సూర్యాపేట /అక్షితప్రతినిధి:**

వచ్చేవేసవిలో జిల్లాలో ఎక్కడ కూడా నీటి ఎద్దడి రాకుండా పటిష్ఠ నివారణ చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావ్ మిషన్ భగీరథ ఇంజనీర్లను కలెక్టర్ ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జి.పిలు, మున్సిపాలిటీలలో మిషన్ భగీరథ నీటి సరఫరా పై నిర్వహించిన సమావేశంలో ఆదనపు కలెక్టర్ సి.హెచ్. ప్రియాంక, సి.ఈ చెన్నారెడ్డిలతో కలసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మిషన్ భగీరథకి సంబంధించి న సమస్యలు 22 ఉండగా ముందుగా ఫిబ్రవరి 15 వరకు కనెక్షన్లు, పైప్ డ్యామేజ్ ల 14 పనులను సత్వరమే పూర్తి చేయాలని అలాగే మిగిలిన 8 మేజర్ పనులను ఫిబ్రవరి మాసం చివరి నాటికి పూర్తి చేయాలని సంబంధిత ఏజెన్సీలను, ఇంజనీర్లను ఆదేశించారు. వచ్చే వేసవి లో జిల్లాలోని ప్రతి ఇంటికి మిషన్ భగీరథ నీరు అందాలని ఆదిశగా చర్యలు చేపట్టాలని సూచించారు. తదుపరి నియోజక వర్గాల వారీగా మిషన్ భగీరథ పనులను సమీక్షించారు. ఈ సమావేశంలో సి.ఈ. ఓ సురేష్, ఈ.ఈ లు అరుణాకర్ రెడ్డి, శ్రీనివాస్, డి.పి.ఓ యాదయ్య, ఎంపీడీఓ లు, ఎంపీ ఓలు తదితరులు పాల్గొన్నారు.

# గణతంత్ర వేడుకలు ఏర్పాట్లు



**యాదాద్రి భువనగిరి అక్షిత ప్రతినిధి**

మంగళవారం నాడు జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టర్ ఏ.భాస్కర్ రావు భువనగిరి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జనవరి 26వ తేదీన నిర్వహించబడే భారత గణతంత్ర దినోత్సవ వేడుకలకు సంబంధించిన ఏర్పాట్లను పరిశీలించారు.కార్యక్రమంలో భువనగిరి రెవిన్యూ డివిజనల్ అధికారి అమరేందర్, అసిస్టెంట్ పోలీస్ కమి షనర్ వెంకట్ రెడ్డి, మున్సిపల్ కమీషనర్ నాగిరెడ్డి, తాసిల్దార్ అంజి రెడ్డి, జిల్లా యువజన అధికారి ధనుంజయ్, అధికారులు ఉన్నారు.

# కుక్కల దాడిలో మృతి చెందిన లేగ దూడ...

**జనగామ, అక్షిత ప్రతినిధి:**

జనగామ జిల్లా బచ్చన్నపేట మండలంలో కుక్కల బెడదతో పలు గ్రామాల్లో గొర్ల మందల పై దాడి చేస్తుండడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. జనగామ జిల్లా, బచ్చన్నపేట మండలం, కొన్నే గ్రామంలో మంగళవారం ఉదయం పిట్టల కేశవులకు చెందిన లేగా దూడ కుక్కల దాడిలో మృతి చెందింది. సుమారు దాని విలువ 10వేల రూపాయలు ఉంటుందని, ప్రభుత్వం ఆదుకోవాలని రైతు పిట్టల కేశవులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

# మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేయాలి...

## -మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి...

## -ఎమ్మెల్యే.కు వినతిపత్రం అందజేత...



**మేడ్చల్, అక్షిత బ్యూరో:**

కుత్బుల్లాపూర్ నియోజక వర్గం లో సిఐటియు దుండిగల్ మండల కన్వీనర్ లింగస్వామి..మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కారం చేయాలని మున్సిపల్ కార్మికులందరినీ ప్రభుత్వ ఉద్యోగులుగా. గుర్తించి కనీస వేతనం 26000 ఇవ్వాలని సిఐటియు దుండిగల్ మండల కమిటీ ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మెల్యే కేపీ వివేకానంద కార్యాలయంలో కలిసి కార్మికుల సమస్యలు వినతిపత్రం రూపంలో ఇవ్వడం జరిగింది కార్మికులకు కనీస సౌకర్యాలు కల్పించాలని వారికి ప్రతినెల సబ్బులు కొబ్బరి నూనెలు ఆరోగ్య పరికరాలు ఇవ్వాలని అదేవిధంగా ప్రమాదంలో కార్మికులు మరణిస్తే 25 లక్షల ఇన్సూరెన్స్ పథకాన్ని ప్రవేశపెట్టాలని దాన సంస్కారాలకు 30 వేల రూపాయలు ఇవ్వాలని కోరారు అదేవిధంగా వయసు మీరిన కార్మికులనుతొలగిస్తే వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించి రిటైర్మెంట్ బెనిఫిట్ గా పది లక్షలు వారసులు లేని వారికి 15 లక్షలు ఇవ్వాలని కోరారు మున్సిపల్ కార్మికులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందే విధంగా చర్యలు తీసుకోవాలని పెన్షన్లు ఇల్లు లేని వారికి ఇళ్ల స్థలాలు ఇవ్వాలని తెలిపారు. సందర్భంగా.సమస్యలన్నీ విన్నటువంటి ఎమ్మెల్యే.మాట్లాడుతూ తన పరిధిలో ఉన్నటువంటి సమస్యలు పరిష్కారం చేస్తానని సంబంధిత అధికారులతో మాట్లాడి కార్మికులకు రావలసినటువంటి బట్టలు సబ్బులు నూనెలు చెప్పులు ఆరోగ్య పరికరాలు వచ్చే విధంగా చేస్తానని సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కార అయ్యే విధంగా చూడాలని అన్నారు ఈ కార్యక్రమంలో సిఐటియు మున్సిపల్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు .సత్యం .నరసింహ .ఎల్లయ్య .సురేందర్ .పెంటేష్.మధు .రవి .జగన్ .జయేందర్ .అమృత బాలమణి .సుశీల .తదితరులు పాల్గొన్నారు.

# జనగామలోని అన్ని వార్డుల్లో నూతన కమిటీలు ఏర్పాటు చేయాలి...!

## డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాపరెడ్డి ...!!



**జనగామ ,అక్షిత ప్రతినిధి:**

జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో జనగామ పట్టణ కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటి సభ్యుల సమావేశము మంగళవారం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, జనగామ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ కొమ్మూరి ప్రతాప్ రెడ్డి హాజరై మాట్లాడుతూ అన్ని వార్డులలో సామాజిక సమతుల్యత పాటించాలని, అన్ని వర్గాలకు వార్డు కమిటీ ఎన్నికలలో ప్రాతినిథ్యం కల్పించాలని అన్నారు. పార్టీని క్షేత్రస్థాయి నుండి అన్ని ఎన్నికలకు సిద్ధం చేయాలని సమన్వయ కమిటీ సభ్యులకు పిలుపునిచ్చారు. అలాగే పాఠశాల యాజమాన్య కమిటీలు కూడా ఏర్పాటు చేసి పాఠశాల అభివృద్ధికి తోడ్పాటు అందించాలని తద్వారా ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్నటువంటి విద్యార్థిని విద్యార్థులకు కొత్త భవిష్యత్తు లభిస్తుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పాఠశాలల అభివృద్ధికి ఎంతో కృషి చేస్తుందని దాన్ని యాజమాన్య కమిటీల ద్వారా విద్యార్థుల నూతన భవిష్యత్తుకు దారులు వేయాలని జనగామ జిల్లాలోని కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యులు చెంచారపు శ్రీనివాస్ రెడ్డి, జనగామ పట్టణ మాజీ అధ్యక్షులు చెంచారపు బుచ్చిరెడ్డి అధ్యక్షత వహించిన జనగామ పట్టణములో 30 వార్డు లకు గాను వార్డు పార్టీ కమిటిలతో పాటు, అనుబంధ సంఘలైన యువజన కాంగ్రెస్, మహిళ కాంస్, బిసి సిల్, ఎస్సీ సెల్స్, మైనార్టీ సెల్ అన్ని చోట్ల నిర్మాణము చేయలాని నిర్ణయించామన్నారు. కమిటీల నిర్మాణము అయ్యేవరకు సమస్వయ కమిటీ సభ్యులు పార్టీ ఇచ్చిన షెడ్యూల్ ప్రకారము సమయపాలన పాటిస్తూ ఆయా వార్డులలో ఉన్న సామాజిక వర్గాలను సమతుల్యతను పాటిస్తూ కాంగ్రెస్ పార్టీ నియమ నిబంధనలకు లోబడి కమిటీలు పూర్తి చేసి పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జనగామ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షరాలు బడికే ఇందిరా కృష్ణస్వామి, జనగామ జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బనుక శివరాజ్ యాదవ్, ఉమ్మడి వరంగల్ జిల్లా మాజీ అధికార ప్రతినిధి మేడ శ్రీనివాస్,ఆలేటి సిద్దిరాములు, జనగామ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ గంగర బోయిన మల్లేష్, 16వ వార్డు కౌన్సిలర్ గదాపాక రాంచందర్, 17వ వార్డు కౌన్సిలర్ జక్కుల అనిత వేణుమాధవ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చెంచరాపు కరుణాకర్ రెడ్డి, బోట్ల నర్సింగరావు,రంగు రవి మైనార్టీ సెల్ నాయకులు యండి అజారుద్దీన్, జనగామ నియోజకవర్గ సోషల్ మీడియా కన్వీనర్ పిట్టల సతీష్, జాయ మల్లేష్, మోర్తల ప్రభాకర్, బోరెల్లి సిద్దులు, తదితరులు పాల్గొన్నారు.

# నూతన రేట్ల ఒప్పందం వెంటనే అమలు చేయాలి.



**సూర్యాపేట/అక్షితప్రతినిధి:**

సూర్యాపేట పట్టణ పర్టిసైడ్స్ అండ్ సీడ్స్ షాప్ లో పని చేసే హమాలీ పాత రేట్ల ఒప్పందం జరిగి రెండు సవంత్సరాలు దాటిందని వెంటనే నూతన రేట్ల ఒప్పందం కు యాజమాన్యం ముందుకు రావాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు మంగళవారం వ్యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు.జనవరి 2024 నాటికి పాత రేట్లు కాలపరిమితి దాటి పోయిందని 7.01.2024 న పర్టిసైడ్స్ అండ్ సీడ్స్ హమాలీ కార్మికులు సీఐటీయూ ఆధ్వర్యం లో నూతన రేట్ల ఒప్పందం కొరకు యాజమాన్యానికి డిమాండ్ నోటీస్ ఇచ్చామని అయినా ఇంతవరకు చర్చలకు రాకపోవడం అన్యాయమని నెమ్మాది తెలిపారు. ఈ సమావేశం లో యూనియన్ అధ్యక్షుడు ఎరుకల వెంకన్న, కార్యదర్శి అర్వపల్లి, కోశాధికారి సత్యనారాయణ, శ్రీను, లింగాయ్య, నారాయణ, శంభయ్యా తదితరులు పాల్గొన్నారు.

# వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్ సీట్ బెల్ట్ తప్పనిసరిగా ధరించాలి

## -మద్యం సేవించి వాహనాలు నడపవద్దు

## -ఖమ్మం రవాణా శాఖ అధికారి ఎండి గౌష్ పాషా

**ఖమ్మం/అక్షిత బ్యూరో :**



ద్విచక్ర వాహనదారులు కారు నడిపేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ సీట్ బెల్ట్ ధరించాలని ఖమ్మం రవాణా శాఖ అధికారి ఎండి గౌస్ పాషా పేర్కొన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ ప్రయాణాలు చేసేటప్పుడు కచ్చితంగా జాగ్రత్తలను పాటించాలని సూచించారు. ద్విచక్ర వాహనాలపై వెళ్లేటప్పుడు డ్రైవర్ తో పాటు వెనుక కూర్చున్న వ్యక్తికి కూడా హెల్మెట్ ఎంతో అవసరమన్నారు.కారులో వెళ్లేటప్పుడు తప్పకుండా సీటు బెల్టును వాడాలన్నారు. ముఖ్యంగా మద్యం సేవించినప్పుడు ఏమాత్రం కూడా వాహనాల జోలికి వెళ్ళకూడదన్నారు. మద్యం మానవుల్లోని నరాల్లోకి వెళ్లి నిద్రావస్థకు వెళ్తామని అలాంటప్పుడు నిద్రతో పాటు రాత్రి వాహనాలు వెలుగుల డబుల్ గా కనిపించడంతో ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉందన్నారు. అదేవిధంగా రోడ్డుపక్కన ఉన్న సిగ్నల్స్ ను వాటి విలువను తెలుసుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు.సిగ్నల్స్ సూచిక బోర్డుల ద్వారా ప్రమాదాలను అరికట్టవచ్చునన్నారు.మూల మలుపులు వద్ద ఓవర్టేక్ చేయవద్దని పూర్తిగా ఎడమవైపు వెళ్ళాలని సూచించారు. అదేవిధంగా ఎక్కడైనా ప్రమాదాలు జరిగి ఎవరైనా ప్రాణాపాయ స్థితిలో ఉంటే వారికి వెంటనే ప్రథమచికిత్సతో పాటు 108 101 104లకు సమాచారం అందించి వారి ప్రాణాలను కాపాడిన వారమవుతాయన్నారు.ఎంతో ఖర్చుపెట్టి వ్యయ ప్రయాసాలు ఓర్చి ఇంజనీర్ డాక్టర్ ను తయారుచేస్తే వారు రోడ్డు ప్రమాదాలు వల్ల బలైతే ప్రభుత్వ ఖజానాకు భారీగా నష్టం వాటిల్లే ప్రమాదం ఉందన్నారు. అంతేకా కుండా ఆ కుటుంబాలు వీధిన పడతాయని వీటన్నిటిని గమనించి వాహనాలు నడపాలని సూచించారు. మన ప్రాణాలలో కాపాడటం తో పాటు ఎదుటి వచ్చే వారి ప్రాణాలను కాపాడటానికి సహకరిం చాలన్నారు.ఈ మాస ఉత్సవాలు ఇప్పటినుండి ఫిబ్రవరి 14 వరకు నెల రోజులు పాటు స్కూల్స్ కాలేజీలు యువతకు అవగాహన సదస్సులు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.ఈ సూచనలపై వాహనదారులు అందరూ అవగాహన కలిగి ఉండాలన్నారు.

# సురేందర్ రావు మృతి పట్ల సీపీఐ చేర్యాల మండల కమిటీ నివాళులు

చేర్యాల,జనవరి 23 అక్షిత ప్రతినిధి: చేర్యాల పట్టణానికి చెందిన కల్వకోట సురేందర్ రావు (80) అనారోగ్యంతో మృతి చెందారు. వారి మృతి పట్ల సీపీఐ నాయకులు మంగళవారం ఆయన పార్థివ దేహంపై పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్ మాట్లాడుతూ సురేందర్ రావు తనకు ఉండబడే వందల ఎకరాల భూమిని ప్రజలకు ఉపయోగపడే విధంగా చేర్యాల బస్టాండ్, వ్యవసాయ మార్కెట్ యార్డు, ప్రభుత్వ జూనియర్ కళాశాలకు స్థలాన్ని భూమి దానం చేసి ప్రజల గుండెల్లో స్థిరస్థాయిగా నిలిచారని, ఇలాంటి సేవలు చేసిన గొప్ప వ్యక్తి సురేందర్ రావు అని కొనియాడారు. నివాళులర్పించిన వారిలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు ఈరి భూమయ్య, సిపిఐ డివిజన్ కమిటీ సభ్యులు జంగిలి యాదగిరి, నంగి కనకయ్య, తిగుల్ల కనకయ్య, మహేందర్ రెడ్డి, శ్రీనివాస్ లు తదితరులు ఉన్నారు.



# గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించే విధంగా ఏర్పాట్లు చేయాలి

## అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ సిహెచ్. శివలింగయ్య.



**జనగామ, అక్షిత ప్రతినిధి:**

జిల్లా కలెక్టరేట్లో ఈనెల 26న జరిగే గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలని, అందుకు అవసరమైన ఏర్పాట్లను ఆయా శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి విజయవంతం చేయాలని కలెక్టర్ శివలింగయ్య అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో గణతంత్ర దినోత్సవ వేడుకల నిర్వహణపై సంబంధిత శాఖ అధికారులతో డిసిపి సీతారామ్, అదనపు కలెక్టర్లు రోహిత్ సింగ్, పర్మర్ పింకేష్ కుమార్ లతో కలిసి జిల్లా కలెక్టర్ సిహెచ్. శివలింగయ్య ముందస్తు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో జాతీయ భావం ఉట్టిపడేలా ఘనంగా నిర్వహించాలని, అందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లను అధికారులు సమన్వయంతో చేయాల్సిందిగా సూచించారు. గణతంత్ర దినోత్సవం రోజున జాతీయ పతాకావిష్కరణలో జిల్లా అధికారులతో పాటు సంబందిత శాఖల సిబ్బంది పాల్గొనే విదంగా శాఖల అధికారులు ఆదేశాలు జారీ చేయాలని ఆయన స్పష్టం చేశారు, అలాగే కలెక్టరేట్ జాతీయ జెండా ఆవిష్కరణ పరిసర ప్రాంతాలలో పారిశుద్ధ్యం నిర్వహణకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. గణతంత్ర దినోత్సవం వేడుకలలో వివిధ శాఖల తరపున స్టాల్స్ ఏర్పాటు చేయాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ప్రముఖులకు, పురప్రముఖులకు , అతిథులకు గణతంత్ర దినోత్సవ ఆహ్వానపత్రాలను అందచేయాలని కలెక్టర్ అధికారులకు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఉత్తమ సేవలందించిన ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు అందించే కార్యక్రమాలను రెవెన్యూ శాఖ పర్యవేక్షించాలన్నారు. జిల్లా ప్రగతి పై రూపొందించే సందేశం కాపీ ల తయారు ఏర్పాట్లను సీపీవో చూడాల్సిందిగా కలెక్టర్ పేర్కొన్నారు. సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ బాధ్యతలను విద్యాశాఖ అధికారులు చేపట్టాలన్నారు. అలాగే జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయాలని తెలిపారు. గణతంత్ర దినోత్సవ వేడుకల్లో విద్యుత్తు సరఫరాకు ఎలాంటి అంతరాయం, ఆటంకం లేకుండా నిరంతరం సరఫరా చేసే విధంగా విద్యుత్ శాఖ అధికారులు ఇప్పటి నుంచే ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని విద్యుత్ శాఖ అధికారులకు సూచించారు. గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఎలాంటి ఇబ్బందులు, పొరపాట్లు జరగకుండా సంబంధిత శాఖల అధికారులు అవసరమైన అన్ని ఏర్పాట్లను చేసుకోవాలని కార్యక్రమం విజయవంతమయ్యేలా అందరి సహకారంతో పని చేయాల్సిందిగా కలెక్టర్ స్పష్టం చేశారు. ముందస్తుగా ఫైర్ ఇంజను సిద్దంగా ఉండాలని, మంచినీటి వసతులు కల్పించాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.

**ఓటర్ దినోత్సవం ఏర్పాట్లపై అధికారులతో సమీక్ష...**

అనంతరం ఈ నెల 25వ తేదిన జాతీయ ఓటర్ల దినోత్సవం ఏర్పాట్లపై సంబంధిత అధికారులతో సమీక్షిచారు. ఈ సందర్భంగా కలెక్టర్ సిహెచ్. శివలింగయ్య మాట్లాడుతూ ఓటు హక్కు ప్రముఖ్యత పై యువతి, యువతులకు అవగహన కల్పించేవిధంగా చూడాలని, ఈ కార్యక్రమానికి 18 సంవత్సరాలు నిండి ఓటు హక్కును పొందిన నూతన ఓటర్లను, దివ్యాంగులను, జిల్లాలో ఇప్పటికే ఓటు హక్కు పొందిన ట్రాన్‌జెండర్సను, 100 సంవత్సరాలు నిండిన సీనియర్ సిజన్స్ను పాల్గొనే విధంగా చూడాలని, ర్యాలీ, మానవహారాలు, ఓటు హక్కు పై ప్రతిజ్ఞ వంటి కార్యక్రమాలు నిర్వహణకు ప్రణాళిక లు రూపొందించుకుని ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో విధ్యుత్ శాఖ ఎస్ ఇ టి. వేణుమాధవ్, ఎస్ ఇ కలెక్టరేట్ ఏవో రవీందర్, సిపిఓ ఎస్.కె. ఇస్మాయిల్ , జిల్లా విద్యాశాఖ అధికారి కే రాము, జిల్లా పౌరసరఫరాల అధికారిణి రోజా రాణి, ఎక్సైజ్ శాఖ పర్యవేక్షకురాలు కృష్ణవేణి, డి సి హెచ్ ఎస్ కోఆర్డినేటర్ డా// సుగుణాకర్ రాజు, ఆర్‌టిసి డిఎం జోత్స్న, మున్సిపల్ ఇంచార్జ్ కమిషనర్ చంద్రమౌళి, బిసి వెల్ఫేర్ అధికారి రవిందర్, జిల్లా ఉద్యానవన, హర్టికల్చర్ అధికారి ఆర్.కె. లత, జిల్లా సంక్షేమ అధికారి కె. జయంతి , వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సుభాష్ చంద్రబోస్ 127 వ జయంతి వేడుకలు

**చేర్యాల,జనవరి 23**

**అక్షిత ప్రతినిధి:**



నేతాజీ సుభాష్ చంద్రబోస్ 127 వ జయంతి సందర్భంగా, మంగళవారం చేర్యాల మండల కేంద్రంలోని పంచతంత్ర పాఠశాల లోని విద్యార్థులు, ప్రిన్సిపాల్ మరియు ఉపాధ్యాయులు కలిసి సుభాష్ చంద్రబోస్ చిత్రపటానికి పూలమాలవేసి కేక్ కట్ చేసి స్వీట్లు పంచుతూ ఘనంగా జయంతి వేడుకలు జరుపుకున్నారు. అనంతరం పట్టణంలోని నేతాజీ సుభాష్ చంద్రబోస్ విగ్రహానికి కూడా పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులతో కలిసి పూలమాలలు వేసినారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ నేతాజీ సుభాష్ చంద్రబోస్ వారి జీవిత చరిత్రను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాలకు చెందిన ప్రిన్సిపాల్ మరియు ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# దేశం కోసమే నేతాజీ జీవితం అంకితం

**నేతాజీ కన్నా కలలు అందరు కలిసి సాధించాలి..**

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**

మంగళ వారం నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతిని పురస్కరించుకుని నల్లగండ్ల గ్రామంలోని నేతాజీ సుభాష్ చంద్రబోస్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్ ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా నేతాజీ సేవలను గుర్తు చేసుకుంటూ నివాళులర్పించారు.శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలోని నల్లగండ్ల గ్రామంలో స్థానిక నాయకుల ఆధ్వర్యంలో జయంతి వేడుకలు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్ హాజరయ్యారు.నేతాజీ తన జీవితం అంత దేశం కోసం అంకితం చేశారని గుర్తుచేసుకున్నారు.నేతాజీ జీవితం దాదాపు అజ్ఞాతవాసం లాంటిదేనని, జీవితంలో ఎక్కువ భాగం ప్రవాసంలో గడిపారన్నారు..దేశం కోసం తన సర్వస్వం త్యాగం చేశాడని.ప్రపంచం మొత్తం నేడు భారత్ వైపు చూస్తోందన్న,నేతాజీ కన్నా కలలు అందరు కలిసి వాటిని సాధించాలని,నేతాజీ సుభాష్ చంద్రబోస్ చూపిన మార్గంలో నడవాలని పిలుపునిచ్చారు .తద్వారా ప్రపంచంలో శాంతి,సౌభ్రాతృత్వాన్ని వ్యాప్తి చేయవచ్చన్నారు..ఈ కార్యక్రమంలో నాయకులు విష్ణువర్ధన్ రెడ్డి,శ్రీ కృష్ణ యూత్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి,బలరాజ్ యాదవ్,గౌరవ అధ్యక్షులు మల్లికార్జున్ యాదవ్,యాదగిరి,శివ గౌడ్,విజేందర్ రెడ్డి,మోహన్ రెడ్డి,రాజు ముదిరాజ్,ప్రవీణ్ ముదిరాజ్, బాలకృష్ణ, జగదీశ్,వెంకటేష్ ముదిరాజ్,రాజేందర్ తదితరులు పాల్గొన్నారు..



# ఇబ్రహీంపట్నం మండల టీఎస్ యు టి ఎఫ్ నూతన కమిటీ ఎన్నిక

రంగారెడ్డి అక్షిత ప్రతినిధి: రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో గల ఎంపీపీ ఎస్ గర్ల్స్ ఇబ్రహీంపట్నం పాఠశాలలో మంగళవారం రోజు ఇబ్రహీంపట్నం మండల యుటిఎఫ్ ఎన్నికల జరిగాయి. ఈ సందర్భంగా టి ఎస్ యు టి ఎఫ్ రాష్ట్ర కమిటీ సభ్యురాలు ఎన్ సుగంధ మాట్లాడుతూ ఉపాధ్యాయుల సంక్షేమం, విద్యా రంగ అభివృద్ధికి నిరంతరం పాల్పడుతున్న ఏకైక సంఘం టీఎస్ యుటిఎఫ్ అని తెలియజేశారు. ఇబ్రహీంపట్నం నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది.అధ్యక్షులుగా వై రామకృష్ణ, ప్రధాన కార్యదర్శిగా ఎల్. కిరణ్ కుమార్ ,ఉపాధ్యక్షులుగా సిహెచ్ కృష్ణకుమారి ,శ్రీనివాస్ ,కోశాధికారిగా కె రవి ,జిల్లా కౌన్సిలర్స్ గా ఏ సత్తయ్య, ఆనంద్ కుమార్ , కాంప్లెక్స్ కన్వీనర్లుగా భాగ్యశ్రీ, సిహెచ్ పుష్ప, కే సుమలత,మండల కమిటీ సభ్యులుగా డి నరసింహ లింగమయ్య ,పి అలివేలు, శ్వేత, నీలిమ, రెసిడెన్షియల్ పాఠశాల కన్వీనర్లుగా జి సైదులు వెంకటేశ్వర్లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.



# విద్యారంగ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కరించాలి..టీ.ఎస్.యూ.టీ.ఎఫ్




**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**

తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ 2024 శేరిలింగంపల్లి మండల శాఖ క్యాలెండర్ ఆవిష్కరణ మండల విద్య వనరుల కేంద్రంలో, శేరిలింగంపల్లి మరియు వివిధ మండల పరిధిలోని పాఠశాలలో జరిగిందని ఉపాధ్యాయుల సంఘం నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి ఈ. గాలయ్య, మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కొత్తగా అధికారం చేపట్టిన ప్రభుత్వానికి శుభాకాంక్షలు తెలుపుతూ గత కొన్ని సంవత్సరాలుగా పెండింగ్ లో ఉన్న విద్యారంగ సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి పరిష్కరించాలని కోరారు. ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టో లో ఇచ్చిన హామీ మేరకు ప్రభుత్వ ఉద్యోగ , ఉపాధ్యాయులందరికి వర్తింప జేస్తున్న సీపీఎస్ ను వెంటనే రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని కోరారు..

# బ్లాస్టింగ్ వల్ల ఎండి పోయిన బోరు బావులు

తీవ్రంగా నష్టపోతున్న అన్నదాతలు.
పలుమార్లు ఫిర్యాదు చేసిన
పట్టించుకోని అధికారులు.
వరి పొలాలలో రాళ్లు పడుతున్నాయని అడిగితే మీకు చేతనైతుంది చేసుకోండి అని బెదిరింపులు.
వీటన్నిటికీ కారణం గత అధికార పార్టీ నాయకులు.

గరిడేపల్లి అక్షిత న్యూస్.



గరిడేపల్లి మండలం సుభాష్ నగర్ గ్రామానికి కూత వేటు దూరంలో 107 సర్వే నెంబర్ లో గల ప్రభుత్వ భూమిలో ఏకంగా నాలుగు స్టోన్ క్రషర్ క్వారీలు కలవు. ఆ క్వారీలకు నాలుగు వైపుగా ఉన్న పంట పొలాలలో బ్లాస్టింగ్ సమయంలో రాళ్లు పడటంతో పాటు విషపూరితమైన దుమ్ము ధూళి వెదజల్లడం జరుగుతుంది. ఈ వాసన ప్రజలు అనారోగ్యాలకు గురవుతున్నారు. అంతేకాకుండా 2014 సంవత్సరం నుండి టిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత ఈ నాలుగు క్వారీ ల స్టోన్ క్రషర్ల యాజమాన్యం ఆగడాలు మితిమీరు పోయినాయి. బండలపై రిగ్గు మిషన్లతో దాదాపు 100 నుండి 150 అడుగుల వరకు 4 అంగుళాల వెడల్పుతో రంధ్రాలు చేసి 10 నుండి 15 రంధ్రాలలో మందు పాత్రలు అమర్చి ఒకేసారి బ్లాస్టింగ్ చేయడం వలన 100 నుండి 200 లారీలకు సరిపడా రాళు పగిలి కింద పడటం జరుగుతుంది. ఇది ఇలా ఉండగా పక్కనే ఉన్న పంట పొలాలలో ఈ గుట్టల పక్కన నుండి 750 నుండి 950 మీటర్ల వరకు కూడా రాళ్లు పడటం జరుగుతుంది. పంట పొలాలు ధ్వంసం అవుతున్నాయని రైతులు అడిగితే తీవ్ర భయ భ్రాంతులకు గురి చేయడం జరుగుతుంది. ముఖ్యంగా ఈ నాలుగు క్వారీలలో నిత్యం వేలాపాల లేకుండా రైతులు పంట పొలాలలో ఉండగానే బ్లాస్టింగులు చేయడం జరిగేది. అంతేకాకుండా రైతుల పంట పొలాలలో ఉన్న బోర్లు దరులు జారి పూడిపోవడమే కాకుండా భూమి ప్రకంపనల వలన కేసింగ్లు సైతం పగిలిపోవడంతో పాటు మోటార్లు ఇరుకబట్టడం జరిగింది. అధికారులకు విషయం తెలియపరచగానే క్వారీల యజమానులతో మిలాకత్ అయి క్రషర్ యాజమాన్యం కు విషయాన్ని చేరవేసేవారు. ఈ విషయాలు తిరిగి స్థానిక రాజకీయ నాయకుల వరకు వెళ్లేవి. ఈ విషయాలలో భాగంగా అధికారులకు స్థానిక నాయకులకు మూల్యం ముట్ట చెప్పేవారు. స్థానిక నాయకులు సైతం రైతులను భయభ్రాంతులకు గురి చేయడం జరుగుతుంది. మొదట బోరు వేసినప్పుడు రెండు అంగుళాలు నీరుపోసిన బోరు ఒకటి రెండు సార్లు బ్లాస్టింగ్ జరగగానే ఫెయిల్ అయ్యేవి. ఇలా ఒక్కొక్క బోరు మూడు నాలుగు సార్లు రీ బోరింగ్ చేయడం జరిగింది. ఇలా ఒక్కొక్క బోరు విషయంలో దాదాపు రెండు లక్షల వరకు ఖర్చు చేసిన రైతుల ఆవేదన కూడా ఉంది. ఒక్క కేసిపిఎల్ మాత్రమే కాకుండా ఇక్కడ ఉన్నటువంటి రాజ్యలక్ష్మి రోబో సాండ్ మిక్స్, సత్య సాయి స్టోన్ క్రషర్స్, సాయి తిరుమల స్టోన్ క్రషర్స్ లకు సంబంధించిన క్వారీలను పరిశీలన జరిపించి వాటి వల్ల జరిగే నష్టాన్ని అంచనా వేసి ఈ క్వారీలను సీజ్ చేసి రైతులకు న్యాయం చేయాలని పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ నాలుగు క్వారీలతో అబ్బిరెడ్డిగూడెం సుభాష్ నగర్ లక్ష్మీపురం సర్వారం కీతవారిగూడెం అప్పన్నపేట గ్రామాల రైతుల వేలాది ఎకరాల పంట పొలాలను కాపాడాలని పలుమార్లు గత టిఆర్ఎస్ నాయకులని సంప్రదించిన ఫలితం లేకుండా పోయింది. అంతేకాకుండా అధికార పార్టీ ప్రజా ప్రతినిధులు సైతం రైతులను తీవ్ర ఇబ్బందులకు గురి చేసేవారు. ఇకనైనా కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత తమకు న్యాయం జరుగుతుందని పలువురు రైతులు భావిస్తున్నారు.

# సమాచార హక్కు చట్టం 2024 నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించిన డాక్టర్ విరుగు నరేష్



గరిడేపల్లి అక్షిత న్యూస్.

గరిడేపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం రోజు (ఆర్టీఐ ఆక్టివిస్ట్ అసోసియేషన్)సమాచార హక్కు చట్టం కార్యకర్తల సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు గౌరవనీయులైన గద్దల ముత్తు ఆదేశాను సారం గరిడేపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ విరుగు నరేష్ సమాచార హక్కు కార్యకర్తల సంఘం రిజిస్ట్రేషన్ నెంబర్ 38/2022 నూతన సంవత్సర క్యాలెండర్ ను గరిడేపల్లి మండలం గరిడేపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు ఈ రోజు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సమాచార హక్కు చట్టం కార్యకర్తల అసోసియేషన్ నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ అనంతరం డాక్టర్ విరుగు నరేష్ మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం ప్రతి ఒక్కరికి ఎంతో ఉపయోగకరమైనదన్నారు. ఈ సమాచార హక్కు చట్టం కింద తెల్ల రేషన్ కార్డు కలిగిన వారు ఎవరైనా సరే ఏదైనా సమాచారం కావాలంటే గ్రామస్థాయిలో తెల్ల రేషన్ కార్డు జిరాక్స్ జత చేసి సమాచారం కోరవచ్చు అని తెల్ల రేషన్ కార్డు కలిగిన వారికి ఎంతటి సమాచారం అయిన సరే పూర్తి ఉచితంగా ఇవ్వాలని ఆయన అన్నారు. ఈ సమాచార హక్కు చట్టం బ్రహ్మాస్త్రం అని నేడు ప్రతి ఒక్కరూ మీమీ గ్రామాల్లో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుంచి వచ్చిన నిధులు, వాటి ఖర్చు చేసిన విధానం, మిగిలిన రూపాయలు మొదలైన ఇంకా ఎన్నెన్నో అంశాల గురించి తెల్సుకోవాలి అని ఆయన అన్నారు. ఈ సమాచార హక్కు చట్టం 2005 ను సద్వినియోగం చేసుకోవాలని ప్రతి ఒక్క ప్రభుత్వ సంస్థలు ప్రైవేట్ సంస్థల అధికారులు పిఐఓలు సమాచార హక్కు చట్టం సభ్యులకు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో గరిడేపల్లి మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ ఇరుగు నరేష్, సమాచార హక్కు కార్యకర్తల సంఘం గరిడేపల్లి సభ్యులు పెండెం పూర్ణచందు గౌడ్, పబ్లిక్ హెల్త్ నర్సు గంజి ప్రమీల, ల్యాబ్ టెక్నీషియన్ గుర్రాల ఉపేందర్, ఫార్మాసిస్ట్ సపావాత్ క్రిష్ణ నాయక్, ఎంపిహెచ్ఎ ఫిమేల్ కవిత, ఎంపిహెచ్ఎ ఫిమేల్ ఎం విజయ, ఎంపిహెచ్ఎ బి కవిత, ఎస్ ఎన్ ఓ ఎస్ రేణుక, ఆఫీస్ సబర్డినేటర్ క్రిష్ణ కుమారి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బ్రిటిష్ వారిని గడగడలాడించిన మరణం లేని యోధుడు సుభాష్ చంద్రబోస్

## అణగారిన కులాల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు రామ్ సైదులు

గరిడేపల్లి అక్షిత న్యూస్.

నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా గరిడేపల్లి మండల పరిధిలోని పోనుగోడు గ్రామములో స్ఫూర్తి యువజన సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు అనంతు కరుణాకర్ గౌడ్ ఆధ్వర్యంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అణగారిన కులాల ఐక్య వేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు రామ్ సైదులు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ అణగారిన కులాల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు రామ్ సైదులు మాట్లాడుతూ భారతదేశ దాస్య సుంఖాలాలను తెంచి వేసేందుకు మీ రక్తాన్ని మాకు ఇవ్వండి దేశానికి స్వాతంత్ర్యం తెచ్చి పెడతాను అని గొంతెత్తి చాటి స్వాతంత్ర్య పోరాటంలో బ్రిటిష్ వారిపై సంగ్రామమే సరైనదని ఆజాద్ హిందూ ఫౌజ్ సైన్యాన్ని స్థాపించి బ్రిటిష్ వారి గుండెల్లో మర ఫిరంగులు మోగించిన మహోన్నత వ్యక్తి నేతాజీ సుభాష్ చంద్రబోస్ అని అన్నారు. ఈ కార్యక్రమ%శ%లో అణగారిన కులాల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు రామ్ సైదులు పాల్గొని మాట్లాడుతూ నేడు మన పోనుగోడు గ్రామానికి చెందిన నేటి యువత అందరూ ఆ మహనీయుని ఆశయాల బాటలో నడవాలని అన్నారు. నేతాజీ యొక్క పోరాట పటిమ మనందరికీ స్ఫూర్తిదాయకం అని అణగారిన కులాల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు రామ్ సైదులు అన్నారు. మన భారత దేశంలో మనందరం ఈనాడు ఇంతటి సకల సంపదలు సౌకర్యాలతో జీవితం కొనసాగిస్తున్నామంటే ఆ మహానుభావులు దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడుతూ ప్రాణాలు అర్పించి అమరులైన యోధుల పుణ్యమని అలా భారతదేశ స్వాతంత్ర్యం కోసం పోరాడి ప్రాణాలు వదిలిన యోధులను మరిచిపోవద్దు అని అణగారిన కులాల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు రామ్ సైదులు అన్నారు. ఈ కార్యక్రమంలో చామకూరి అంజి గౌడ్, ఆర్టీసీ కండక్టర్ కటారు భాగ్యరావు, అనంతు బాల సైదులు గౌడ్, గుడిపూరి ప్రసాద్,పాలంపల్లి సైదులు గౌడ్, చామకూరి వీరబాబు గౌడ్,నందిపాటి మధు,అనంతు నవీన్ గౌడ్,మల్లయ్య, అనంతు సాయి తేజ గౌడ్, శివ ప్రసాద్, కుర్రి శివ,నాగులు, రామ్ మధు, శోభన్ బాబు, నాగరాజు, పీటర్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు..



## మంత్రి కొండ సురేఖకు శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు

వరంగల్ , అక్షితబ్యూరో:

42వ డివిజన్ కాంగ్రెస్ నాయకులు దామర కొండ కరుణాకర్ ఆధ్వర్యంలో దేవాదయ ధర్మాదాయ అటవీశాఖ పర్యావరణ శాఖ మంత్రి కొండ సురేఖ నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పూల బోకెను అందించి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు కార్యక్రమంలో కెడల చంద్రశేఖర్ మహిళా కాంగ్రెస్ నాయకులు.కానుగంటి పద్మవతి. చిట్ల. హేమలత. భకీ కల్పన.బజ్జూరి రేణుక.అడుప లలిత .బజ్జూరి నిర్మల. చిట్ల సంధ్య. లావణ్య. భకి స్వరూప. తదితరులు కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.



# సూర్యాపేట జిల్లా కేంద్రంలో తీవ్ర ఉద్రిక్తత

## అనగారిన వర్గాలపై అగ్రవర్ణాల కుట్రలు సాగనివ్వమని నినాదాలు – జిల్లా కేంద్రంలోని రైతు బజార్ అంబేద్కర్ విగ్రహం వద్ద పెద్ద ఎత్తున నిరసన, రాస్తారోకో







**సూర్యాపేట/ అక్షిత ప్రతినిధి:**

అనగారిన వర్గాలపై అగ్రవర్ణాల కుట్రలు సాగనివ్వమని సూర్యాపేట దళిత మున్సిపల్ చైర్పర్సన్ అన్నపూర్ణ పై పెట్టిన అవిశ్వాసాన్ని రద్దు చేసుకోవాలని డిమాండ్ చేస్తూ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు తలమల్ల హాసేన్ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక రైతు బజార్ అంబేద్కర్ విగ్రహం వద్ద తీవ్ర నిరసన వ్యక్తం చేయడంతో పాటు జిల్లా బిఆర్ఎస్ నాయకులు గుండగాని నాగభూషణం ఆధ్వర్యంలో తొమ్మిదో వార్డు ప్రజలంతా పెద్ద ఎత్తున ధర్నా రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా లిమాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు తలమల్ల హసేన్, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు చింతలపాటి చిన్న శ్రీరాములు, బిఆర్ఎస్ జిల్లా చైర్పర్సన్ అన్నపూర్ణపై అవిశ్వాసం అగ్రవర్ణాల కుట్రపూరిత చర్య అన్నారు. బిసి, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలు ఈ అవిశ్వాసాన్ని తిప్పికొట్టేందుకు సిద్ధం కావాలన్నారు. ఐదేళ్లు నిండకుండానే దళిత మహిళ అని చూడకుండా అవిశ్వాసం ప్రవేశపెట్టడం దుర్మార్గమైన చర్య అన్నారు. అగ్రవర్ణాల నాయకులు ఆలోచన చేయాలని మున్సిపల్ చైర్పర్సన్ పై అవిశ్వాస రద్దుకు సహకరించాలన్నారు. వ్యవస్థలో కుల వివక్ష ఇంకా పోలేదని అందుకు సూర్యాపేట మున్సిపల్ చైర్ పర్సన్ అన్నపూర్ణపై పెట్టిన అవిశ్వాసమే నిదర్శనం అన్నారు.సూర్యాపేటను శుభ్రం చేసేందుకు దళితులు కావాలి కానీ పీఠంపై కూర్చునేదుకు దళితులు పనికిరారా అని ప్రశ్నించారు. 70 ఏళ్ల మున్సిపాలిటీ చరిత్రలో రిజర్వేషన్లు జరగలేదని జనరల్ స్థానంలో దళిత మహిళకు మున్సిపల్ చైర్పర్సన్ గా మాజీమంత్రి జగదీష్ రెడ్డి అవకాశం కల్పించారని అన్నారు.నాటి నుంచి దళిత చైర్పర్సన్ను జీర్ణించుకోలేని అగ్రవర్ణాలు కుట్రపూరితంగా ఎలాగైనా దింపాలని పన్నాగాలు పన్ని నేడు దాన్ని నేడు సాధించుకునే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. 15శాతం ఉన్న అగ్రవర్ణాలు 85% ఉన్న బడుగు బలహీన వర్గాలను శాసిస్తామంటే ఊరుకునేది లేదని ఐక్యంగా ఉండి దెబ్బకు దెబ్బ కొడతామన్నారు. వెంటనే దళిత మున్సిపల్ చైర్పర్సన్ పై పెట్టిన అవిశ్వాసాన్ని ఉపసర్మరించుకోవాలని లేని పక్షంలో రాబోయే ఎన్నికల్లో కుక్కకాటుకు చెప్పు దెబ్బలా తగిన బుద్ధి చెబుతామని తీవ్రంగా హెచ్చరించారు. రాస్తారోకో సందర్భంగా ట్రాఫిక్ కు తీవ్ర అంతరాయం కలిగి వాహనాలు నిలిచి తీవ్ర ఉద్రిక్తత నెలకొనడంతో పోలీసులు కలగజేసుకొని రాస్తారో చేస్తున్న వారిని అరెస్టు చేసి పోలీస్ స్టేషన్కు తరలించడంతో పరిస్థితి సద్దుమణిగింది. ఈ కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు బోలెద్దు దశరథ, బోడ శ్రీరాములు, పాలడుగు పరశురాములు, అశోధా రవి, దాసరి దేవయ్య, దైదా వెంకన్న, మద్దూరి కుమార్లతో దళిత సంఘాల నాయకులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కథల పుస్తక ముద్రణకు యలమద్ది వెంకటేశ్వర్లు ఆర్థిక సహాయం గొప్ప అభినందనీయం



**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

తెలుగు రెండు రాష్ట్రాలలో సుప్రసిద్ధ సాహితీ సంస్థగా మన్ననలను అందుకుంటున్న అక్షరాల తోవ ఆరవ వార్షికోత్సవ సందర్భంగా వారం వారం నిర్వహించిన కవితల పోటీలు మరియు వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించిన కథల పోటీలలో బహుమతి పొందిన కథలు కవితలతో పుస్తకం రానున్న సందర్భంగా పుస్తక ముద్రణకై ఆ సంస్థ సభ్యులు అడగగానే సహృదయంతో స్పందించి 15 వేల రూపాయలను చెక్కును సాహితీ సంస్థ బాధ్యులు నామా పురుషోత్తం దాసరోజు శ్రీనివాస్ రాచమళ్ళ ఉపేందర్ కి హెచ్ఎం శంకర్రావు వైవి చేతుల మీదుగా అందచేశారు.ఈ సందర్భంగా అక్షరాల తోవ బాధ్యులు నామా పురుషోత్తం మాట్లాడుతూ వైవి యొక్క దాతృత్వాన్ని అనేకసార్లు విన్నాము.కానీ మాకు చేసిన ఈ సహాయంతో చూశాము.వారికి సాహిత్య మీద ఉన్న అభిలాష ప్రోత్సాహం మా సంస్థ ఎన్నటికీ మర్చిపోదు.వారికి మా సంస్థ తరఫున ఖమ్మం జిల్లాలోని సాహితీవేత్తలు అందరి తరపున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నానన్నారు. ఈ సందర్భంగా వైవి మాట్లాడుతూ నేను కథలు కవితలు రాయలేను కానీ రాసేవాళ్లంటే ఎనలేని ఇష్టం అందుకే అక్షరాల తోవ చేస్తున్న సాహితీ సేవ గురించి తెలుసుకున్నాను. వారు అడగగానే నిండు మనసుతో ఆర్థిక సహాయం చేయాలనిపించి చేయూతని అందించగలిగినందుకు సంతోషంగా ఉంది అన్నారు.ఈ కార్యక్రమంలో ఎన్ఎస్పి పాఠశాల ప్రధానోపాధ్యాయులు శంకర్ రావు గారు సయ్యద్ షఫీ ఉరిమళ్ళ సునంద పునాటి వెంకటేశ్వర్లు నారాయణ రావు సోలా శ్రీనివాసరావు ఉస్మాన్ అలీ రమేష్ బ్రహ్మం ఉషా కుమారి సోలా శ్రీనివాసరావు పాల్గొన్నారు.

# మండల సర్వ సభ్య సమావేశం లో పాల్గొన్న శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి

**అడవిదేవులపల్లి,అక్షిత ప్రతినిధి:**



మండల కేంద్రంలోని ప్రజా పరిషత్ కార్యా యంలో నిర్వహించిన మండల సర్వ సభ్య సమావేశం లో పాల్గొన్న మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి అధికారులతో మాట్లాడి మండల పరిధిలోని వివిధ శాఖల వారీగా పెండింగ్ లో ఉన్న పనులపై,పూర్తి చేసిన పనులపై రివ్యూ నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అడవిదేవులపల్లి మండలం పట్టణానికి దూరంగా,ఉన్నందు వలన ఇక్కడి ప్రజలకు విద్య,వైద్యం విషయంలో ఎటువంటి ఇబ్బందీ రాకుండా చూడాలని అన్నారు.అలాగే ఇక్కడ మంచి నీటి కొరత ఎక్కువగా ఉందని గ్రామస్థులు చెప్తున్నారు,కావున రాబోయే వేసవి కాలంలో మంచి నీటికి సమస్య రాకుండా చూడాలని అన్నారు.ఈ మండలంలోని అనేక గ్రామాల్లో కరెంట్ కోత కూడా అధికంగా ఉంది దానికి కూడా తొందరలో చెక్ పెట్టాలని అన్నారు.గత ప్రభుత్వం లో అధికారులు ఎలా పనిచేశారో తెలియదు కానీ మా ప్రభుత్వంలో మాత్రం పార్టీలు ముఖ్యం కాదు,ప్రజలే ముఖ్యం ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ ప్రజల కోసం అధికారులు కూడా పనిచేయాలని అన్నారు.

# రాజ్యాంగ స్ఫూర్తికి వ్యతిరేకంగా ఉన్న 2020 విద్యా విధానాలను తిరస్కరించాలి

**వరంగల్, అక్షిత బ్యూరో:**

ప్రభుత్వ విద్యను పూర్తిగా నిర్వీర్యం చేసి పేద, మధ్య తరగతి వర్గాలకు విద్యను దూరం చేసే కుట్ర అమలు చేస్తున్నారని, దానిలో భాగమే కేంద్రంలో నూతన జాతీయ విద్యావిధానం-2020 తీసుకొచ్చారని రాజ్యాంగ స్ఫూర్తికి వ్యతిరేకంగా తీసుకొచ్చిన జాతీయ విద్యా విధానం-2020 ప్రజలందరూ దీనిని తిరస్కరించాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ల్యాదల్ల శరత్ అన్నారు. మంగళవారం నాడు ఖిల్లా వరంగల్ మండలం రంగాశాయిపేట లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో సంతకాల సేకరణ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ల్యాదల్ల శరత్ మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వం విద్యా కార్పొరేటికరణ, కాషాయికరణ చేయాలని కుట్ర పన్నుతోందని అన్నారు. దేశంలో జాతీయ విద్యా విధానం(ఎన్ఈపి) వల్ల దాదాపు 90% విద్యార్థులు నాణ్యమైన విద్య పొందే హక్కును కోల్పోతారని, విద్యా వ్యాపారీకరణ వలన ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ, మైనారిటీలకు సామాజిక న్యాయం దూరం చేసే విధంగా ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఒకటే పరీక్షలు నిర్వహించే సంస్థ, ఒకటే రెగ్యులేషన్ సంస్థ, ఒకటే అక్రిడిటేషన్ సంస్థ, ఒకటే ప్రమాణాలు నిర్ణయించే సంస్థలను స్థాపించడం వల్ల రాష్ట్రాల హక్కులను కాలరాస్తుందని అన్నారు. ఈ విద్యా విధానంలో ప్రైవేటు విశ్వవిద్యాలయలను, విదేశీ విశ్వవిద్యాలయాలను అనుమతిస్తారని తెలిపారు. అదేవిధంగా రాష్ట్రంలో పెండింగ్ లో ఫీజు రీయింబర్స్మెంట్ స్కాలర్షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని, రాష్ట్ర ప్రభుత్వం ఖాళీగా ఉన్న ఉద్యోగాల భర్తీ కోసం జాబ్ క్యాలెండర్ విడుదల చేసి, నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఇవ్వాలని అన్నారు.ఈ సంతకాల సేకరణ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ మౌటం శివ కుమార్,రజు,డేవిడ్ రోజ షాజు శివమణి కీర్తన అభిరామ్ ఠాగూర్ హస్సేన్ నీకత్ సుల్తానా హుశీన్ పొల్సన్ తదితరులు పాల్గొన్నారు.



# రైతన్నలకు ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకుంటాం...

## ప్రభుత్వవిప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రునాయక్

**మరిపెడ అక్షిత ప్రతినిధి:-**

కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వమని, వారికి ఎలాంటి సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకుంటామని ప్రభుత్వవిప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రునాయక్ అన్నారు. మంగళవారం మహబూబాద్ జిల్లాలోని వ్యవసాయ మార్కెట్లో మిర్చి కొనుగోలు కేంద్రాన్ని ప్రభుత్వవిప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రునాయక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహబూబాబాద్ మార్కెట్ అభివృద్ధిపై ప్రత్యేకదృష్టి సారిస్తామన్నారు. ప్రస్తుతం ఉన్న మార్కెట్ సరిపోవడం లేదని, 20ఎకరాల స్థలాన్ని కేటాయించి విస్తరించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ..విషయాన్ని అధికారుల దృష్టికి తీసుకవెల్లానని, ప్రభుత్వంతో చర్చించి మార్కెట్ అభివృద్ధికి, విస్తరణకు తనవంతు కృషి చేస్తానని తెలిపారు. జిల్లాకేంద్రంలో ఉన్న మహబూబాబాద్ వ్యవసాయ మార్కెట్ వచ్చే రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని రకాల చర్యలు తీసుకుంటామని, ఐదురూపాయల బోజనపథకాన్ని మహబూబాబాద్ మార్కెట్ లో అందుబాటులోకి తెస్తామన్నారు. మిర్చికొనుగోలు అంశంలో వ్యాపారులు, రైతులకు సహకరించాలని, రైతుల కష్టాన్ని గుర్తించి మంచి గిట్టుబాటుధర వచ్చేవిధంగా కేవలం వ్యాపారదృక్పదంతోనే కాకుండా విశాలహృదయంతో రైతన్నలకు సహకరించాలని వ్యాపారులను కోరారు. ఈ..సందర్భంగా వ్యాపారులు, రైతులు ప్రభుత్వవిప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రునాయక్ ను సత్కరించారు.

# వార్షిక బ్రహ్మోత్సవాల కరపత్రం ఆవిష్కరణ

**కొండపాక, జనవరి 23 అక్షిత న్యూస్.**

కొండపాక మండలం దుద్దెడ గ్రామంలో గల చారిత్రక శైవ క్షేత్రం స్వయంభూ శంభు లింగేశ్వర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాల కరపత్రాన్ని ఆలయ ప్రాంగణంలో ట్రస్ట్ పాలకమండలి సభ్యుల చేతుల మీదుగా మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రధాన కార్యదర్శి మంచాల శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు పెద్దంకుల శ్రీనివాస్ గౌడ్ లు మాట్లాడుతూ.. ప్రతి ఏటా అంగరంగ వైభవంగా నిర్వహించే జాతర మహోత్సవాలకు ఏర్పాట్లు ముమ్మరం చేశామని తెలిపారు. ఫిబ్రవరి 5, 6 , 7 తేదీలలో జరిగే వార్షిక బ్రహ్మోత్సవాలలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. చివరి రోజు ఏడవ తేదీన శివపార్వతుల కళ్యాణం నిర్వహించిన అనంతరము మహా అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని వార్షిక బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో, కోశాధికారి వడ్లకొండ శ్రీనివాస్,, ట్రస్ట్ సభ్యులు నర్రా రాఘవరెడ్డి, నూనె కుమార్ యాదవ్, మంచాల కృష్ణమూర్తి, అమిరిశెట్టి వెంకటేశం, వెంకటరమణ, దేశాయిరెడ్డి, గోనె శ్రీనివాస్ కాంగ్రెస్ నాయకులు పంజా అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

## ఫర్టిలైజర్ దుకాణాలను తనిఖీలు నిర్వహించిన ఏడిఏ పోరెడ్డి నాగమణి

**అడవిదేవులపల్లి,అక్షిత ప్రతినిధి:**

అడవిదేవులపల్లి మండల కేంద్రంలోని ముదిమాణిక్యం,బాల్నేపల్లి, అడవిదేవులపల్లి గ్రామాల్లో ఉన్నట్టువంటి ఫర్టిలైజర్ దుకాణాలను మిర్యాలగూడ ఏడిఏ పోరెడ్డి నాగమణి స్థానిక వ్యవసాయ అధికారి బి.కళ్యాణ్ చక్రవర్తి తో కలిసి ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు,ఈ కార్యక్రమంలో ఏడిఏ మాట్లాడుతూ డీలర్లు అందరూ కూడా తప్పని సరిగా స్టాక్ రిజిస్టర్స్ నిర్వహణ చేయాలని మరియు ఎరువుల నిల్వలను పొందుపరచాలని తెలియజేసారు లేని యెడల శాఖాపరమైన చర్యలు తీసుకోబడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆమె వెంట ఏఈఓ లు నరేష్,మహేష్ నాయక్ వెంకట నారాయణ ఉన్నారు.

# ఈఎస్ఎంఎస్‌పై అవగాహన కలిగి ఉండాలి





## జిల్లా కలెక్టర్ సీహెచ్. శివలింగయ్య

**జనగామ, అక్షిత ప్రతినిధి:**

ఈఎస్ఎంఎస్ పై అధికారులు అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ సీహెచ్. శివలింగయ్య అన్నారు, మంగళవారం నాడు, కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో జరిగిన ఈఎస్ఎంఎస్ పై ఆన్లైన్ శిక్షణకు సంబంధించి ఎలక్షన్ కమిషన్ న్యూ ఢిల్లీ కార్యాలయం నుంచి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. దీనిపై జిల్లా కలెక్టర్ శివలింగయ్య మాట్లాడారు. అందరు ఎంసీసీ నోడల్ అధికారులు, ఐటీ, ఎక్సైజ్, కమర్షియల్ ట్యాక్స్ అధికారులు, బ్యాంకర్లు, ఎస్ఎస్టీలు, ఎఫ్ఎస్టీలు తప్పనిసరిగా ఈఎస్ఎంఎస్ ఆప్ ను చరవాణిలో ఇన్స్టాల్ చేసుకోవాలని ఆదేశించారు. ఎలక్షన్ల సమయంలో స్వాధీనం చేసుకున్న డబ్బులు ఆటోమేటిక్ గా ఆప్ లో అప్డేట్ అవుతుందని తెలిపారు. ఈ ఆప్ తో నకిలీ సమాచారాన్ని తొలగించొచ్చన్నారు. అదే విధంగా సరైన సమాచారం అందుబాటులో ఉంటుందని వివరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) పర్మర్ పింకేశ్ కుమార్, (రెవెన్యూ) రోహిత్ సింగ్, జడ్పి సీఈఓ అనిల్ కుమార్, ఏవో రవీందర్, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం.. వి.జగదీశ్వర్ గౌడ్

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి**

తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం పక్క ప్రణాళికతో గ్రేటర్ హైదరాబాద్ నగరాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తుందని,శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని ప్రతి గడపకు వెళ్ళి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని,ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారం చూపుతామని,నియోజకవర్గ పరిధిలోని ప్రతికాలనీ బస్తీ లో అభివృధి పనులను సంబంధిత అధికారులతో త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చేల అహర్నిశలు కృషి చేస్తామని తెలిపారు వి.జగదీశ్వర గౌడ్. మంగళవారం రోజున మాదాపూర్ డివిజన్ పరిధిలోని ఇజాత్ నగర్ వికర్ సెక్షన్ బస్తీలో స్థానిక ప్రజలతో కలిసి పాదయాత్ర నిర్వహించారు అనంతరం బస్తీలో చెపట్టాల్సిన పనులను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో నాయకులు సయ్యద్ గౌస్, మహిపాల్ యాదవ్,కృష్ణ గౌడ్,శ్రీనివాస్ గౌడ్,మనెపల్లి సాంబశివరావు,బ్రమయ్య యాదవ్, డివిజన్ అధ్యక్షులు సురేష్ నాయక్,శ్యామ్,లోకేష్,కృష్ణ నాయక్,కృష్ణ ముదిరాజ్, సుధాకర్, హుస్సేన్,స్వామి, తిరుపతి,కోటేశ్,రమేష్ నాయక్, బద్రినాయక్,




చెన్నకేశవులు,సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు పానుగంటి పర్వతాలు, ప్రధాన కార్యదర్శి రామకృష్ణ,వెంకటస్వామి, చందు యాదవ్, ఖాసీం కొండల్,రాములు,గట్టి శ్రీనివాస్, యూత్ సభ్యులు శ్రీను నాయక్,వెంకట్, శిరీష్,ప్రసాద్,ఏ.ఐ.ఎస్.ఎఫ్ అధ్యక్షులు చందు, కార్యదర్శి అజయ్,మహిళలు సీతమ్మ,నర్సమ్మ తదితరులు పాల్గొన్నారు..

## కెఎన్ఎమ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నేతాజీ జయంతి

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

మిర్యాలగూడ కెఎన్ఎమ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్ వన్, టు ఆధ్వర్యంలో ప్రిన్సిపాల్ డాక్టర్ భిక్షమయ్యగౌడ్ అధ్యక్షతన మంగళవారం ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ బిక్షమయ్యగౌడ్ నేతాజీ చిత్ర పటానికి పూలమాలను అలంకరించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ బిక్షమయ్యగౌడ్ మాట్లాడుతూ అజాద్ హింద్ సైన్యంను స్థాపించి వలస పాలనపై కత్తి దూసిన యోధుడు, భారత దేశానికి స్వాతంతర్యం కావాలని ప్రపంచ దేశాల దృష్టికి తీసుకెళ్లిన స్వాతంత్ర్య సమరయోధుడు, సివిల్ సర్వీస్ పదవికి రాజీనామా చేసి తన జీవితాన్ని దేశం కోసం త్యాగం చేశారన్నారు. కార్యక్రమంలో అకడమిక్ కోఆర్డినేటర్ టి.వెంకటరమణ, ఐక్యుఏసి కో ఆర్డినేటర్ ఈ.రామ్రెడ్డి, ఎన్ఎస్ఎస్ యూనిట్ వన్, టూ ప్రోగ్రామ్ ఆఫీసర్లు నర్సింగ్ కోటయ్య, జె నరేందర్రెడ్డి ,బోధన బోధనేతర సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

